14-08Pg1exHMNWJQE GNT_14-08Pg1exHMNWJQE.qxd 8/14/2025 12:33 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు : fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
14-8-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 194 పేజీలు: 12 వెల: 6.50

**ట్రంప్, మోడీ మధ్య త్వరలో చర్చలు**

**బ్రిటన్ జైళ్ల నుంచి 26 వేల మంది ఖైదీలు విడుదల**

9లో



# జల విలయం

- ఎడతెగని భారీ వర్షాలతో నగరాలన్నీ సాగరాలే..
- పల్లెలు, పట్టణాల్లో దారులన్నీ గోదారులే
- వరదముంపుతో కకావికలం
- నిండుకుండల్లా జలాశయాలు
- దాదాపు అన్ని ప్రాంతాల్లో 10 నుంచి 25 సెం.మీ. వర్షపాతం
- స్కూళ్లు, ఆఫీసులు బంద్
- స్తంభించిన జనజీవనం

బుధవారం ప్రకాశం బ్యారేజి వద్ద వరద నీటితో ఉప్పొంగుతున్న కృష్ణమ్మ

## నదులు పరవళ్లు

ఉమ్మడి రాయలసీమ జిల్లాల్లో వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. వైఎస్సార్ కడప జిల్లాలో వానలు దంచికొడుతున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పెన్నా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. సిద్ధవట వద్ద నది పరవళ్లు తొక్కుతోంది. కొంతకాలంగా వర్షాభావంతో ఎడారిని తలపించిన పెన్నానది ఒక్కసారిగా జలకళను సంతరించుకుంది. క్రమంగా నీటిమట్టం పెరుగుతోంది. వైఎస్సార్ కడప జిల్లాలో జలపాతాలు సవ్వడి చేస్తున్నాయి. కొండాపురం మండలం చామలూరు వద్ద బాలప్పకోన సమీపంలోని ఎర్రమలకొండల పైనుంచి దిగువకు నీరు దూకుతూ కనువిందు చేస్తోంది. చుట్టూ దట్టమైన అడవి మధ్యలో ఎత్తైన కొండపై నుంచి సుమారు 30 అడుగుల కిందికి పాలనురగలా పడుతోంది. దాదాపు ఆరేళ్ల తర్వాత జలపాతం కనువిందు చేయడంతో దానిని తిలకించేందుకు >>2



శ్రీశైలం ప్రాజెక్టు 7 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్న దృశ్యం



బుధవారం నాగార్జునసాగర్ అన్ని గేట్లు ఎత్తివేసిన దృశ్యం

## విజయవాడలో ముగ్గురు మృతి

### మృతుల్లో టిడిపి నేత మధు

### వర్షపు నీటిలో మునిగిన వేల ఎకరాల పంట

### గుంటూరు,పల్నాడు,ఒంగోలు, ఉభయ గోదావరి కర్నూలు జిల్లాలో భారీ వర్షాలు

### పొంగుతున్న బుడమేరు, ప్రకాశం బ్యారేజీకి భారీగా చేరుతున్న వరద నీరు

## వచ్చే 24 గంటల్లో అతి భారీ వర్షాలు

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణితో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షం కురుస్తోంది. భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జలాశయాలు నిండుకుండలా మారాయి. ప్రాజెక్టులకు వరద ప్రవాహం పెరగడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వేల ఎకరాల్లో పొలాలు నీటమునిగాయి. పొలాలను చూసి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. విజయవాడలో గత అర్ధరాత్రి కురుస్తున్న వర్షానికిలోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కు కున్నాయి. వర్ష ప్రభావంతో రెండు చోట్ల ఇద్దరు మృతి చెందారు. రాత్రిపూట వర్షం >>2



నీట మునిగిన పంటపొలాలు

## వరద ముంపులో విజయవాడ



విజయవాడలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండటంతో.. కృష్ణా నది, బుడమేరు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో.. కృష్ణా నది, బుడమేరు పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్చరించారు. ఫ్లడ్ అలర్ట్ జారీ చేసి, లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఇక, భారీ వర్షాల కారణంగా అచ్చంపేటమాదిపాడు రహదారిపైకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో అమరావతి విజయవాడ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తాజా బులిటిన్‌లో తెలిపింది.

## రేపటినుంచే మహిళలకు ఉచిత బస్సు

### 'స్త్రీశక్తి' పథకానికి శ్రీకారం

### 'వార్త'తో రాష్ట్ర రవాణా మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**కడప, ఆగస్టు 13, ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఉచిత బస్సు ప్రయాణానికి రేపటి నుండి శ్రీకారం చుట్టనుంది. ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్‌సిక్స్ పథకంలో భాగంగా స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నారు. ఉచిత ప్రయాణం మహిళలకు వరంగా చెప్పవచ్చు. దేశంలోనే రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఇతర రాష్ట్రాల కంటే ఆదర్శంగా ఉంటుంది. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే స్త్రీ శక్తి పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రారంభించనున్నామని ఈ పథకాన్ని పరిశీలన ద్వారా మరింత అధ్యయనం చేసి ఇంకా మంచి ఏర్పాట్లు చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం అని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వార్తకు తెలిపారు. రోడ్డు రవాణా సంస్థకు 11,495 బస్సులు ఉన్నాయి ఇందులో ఆర్టీసికి సంబంధించి 8716 >>2



బుధవారం విజయవాడలో విద్యుత్ అధికారులతో సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు

## గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా ఎపి

### 8.9% పెరగనున్న విద్యుత్ వినియోగం

### విద్యుత్ రంగంలో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు

### రెన్యువబుల్ ఎనర్జీలో వ్యయం తగ్గింపే కీలకం

### వినియోగదారులపై భారం వేయకుండా ప్రత్యామ్నాయ ఆదాయానికి మార్గాలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 13,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రీన్ ఎనర్జీ కారిడార్ గా ఏపీని తీర్చిద్దిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకీ మారుతున్న డైనమిక్స్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలుఉండాలని సిఎం స్పష్టం చేశారు. బుధవారం సిఎం క్యాంపు కార్యాలయంలో విద్యుత్ సరఫరా పరిస్థితి, విద్యుత్ ప్రాజెక్టులు, పెట్టుబడులు, విద్యుత్ ఛార్జీల భారం తగ్గింపు తదితర అంశాలపై సిఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సిఎస్ కె.విజయానంద్, ఎపి ట్రాన్స్ కో, జెన్ కో అధికారులు హాజరయ్యారు. ప్రస్తుతం పునరుత్పాదక విద్యుత్ వేగంగా విస్తరించి జనజీవనంలోకి వచ్చేసిందని.. ఇక భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదేనని సిఎం స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో వ్యయం ఎలా తగ్గించాలన్న అంశంపై అధ్యయనం చేసి ప్రజలకు ఆ ప్రయోజనాలను అందించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వచ్చే రెండు మూడేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం మరో 8.9 శాతం మేర పెరిగే అవకాశముందన్న సిఎం అందుకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి సాంకేతికతను వినియోగించి గ్రీన్ ఎనర్జీలో అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసే మార్గాలను అన్వేషించాలని అన్నారు.

మరోవైపు రాష్ట్రంలోని వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం మోపేందుకు వీల్లేదని సీఎం అధికారులకు తేల్చిచెప్పారు. నాన్ టారిఫ్ ఆదాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. ప్రస్తుతం ఎపి ట్రాన్స్‌కోవేసిన ఫైబర్ ఆప్టిక్ నెట్వర్క్‌ను లీజుకు ఇవ్వటం >>2

## విజయవాడలోనే స్వాతంత్ర్య వేడుకలు

### ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో ఘనంగా ఏర్పాట్లు

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి.తొలుత వీటిని ఎపి సచివాలయం వెనుక ప్రదేశంలో నిర్వహించాలని భావించారు.అక్కడ వేడుకల నిర్వహణకు అనుకున్న అనుకూలత లేకపోవడంతో ప్రతి ఏడాది మాదిరిగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విజయవాడ ఇందిరాగాంధీ నగరపాలకసంస్థ క్రీడామైదానంలో జరుగుతాయి.ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చేపట్టిన తుది ఏర్పాట్లను ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబుతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేది శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు >>2



బుధవారం సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయిన దృశ్యం

## జిల్లాల పేర్ల మార్పుపై సెప్టెంబర్ 15కు నివేదిక

### మంత్రుల బృందం నిర్ణయం

**విజయవాడ.ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులపై వచ్చే నెల 15 తేదీ నాటికి తమ నివేదిక సిఎం చంద్రబాబుకు సమర్పించాలని మంత్రుల బృందం (జిఒఎం) నిర్ణయించింది. రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తోపాటు ఏడుగురు మంత్రులతో ఏర్పాటైన జిఒఎం తొలిసారిగా బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో భేటి అయ్యింది. ఈ సమావేశానికి మంత్రి అనగానితోపాటు మంత్రులు పి.నారాయణ, వంగలపూడి అనిత, బిసి జనార్ధన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ తోపాటు రెవెన్యూ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. డిసెంబర్ 31లోగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పుల ప్రక్రియ మొత్తంగా ముగించాల్సి ఉన్నందున జిఒఎం తన నివేదికను సెప్టెంబర్ 15వ తేదీ నాటికి సిఎం చంద్రబాబు నాయుడుకి అందజేస్తుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత ప్రభుత్వం జిల్లాల పునర్వ్యభజన సక్రమంగా చేయని కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వాటన్నింటిని సరిచేసేందుకే జిఒఎంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 29, 30 తేదీల్లో మంత్రుల బృందం రెండు గ్రూపులుగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో పర్యటిస్తుందని, ఆ సమయంలో ప్రజాప్రతినిధులు, ప్రజల నుండి వినతులు స్వీకరిస్తామని చెప్పారు. >>2

## ఏదీ ప్రజాస్వామ్యం?

### రేవంత్ ద్వారా చంద్రబాబుతో టచ్‌లో ఉన్న రాహుల్

### రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదనడానికి పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలే ఉదాహరణ: మాజీ సిఎం జగన్



**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనిపించడం లేదని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. స్థానిక వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ అందుకు మంగళ వారం పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన ఉపఎన్నికలు ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు.రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలింగ్ బూత్‌ల్లో పార్టీకి సంబంధించిన ఏజెంట్ లేకుండా ఎన్నికలు నిర్వహించారన్నారు. వైయస్సార్సీ ప్రతిపక్ష పార్టీ. అయినా నిన్నటి ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల్లో మా పార్టీ ఏజెంట్లను తరిమేశారు.

పోలీసుల ప్రోద్భలంతో, బూత్‌ల్లోకి ఏజెంట్లను పోనివ్వలేదు. మా పార్టీ పోలింగ్ ఏజెంట్ల వద్ద ఉన్న ఫామ్-12 లను టిడిపి వారు, పోలీసులు లాక్కొని చింపేశారు. గతంలోఎక్కడా అలా జరగలేదు. ఆ స్థాయిలో ప్రజాస్వామ్యం దిగజారి పోవడం చరిత్రలో చూసి ఉండమన్నారు.

ప్రతి బూత్‌కు సంబంధించిన వెబ్ కాస్టింగ్ వైయస్సార్సీ అభ్యర్థులకు ఇచ్చే ధైర్యంఉందా? అలాగే పోలింగ్ బూత్ ఆవరణల్లో సిసి ఫుటేజ్ బయట పెడతారా? ఆ ధైర్యం ఉందా?ఎవరెవరు బయటి నుంచి వచ్చి, పోలింగ్‌బూత్‌లు ఆక్రమించి దొంగ ఓట్లు వేశారనేది మీకు చూపుతామన్నారు. ఎంత దారుణంగా నిన్నటి ఎన్ని >>2



బుధవారం న్యూఢిల్లీలో సింగపూర్ డిప్యూటీ పిఎం కిమ్‌యాంగ్ నాయకత్వంలో ప్రతినిధి బృందం రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన దృశ్యం

# జల విలయం

>> కురవడంతో సరిగా కనిపించక కొత్తపేట కోమలవిలాస్ సెంటర్‌లో నిర్మాణం కోసం తీసిన గుంతలో టీడీపీ నాయకుడు మధు పడిపోయారు. కేకలు వేయడంతో గమనించిన స్థానికులు అతడిని బయటకు లాగారు. మధును ఇంటికి తరలించిన తర్వాత వాంతులు కావడంతో ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మధు మృతి చెందారు. వర్షాలకు లయోలా కాలేజ్ దగ్గర మురుగుకాలువలో పడి మరో వ్యక్తి మృతి చెందాడు. మరో వ్యక్తి చెట్టు వానలకు చెట్టు కూలిపడటంతో మృతి చెందాడు. వన్‌టౌన్ పాతబస్తీ, కొత్తపేట, కేబిఎన్ కళాశాల, బెజ్జల మెడ తదితర ప్రాంతాలు జలమయం అయ్యాయి. నడుం లోతు నీరు కారణంగా ద్విచక్ర వాహనాల కొన్ని మరమ్మతులకు గురయ్యాయి. విద్యాదపురం బస్టాండులోకి బాగా వర్షం నీరు వచ్చి నిలిచిపోయింది. గుణదల పెద్ద వంతెన వద్ద వరద నీరుతోపాటు బుడమేరు నీరు కూడా చేరి ప్రవహిస్తోంది. రాత్రంతా ఎడతెరిపి లేకుండా వాన కురవడంతో పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం తడిసి ముద్దయింది. దాచేపల్లి, మాచవరం మండలాల్లో వాన ప్రభావం ఎక్కువగా ఉంది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో మోకాళ్ల లోతు నీళ్లు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దాచేపల్లి నుంచి మాదినపాడు, అగ్రహారం కొత్తూరు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. శంకరాపురం, బట్రుపాలెం, కాట్రపాడు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. చర్లగుడిపాడు వద్ద నల్లవాగు ఉధృతికి వాహనదారులు అవస్థలు పడుతున్నారు. వచ్చే 2 రోజుల్లో పల్నాడు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మాచవరం మండలంలోనూ వర్షం బీభత్సం సృష్టించింది. పొలాలను వరద నీరు ముంచెత్తింది. రోడ్లపై పెద్ద ఎత్తున నీరు ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణితో గుంటూరు జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి భారీ వర్షం కురుస్తోంది. మంగళగిరిలో కురిసిన భారీ వర్షానికి టిడ్కో ఇళ్లు నీటమునిగాయి. మంగళగిరి ఎన్నారై ఆసుపత్రి కూడలి వద్ద రహదారిపై వరదనీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తుళ్లూరు మండలం పెదపరిమి వద్ద కోటేళ్లవాగు పొంగి ప్రవహిస్తోంది. లాం వద్ద కొండవీటి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో గుంటూరుతాడికొండ మధ్య రాకపోకలకు అంతరాయంఏర్పడింది. దుగ్గిరాల, తెనాలి, కొల్లిపర మండలాల పరిధిలో పంటపొలాల్లోకి వరదనీరు చేరింది. అమరావతి రాజధాని ప్రాంతంలోపాటు చుట్టుపక్కలున్న మంగళగిరి, తాడికొండ, పెదపరిమి, నీరుకొండ ప్రాంతాల్లో ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోయింది. మంగళవారం అర్ధరాత్రి కురిసిన వర్షంతో రాజధాని కోసం కొత్తగా ఆమోదించిన పెద్దమద్దూరు, ప్రతిపాదిత మోతడక, నిడుముక్కల ప్రాంతాల్లో వాగులు పొంగుతున్నాయి. ఎద్దువాగు పొంగడంతో అమరావతి విజయవాడ, కొట్టేళ్లవాగు, కొండవీటివాగు పొంగడంతో గుంటూరు తాడికొండ అమరావతి మధ్య రాకపోకలు నిలిచాయి. జాతీయ రహదారిపై కాజ టోల్‌గేట్ వద్ద నీరు నిలిచి రాకపోకలు తీవ్ర అంతరాయం కలిగింది. మంగళగిరి టిక్కో కాలనీ నీటమునిగింది. విజయవాడ దగ్గర బుడమేరులోకి నీరురావడంతో కట్టపక్కన ఉంటున్న ఇళ్లలోకి నీరు వచ్చి చేరింది. ఉండవల్లిలో వరిపొలాలు నీటమునిగాయి. ఇబ్రహీంపట్నంలో పలుకాలనీల్లో అడుగుమేర నీరొచ్చింది. బుధవారం అర్ధరాత్రికి మరింత నీరొచ్చి చేరే ప్రమాదం ఉంది. మరోవైపు రాజధానిలోకి వచ్చి చేరే నీరు బయటకు వెళ్లే కాలువల్లో అడ్డంకులు ఏర్పడ్డాయి. జాతీయ రహదారితోపాటు, 8,9,10,11 రోడ్లపై వంతెనల నిర్మాణాల సమయంలో కాలువలుపూడిపోయాయి. వాటిని సరిచేయలేదు. వెంకటపాలెం సమీపంలో జాతీయ రహదారి నిర్మాణ సమయంలో పాలవాగు వంతెన వద్ద కాలువ పూడుకుపోయింది. దీన్ని క్లియర్ చేయలేదు. కొండవీటివాగు నుండి వచ్చే నీరుకూడా ఇదే మార్గంనుండి బయటకు వెళ్లాల్సి ఉంటుంది. మార్గం లేకపోవడంతో నీరు నిలిచిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం

## 48 గంటల్లో ఉత్తరాంధ్ర దక్షిణ ఒడిశా మీదుగా కదిలే అవకాశం

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** కడప జిల్లాలోని గండికోట జలాశయం నిండుకుండలా మారింది. గండికోట జలాశయానికి 12,500 క్యూసెక్కుల కృష్ణా జలాలు వస్తున్నాయి. గండికోట పూర్తిస్థాయి నీటిమట్టం 26 టీఎంసీలు కాగా ప్రస్తుతం 20 టీఎంసీలుగా కొనసాగుతోంది. గండికోట నుంచి రెండు గేట్లు ద్వారా 7,500 క్యూసెక్కులను మైలవరం రిజర్వాయర్‌కు పంపుతున్నారు. మైలవరం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 6.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6 టీఎంసీలకు చేరింది. మైలవరం జలాశయం నుంచి పెన్నా నదికి 7,500 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు పెద్దముడియం మండలంలో కుందూనది వంతెనపై 2 అడుగుల వరద ప్రవహిస్తోంది. కుందూనది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నెమళ్లదిన్నె వద్ద నీటిలోకి దిగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. భారీ వర్షాలకు నీటి వనరులు జలకళ సంతరించుకున్నాయి. జలాశయాలు నిండుకుండలా మారాయి. ప్రాజెక్టులకు వరద ప్రవాహం పెరగడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజ్‌కి వరద కొనసాగుతోంది.

ప్రకాశం బ్యారేజ్ ఇన్‌ఫ్లో 2లక్షల77వేల688 క్యూసెక్కులుగా ఉంది. బ్యారేజ్ 40 గేట్లను 7 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. మరో 30 గేట్లను 6 అడుగుల మేర ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. ప్రకాశం బ్యారేజ్ ఔట్ ఫ్లో 2లక్షల72వేల750 క్యూసెక్కులు. ప్రకాశం బ్యారేజ్ నుంచి కాల్వలకు 4వేల938 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం ప్రాజెక్ట్ కు భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేశుల నుంచి శ్రీశైలానికి లక్షా 66 వేల 957 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్ట్ 6 గేట్లను 10 అడుగుల మేర పైకెత్తి నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్ వే నుంచి లక్షా 62 వేల 942 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 883 అడుగులుగా నమోదైంది. శ్రీశైలం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి నిల్వ 215.807 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటినిల్వ 204.35 టీఎంసీలుగా ఉంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాలు, ప్రాజెక్టుల నుంచి వచ్చి చేరుతున్న వరదతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ప్రాజెక్టు 26 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# సెప్టెంబర్ 15కు నివేదిక

>> ఇప్పటికే ప్రభుత్వం వద్దకు వచ్చిన అనేక సూచనలపై చర్చించామని, రానున్న కాలంలోనూ వినతులు స్వీకరించి వాటన్నింటినీ క్రోడీకరించి సెప్టెంబర్ 15వ తేదీ నాటికే నివేదికను సిఎంకు అందజేస్తామని చెప్పారు. ప్రజలు ఇప్పటి నుండే కలెక్టర్లకు తమ వినతులను ఇవ్వొచ్చునని, వినతులు ఇచ్చేందుకు సెప్టెంబర్ 2 అఖరు తేదీ అని చెప్పారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులతోపాటు కొత్త జిల్లాల ఏర్పాటు అంశాన్ని కూడా జిఓఎం పరిశీలిస్తుందని చెప్పారు. అయితే నియోజకవర్గాలతో జిఓఎంకు సంబంధం లేదని, వాటి జోలికి పోవడం లేదని అన్నారు. పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు అందుబాటులో ఉండటం, ప్రభుత్వానికి ఆదాయం పెరగడం లక్ష్యంగా తమ సూచనలు ఉంటాయని చెప్పారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కేంద్రాలతో పాటు గిరిజనులకు అందుబాటులో ఉండేవిధంగా రెండు గిరిజన ప్రాంతాలను కూడా మంత్రుల బృందం పర్యటించి వారి నుండి అభిప్రాయాలు తీసుకుంటుందని చెప్పారు.

**ప్రజల నుండి వినతులు**

జిఓఎం సమావేశం జరుగుతూ ఉండగానే దాదాపు 15 మంది జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పుపై మంత్రుల బృందానికి తమ వినతులను సమర్పించారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ గుంటూరు లేదా పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని వినతి పత్రం సమర్పించారు. అలాగే చీరాల నుండి వచ్చిన కొందరు బాపట్ల జిల్లా కేంద్రాన్ని చీరాలకు మార్చాలని, బాపట్ల జిల్లాకు దుగ్గిరాల గోపాల క్రిష్ణయ్య పేరు పెట్టాలని కోరారు. శ్రీకాకుళం జిల్లా మురపాక నుండి వచ్చిన బిఎస్ నాయుడుతోపాటు ఆ గ్రామస్తులు తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు. క్రిష్ణా జిల్లా మడిచర్ల గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ మరియు ఆ గ్రామ ప్రజలు తమ గ్రామాన్ని బాపులపాడు మండలం నుండి తీసేసి నూజీవీడు మండలంలో గానీ, ముసునూరు మండలంలో గానీ కలపాలని కోరారు.

# మహిళలకు ఉచిత బస్సు

>> బస్సులు, అద్దె బస్సులు ఈ 2779 ఉన్నాయి. ఈ బస్సుల ద్వారా ఆర్టీసీకి ఏడాదికి7176 కోట్ల ఆదాయం వస్తుంది. సగటున రోజుకు ఆర్టీసీకి 15 కోట్లు ఆదాయం వస్తుంది. ప్రతిరోజు ఆర్టిసి 33.55 లక్షల మంది ప్రయాణికులను గమ్యాన్ని చేరుస్తోంది. 38.59 కిలోమీటర్ల పరిధిలో ఆర్టీసీకి నెట్వర్క్ ఉందని మంత్రి స్పష్టం చేశారు. ప్రతిరోజు 14,123 గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు నడుపుతోందన్నారు. ప్రతి బస్సులో ఆక్యుపెన్సి రేట్ 73.67 శాతం. అయితే ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేసిన తర్వాత ఈ రేటు ఏ మేరకు పెరుగుతుందో పరిశీలించాల్సి ఉందని మంత్రి పేర్కొన్నారు. అంతేకాకుండా రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఎలక్ట్రికల్ బస్సులు అదనంగా తీసుకోవాలని నిర్ణయించాం. రద్దీకి అనుగుణంగా దాదాపు 1500 మంది డ్రైవర్లను పిలిచిన వెంటనే డ్యూటీకి వచ్చేలా ఏర్పాటు చేసేందుకు టెండర్లు పిలిచేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు మంత్రి మండిపల్లి తెలిపారు. పరిస్థితిని బట్టి మహిళకు మరింత మెరుగైన సేవలు ఆర్టీసీ ద్వారా ఉచితంగా అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యమని తెలిపారు. రద్దీకి అనుగుణంగా మహిళలకు ఆర్టీసీ డిపోల్లో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు ఉచిత మహిళల ప్రయాణం ద్వారా ఆర్థికంగా ప్రతి ఏటా 2400 కోట్లు భారమైన వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఈ పథకాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్ది ఇతర రాష్ట్రాలు ఆంధ్ర వైపు చూసేలా చేస్తామని రాంప్రసాద్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ ఐదురకాల బస్సులే రాష్ట్రంలో 85 శాతం పైబడి ప్రయాణికులను రవాణా చేయడం గుర్తుంచుకోవాలని వెల్లడించారు. అందుకే ఈ బస్సుల్లో ఉచితంగా ప్రయాణాన్ని కల్పించినట్లు వివరించారు. మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అధ్యయనం చేసేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ అధ్యయనం తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. అంతేకాక ఎన్నికల హామీలన్ని యుద్ధప్రాతిపదికన అమలు చేస్తామని రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు.

# స్వాతంత్ర్య వేడుకలు

>> నగరపాలక సంస్థ, సాధారణ పరిపాలన శాఖ, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, ఫైర్ శాఖలతో సమన్వం చేసుకుని ఇటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రణాళికబద్ధంగా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులకు కేటాయించిన విధులను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించారు. సామాన్య ప్రజలకు విఐపిలు, వివిఐపిలకు ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు ఉండాలని, వాహనాలకు కేటాయించిన పార్కింగ్ ను మరొకసారి పరిశీలించి లోటుపాట్లు లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఏర్పాట్ల పరిశీలనలో ఆర్డీవో కే చైతన్య, అడిషనల్ సిపి కేజీవి సరిత, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# నదులు పరవళ్లు

>> స్థానికులతో పాటు పర్యాటకులు తరలి వస్తున్నారు.

చాపాడు మండలం సీతారామపురం వద్ద కుందూనదిపై ఉన్న వంతెన ప్రమాదకరంగా మారింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి వస్తున్న వరద నీటితో పాటు కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో కుందూ పరివాహక ప్రాంతంలోని వాగులు, వంకల నుంచి నీరు వచ్చి చేరుతోంది. ఫలితంగా సీతారామపురం వద్ద దాదాపు 18,000ల క్యూసెక్కుల వరద వస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

వరద ప్రవాహం వెంట వస్తున్న గుర్రపు డెక్క పెద్ద ఎత్తున కొట్టుకొని వంతెన కింద నుంచి వరద వెళ్లే మార్గంలో అడ్డుపడుతోంది. నిర్లక్ష్యం చేసే వంతెనకు ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

14-08-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
షష్ఠి రా.2.07
రేవతి ఉ.9.05
వర్జ్యం : రా.3.51-5.21
దు.ఉ.10.06-10.57, 2) 3.11-4.02
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** దూరప్రయాణాలు చేయవలసి వస్తుంది. సంతాన విద్యావిషయంలో పట్ల శ్రద్ధ కనబరుస్తారు.

**వృషభం:** ముఖ్యమైన వ్యవహారాలలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉంటుంది.

**మిథునం:** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. ఉద్యోగులకు బదిలీల సూచన.

**కర్కాటకం:** సన్నిహితులకు మీ సహాయ సహకారాలు అందిస్తారు. క్రీడలయందు ఆసక్తి కలిగివుంటారు.

**సింహం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కన్య :** పదేపదే మీ సహాయాన్ని అర్థించే కొందరిని మీకు దూరంగా ఉంటుతారు.

**తుల :** ఇంటాబయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృశ్చికం:** సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**ధనుస్సు:** సంఘంలో మీకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. గృహం కొనుగోలుచేస్తారు.

**మకరం:** కుటుంబంలో శుభకార్యాలు నిర్వహిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** క్రయ విక్రయాలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం శ్రేయస్కరం.

**మీనం :** ఆర్థికాభివృద్ధిని సాధిస్తారు. స్థలాలు, గృహం కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా ఎపి

>> ద్వారా అదనపు ఆదాయాన్ని సాధించాలని సూచించారు. ఈ మార్గం ద్వారా దాదాపు రూ.7 వేల కోట్ల వరకూ ఆదాయం వచ్చే అవకాశముందని సీఎం అన్నారు.

**బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోళ్లు తగ్గించాలి..**

రాష్ట్రంలో 9 శాతంగా ఉన్న విద్యుత్ పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గాల్సి ఉందని ముఖ్య మంత్రి స్పష్టం చేశారు. ట్రాన్స్‌మిషన్ లైన్లను ఆధునీకరించి సరైన నిర్వహణ చేపడితే పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గించుకోవచ్చని అన్నారు. గతంలో ఎనర్జీ ఆడిటింగ్ ద్వారా విద్యుత్ చౌర్యం, పంపిణీ నష్టాలను వెలుగులోకి తెచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విద్యుత్ ఆడిటింగ్ చేపట్టిన తర్వాతే ఉత్పత్తి, సరఫరా, పంపిణీలను సమర్ధంగా నిర్వహించగలిగామని వెల్లడించారు. ప్రస్తుతం విద్యుత్ వినియోగంపై లోతైన అధ్యయనం చేయాలని సిఎం ఆదేశించారు. అలాగే బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోళ్లను గణనీయంగా తగ్గించాలని సిఎం అధికారులకు సూచించారు. ప్రతీ యూనిట్ కొనుగోలు వ్యయాన్ని రూ.4.80 పైసలకు తగ్గించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని సిఎస్ విజయానంద్ ముఖ్యమంత్రికి వివరించారు.

మరోవైపు సెన్సార్లు, డ్రోన్లు ఇతర సాంకేతిక పరికరాల సాయంతో ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితుల్ని అంచనా వేసి అవసరమైన మేరకు విద్యుత్ ఉత్పత్తిని పెంచుకునేందుకు ఆస్కారం ఉందని సిఎం స్పష్టం చేశారు. ఈ ఏడాది మార్చి ఏప్రిల్ నెలల్లో విద్యుత్ వినియోగం 270 మిలియన్ యూనిట్ల వరకూ పెరిగిందని.. వ్యవసాయానికికూడా విద్యుత్ వినియోగం పెరిగినట్టు అధికారులు సిఎంకు వివరించారు. ఈ ఏడాది సెప్టెం బరు నుంచి 2026 మార్చి నెలల మధ్య కూడా 12,700 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నట్టు వెల్లడించారు. దీనిపైస్పందించిన సిఎం విద్యుత్ డిమాండ్‌కు తగినట్టుగా ఉత్పత్తి పెంచుకోవాలనిఆదేశించారు. కొనుగోళ్లను తగ్గించేందుకు పవర్‌స్వాపింగ్ లాంటి విధానాలనుఅనుసరించాలని సూచించారు.

**విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గాలి..**

విద్యుత్ ఉత్పత్తి వ్యయంపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు అవకాశమున్న ప్రాంతాలను అన్వేషించాలని సూచించారు. విండ్ పొటెన్షియల్‌ఉన్న ప్రాంతాల్లో ఆయా ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తే పెద్ద మొత్తంలో విద్యుత్‌ఉత్పత్తి సాధ్యమనితద్వారా వ్యయాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం థర్మల్ విద్యుత్ ప్రతీ యూనిట్‌కు రూ.56 మేర వ్యయం అవుతోందని.. పవన విద్యుత్ కేవలం రూ4.6 కే యూనిట్ ఉత్పత్తి అవుతోందని అన్నారు. ఎపిలో 65 గిగావాట్ల పవన విద్యుత్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని అన్నారు. అటు పంప్డ్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు రాయలసీమలో విస్తృత అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో 2024 జూన్ నుంచి ఇప్పటి వరకూ రూ.3.19 లక్షల కోట్ల ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యాయని అధికారులు వివరించారు.

**సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు వేగవంతం కావాలి..**

రాష్ట్రంలో పిఎం సూర్యఘర్ సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు ప్రస్తుత పురోగతిపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ బీసీలతో పాటు ఇతర వర్గాలకు సోలార్ రూఫ్‌టాప్ కింద ఎన్ని యూనిట్లు ఏర్పాటు చేశారన్న అంశాన్ని ఎప్పటికప్పుడు తెలియచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ పురోగతిపై ప్రతీ నెలా తానే స్వయంగా సమీక్షిస్తానని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టామని, దీనికి అనుగుణంగా కార్యాచరణ చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. అన్ని విద్యుత్ సంస్థలు అందించే పౌర సేవల్ని వాట్సప్ మనమిత్రద్వారా అందించాలని పేర్కొన్నారు. ఎపి జెన్కో థర్మల్ యూనిట్లకు అవసరమైన బొగ్గు సేకరణలోనూ కేంద్ర నుంచి సహకారం కోరాలని సూచించారు. మరోవైపు విద్యుత్ ప్రమాదాలు, లోవోల్టేజి సమస్యలు, లీకేజీలు రాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని స్పష్టం చేశారు. పాతబడిన విద్యుత్ లైన్లను కూడా ఎఐ ద్వారా విశ్లేషించి వాటిని మార్చాలని సిఎంసూచించారు. దీని కోసం ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్ సాంకేతికతను ఉపయోగించాలని సిఎం పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా విద్యుత్‌సరఫరా జరగాలని సిఎం విద్యుత్ అధికారులను ఆదేశించారు.



బుధవారం అమరావతిలో క్యాన్సర్ ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

## అమరావతిలో బసవతారకం

# కేన్సర్ కేర్ క్యాంపస్

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో క్యాన్సర్ ఆసుపత్రికి మొదటి విడతలో రూ.750 కోట్లు ఖర్చు చేస్తున్నామని హిందుపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఇందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు, దాతలు ముందుకొస్తున్నారని చెప్పారు. మొదటి విడత పనులు 2028 కల్లా పూర్తిచేసి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు, కేంద్రానికి కృతజ్ఞతలు తెలియజేశారు. గుండె జబ్బుల స్థానంలో కేన్సర్ జబ్బులు ఇటీవల పెరిగాయని తెలిపారు. క్యాన్సర్ పరిశోధనలు కూడా ఇక్కడే నిర్వహించేలా సౌకర్యాలు కల్పించనున్నట్లు బాలకృష్ణ వివరించారు. రాజధాని అమరావతిలోని తుళ్లూరు సమీపంలో బసవతారకం కేన్సర్ ఆసుప్రతికి నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ అత్యుత్తమ కేన్సర్ ఆసుపత్రిగా దేశంలోనే బసవతారకం కేన్సర్ ఆసుప్రతి మంచి పేరు తెచ్చుకుంది. అత్యాధునిక క్యాన్సర్ వైద్యాన్ని తక్కువ ఖర్చుతో అందిస్తున్నాం. అదేవిధంగా రోగులకు రేడియేషన్ కోసం అత్యాధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేశాం. మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా ప్రజల వద్దకు వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నాం. హాస్పిటల్‌కి క్యాన్సర్ నిపుణులు నోరి దత్తాత్రేయ ఇస్తున్న సహకారం మరువలేనిది. అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి 2019లో శంకుస్థాపన జరిగిందని బాలకృష్ణ పేర్కొన్నారు. ఆ తర్వాత కొన్ని అంధకార పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. రాజధాని అమరావతిలో 21 ఎకరాల్లో బసవతారకం కేన్సర్ ఆసుప్రతిని ఏర్పాటు చేయనున్నారు. ఈ క్యాంపస్‌లో సమగ్ర క్యాన్సర్ చికిత్స, పరిశోధనతోపాటు రోగుల సంరక్షణకు ఎక్స్‌లెన్సీ సెంటర్ అందుబాటులోకి తెస్తారు. తొలి దశలో 500 పడకల సామర్థంతో విస్తృత శ్రేణి ఆంకాలజీ సేవలు అందించనున్నారు. అదేవిధంగా రూ.750 కోట్ల పెట్టుబడితో మౌలిక సదుపాయాలు, అధునాతన పరికరాలు ఏర్పాటు చేయనున్నారు. వ్యాధి నివారణ, ముందస్తు గుర్తింపు, చికిత్స తదితర ప్రక్రియలకు ఇంటిగ్రేటెడ్ కేర్ మోడల్‌తో ఏర్పాటుచేసి 2028 నాటికి ఆపరేషన్లు ప్రారంభించాలని భావిస్తున్నారు. రెండో దశలో పడకల స్థాయి వెయ్యికి పెంచుతారు. ప్రత్యేక విభాగాలు, పరిశోధన విభాగాల ఏర్పాటు, క్లిష్టమైన, అధునాతన కేన్సర్‌కేసులకు ప్రాంతీయ రిఫరల్‌కేంద్రంగా ఈ క్యాంపస్‌ను తీర్చిదిద్దనున్నారు.



బుధవారం హైకోర్టులో న్యాయమూర్తులు ప్రమాణం స్వీకారం చేస్తున్న దృశ్యం

## ఎపి హైకోర్టు న్యాయమూర్తులుగా

# నలుగురు ప్రమాణ స్వీకారం

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో నలుగురు అదనపు న్యాయ మూర్తులు న్యాయమూర్తులుగా ప్రమాణం చేశారు. రాష్ట్ర హైకోర్టులో ఇప్పటి వరకూ అదనపు న్యాయమూర్తులుగా పని చేస్తున్న జస్టిస్ హరినాథ్ నూనెపల్లి, జస్టిస్ కిరణ్మయి మండవ (కిరణ్మయి కనపర్తి), జస్టిస్ సుమతి జగడం, జస్టిస్ న్యాపతి విజయ్‌లను న్యాయమూర్తులుగా నియమిస్తూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాలకు అనుగుణంగా బుధవారం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం మొదటి కోర్టు హాల్లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆనలుగురు అదనపు న్యాయమూర్తులచే న్యాయమూర్తులుగా ప్రమాణం స్వీకారం చేయించారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం, అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ, అదనపు అడ్వకేట్ జనరల్ పి.సాంబశివ ప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీ నారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి, పలువురు ఇతర రిజిస్ట్రార్లు, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు, ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏదీ ప్రజాస్వామ్యం?

>> కలు జరిగాయంటే.. ఎక్కడైనా ఏ ఊరి ఓటర్లు ఆ ఊరిలోనే ఓట్లు వేస్తారు. ఎప్పుడైనా, ఎక్కడైనా అదే జరుగుతుంది. ఓటర్లు వారి సొంత ఊళ్లలోనే ఓటేయడం సహజం. ఎప్పుడూ అదే జరుగుతుంది. కానీ, ఇక్కడ చంద్రబాబు కుట్రలు ఎలా ఉన్నాయంటే.. పోలింగ్ బూత్‌లు మార్చేశారు. ఎర్రబల్లి నుంచి నల్లపురెడ్డిపల్లికి, నల్లగొండవారిపల్లి నుంచి నల్లపురెడ్డిపల్లికి, మళ్లీ నల్లపురెడ్డిపల్లి వారు ఎర్రబల్లికి.. ఇంకా నల్లపురెడ్డిపల్లి నుంచి నల్లగొండవారిపల్లికి పోయి ఓటు వేయాలంట. 4 కి.మీ నడిచి పోవాలని చూశారు. అలా పోలింగ్ సెంటర్లు అక్కడిది ఇక్కడ.. ఇక్కడిది అక్కడికి మార్చారు. ఓట్లు వేయకూడదు. అదే వారి లక్ష్యమన్నారు. దాదాపు 10,600 ఓట్లకు గానూ, 4 వేల ఓట్లకు సంబంధించిన పరిస్థితి ఇది. స్కెచ్ అక్కడే మొదలైంది. అంటే, ఇంకా వారి ఆలోచన ఏమిటంటే, ఓటర్లు 4 కి.మీ నడిచి పోతుంటే బెదిరించాలి. దాడి చేసి అడ్డగించాలి. ఓటేయకుండా చూడాలి. నిన్న అదే జరిగింది. పులివెందుల జడ్పీటీసీ కింద ఆరు పంచాయితీలు, 15 పోలింగ్ కేంద్రాలు ఉంటే.. ఆ ఆరు పంచాయితీల్లో భద్రత పేరుతో 700 మంది పోలీసులను పెట్టారు. ప్రజలకు భద్రత కోసం కాదు. కేవలం వారిని భయపెట్టడం కోసమే అంత మంది పోలీసులు. ఉ.4 గం. కల్లా ఇతర గ్రామాల నుంచి వచ్చిన వారు ఆయా గ్రామాల్లో మకాం వేశారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఒక్కో బూత్‌కు దాదాపు 400 మంది పాగా వేశారు. పోలీసుల సమక్షంలోనే అదంతా జరిగిందని ఆరోపించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, సీఎస్ విజయానంద్ తదితరులు హాజరయ్యారు. విపత్తు నిర్వహణ, వ్యవసాయం, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ అత్యవసర సమీక్షలో పాల్గొన్నారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల రెండు మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో వాగులు వంకల నుంచి వచ్చే ఆకస్మిక వరద ప్రవాహాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దిగువన ఉన్న ప్రాంతాలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం కృష్ణా నదిలో రేపటికల్లా 5 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుంచి 3.09 లక్షల క్యూసెక్కుల నీరు 35 గేట్లుఎత్తి దిగువకు విడుదల చేస్తున్నామని తెలిపారు. కాలువలకు 5 వేల క్యూసెక్కుల మేర నీరు విడిచిపెట్టినట్టు అధికారులు సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ప్రకాశం బ్యారేజికి దిగువన ఉన్న ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరోవైపు ఎగువన నాగార్జునసాగర్, పులిచింతల గేట్లను కూడా ఎత్తినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

## అన్నదాతను నిండా ముంచిన భారీ వర్షం

**-నీట మునిగిన వరి పొలాలు-పొన్నూరులో సుమారు 4,600హెక్టార్లలో నష్టం**

పొన్నూరు, ఆగస్టు 13,(ప్రభాతవార్త): వాతావరణశాఖ హెచ్చరికలతో రైతులు హడలిపోతున్నారు. మంగళవారం రాత్రి....బుధవారం వేకువ జామున కురిసిన భారీ వర్షానికి పొన్నూరు, చేబ్రోలు మండలాల్లో వరి పంట పూర్తిగా నీట మునిగిపోయింది. పొన్నూరులో 14.7సెంటీమీటర్లు, చేబ్రోలులో 23.4సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వరి పొలాలన్నీ తటాకాలను తలపిస్తున్నాయి. పొన్నూరు మండలంలో 4,600హెక్టార్లలో వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. చేబ్రోలులో సుమారు రెండు వేల హెక్టార్లలో వరి పంట నీట మునిగిపోయింది. మరో నాలుగు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. నిన్న, మొన్నటి వరకు ఉక్కపోతలతో అల్లాడిపోయిన ప్రజానీకం ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఊరట చెందారు....అతి భారీగా కురుస్తున్న వర్షాలకు బాధపడలో తెలియని పరిస్థితి నెలకొంది. పొన్నూరు వ్యవసాయ సహాయ సంచాలకులు వి.రామకోటేశ్వరి, చేబ్రోలు మండల వ్యవసాయాధికారి పి.ప్రియదర్శిని ఏరువాక కేంద్రం, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.వెంకటరామయ్య, కోఆర్డినేటర్ ఎన్.వెంకటలక్ష్మి చేబ్రోలు మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి పలు సూచనలు చేశారు. అకాల వర్షాలకు నారుమడిలో, ఆరుతడి వరిసాగు పొలాల్లో విత్తనం చల్లిన రెండు నుంచి మూడు రోజుల వయసులో మూడు రోజులు కన్నా ఎక్కువ నీట మునిగితే మొలకశాతం గణనీయంగా తగ్గుతుందన్నారు. రైతులు వర్షపునీటిని వీలైనంత త్వరగా బయటకు పంపాలన్నారు. విత్తిన ఏడు నుంచి 30రోజుల మధ్యలో నారు ఐదు రోజుల కన్నా ఎక్కువ నీటిలో మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. మునిగిన నారుమడిలో నుంచి ఐదు రోజుల లోపు నీటిని పూర్తిగా బయటకు పంపాలన్నారు. నీరు బయటకు పంపిన తర్వాత ఐదు సెంట్ల నారుమడిలో ఒక కిలో యూరియా, ఒక కిలో పొటాష్ వేయాలన్నారు. ఒక గ్రాము కార్బెండిజం, రెండు గ్రాముల కార్బెండిజం, మాంకోజెబ్‌లను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. వరిపంట పిలక దశలో మునిగితే నీరు బయటకు పోయిన తర్వాత ఎకరానికి 20కిలోల యూరియా, 20కిలోల మ్యూరెట్ ఆఫ్ పొటాష్‌ను అనంగా వేయాలన్నారు. నైరుతి రుతుపవనాల కారణంగా జూన్, జూలై మసాలాల్లో సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం నమోదు కావడం వల్ల రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో ప్రత్తి విత్తలేదన్నారు. సరైన పదునులో అంటే సుమారు 80మిల్లీమీటర్ల వర్షం వారం రోజుల వ్యవధిలో కురిసిన తర్వాత విత్తుకుంటే మంచిదన్నారు. బిటి ప్రత్తి రకాల ఎంపికలో గత అనుభవంను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అనుమతి పొందిన రకాలను మాత్రమే విత్తుకోవాలని సూచించారు. నల్లరేగడి నేలల్లో ఆగస్టు 15నెలలోగా విత్తటం పూర్తి చేయాలి. తేలికపాటి నేలల్లో ఇప్పటికే ప్రత్తివిత్తి ఉండాలి. ఒక ప్రాంతంలోని రైతులందరూ ఒకేసారి విత్తుకున్నట్లయితే గులాబీరంగు పురుగు సమస్యను కొంత వరకు తగ్గించవచ్చునన్నారు. విత్తిన పది రోజుల్లో ఖాళీలు ఉన్నచోట మరలా విత్తాలన్నారు. విత్తిన మూడు వారాలకు ఒత్తు మొక్కలను పీకి వేయాలన్నారు. వ్యవసాయాధికారుల, శాస్త్రవేత్తల సూచనలను సలహాలను పాటించి పంటలను కాపాడుకోవాలని సూచించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులు మళ్ళీ వరిపైరు వేసుకునేందుకు విత్తనాలను ఉచితంగా సరఫరా చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. పూర్తిగా నష్టపోయిన రైతన్నలకు ప్రభుత్వం చేయూతనివ్వాలని పలువురు కోరుతున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. పంట పొలాలను సందర్శించి రైతులకు ధైర్యం చెప్పారు. కూటమి ప్రభుత్వం తప్పని సరిగా ఆదుకొంటుందనే భరోసా ఇచ్చారు.





**భారీ వర్షాలకు జలమయమైన వీధులు:**

పొన్నూరులో కురిసిన భారీ వర్షాలకు వర్షపునీరు కాలువలను దాటి ప్రవహించడంతో రోడ్లన్నీ మురికిగా మారాయి. కాలువల్లో ఉన్న సిల్ట్ మొత్తం రోడ్లపైకి వచ్చింది. దీంతో రోడ్లన్నీ దుర్గంధం వెదజల్లాయి. కాలువలను ఆక్రమించి వ్యాపారాలు చేస్తుండడం, కాలువల మీదు పెద్ద పెద్ద బండలు, స్లాబులు వేయడంతో కాలువల్లో సిల్ట్ తీసేందుకు వీలు లేకపోవడంతో వర్షపునీరు సక్రమంగా పారుదల కాక, రోడ్లపైనే ప్రవహించాయి. ఇటీవల మునిసిపల్ అధికారులు కాలువలను శుభ్రం చేస్తున్నట్లు హడావిడి చేశారే తప్పా పూర్తిస్థాయిలో కాలువలపై ఉన్న అక్రమణలను తొలగించలేకపోయారనే విమర్శలున్నాయి.

## హజరత్ కాలే మస్తాన్‌షావలి దర్గాలోని అక్రమాలకు త్వరలో తెరపడనుంది

**---ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖాజావలి**

గుంటూరు తూర్పు, ఆగస్టు 13 (ప్రభాతవార్త) : హజరత్ కాలేమస్తాన్‌షావలి దర్గాలో జరుగుతున్న అక్రమాలకు త్వరలోనే తెరపడబోతుందని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి తెలియజేశారు. దర్గాలో జరుగుతున్న అవకతవకలపై అక్రమాలపై ఇటీవల వక్ఫ్‌బోర్డ్ అధికారులు పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. ధర్మకర్త రావి రామ్మోహన్‌నరావును తొలగించి దర్గాను వక్ఫ్‌బోర్డు మేనేజ్మెంట్‌లోకి తీసుకోవాలని సూచించిందని కొంత మంది ఉన్నతాధికారుల సహకారంతో రావి రామ్మోహన్‌రావు దర్గాను మేనేజ్మెంట్‌లోకి తీసుకోనియకుండా అడ్డుపడుతున్నారని ఖాజావలి ధ్వజమెత్తారు. గతంలో 2019లోనే దర్గాలో జరుగుతున్న అవకతవకలపై బోర్డుకు ఫిర్యాదు చేయడం జరిగిందని అప్పటి నుండి దీనిపై ఎటువంటి విచారణ చేయలేదని ఆయన అన్నారు. తాము చేసిన ఫిర్యాదుపై ఇటీవల సర్కార్ అనే అధికారిని ఎంక్వైరీ ఆఫీసర్‌గా నియమించడం జరిగిందని 12వ తేదిన విచారణ గురించి మా వద్ద ఉన్న ఆధారాలను సమర్పించవలసిందిగా అధికారికంగా నోటీసు ఇవ్వడం జరిగిందని త్వరలో పూర్తి వివరాలు అందిస్తామని తెలియజేసినట్లు ఖాజావలి తెలిపారు. దర్గాలో రావి రామ్మోహనరావు తన ఇష్టారాజ్యంగా పెత్తనం చేస్తున్నాడని, ఆంత్రాలదగ్గర నుండి అవినీతి ప్రారంభమవుతుందని దర్గాలో జరుగుతున్న ప్రతి విషయంలోనూ భక్తులను దోచుకుంటున్నారని, భక్తుల విశ్వాసాన్ని సొమ్ము చేసుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. త్వరలో దర్గాలో జరుగుతున్న అక్రమాలపై పూర్తి నివేదికను విచారణ అధికారికి సమర్పిస్తామని అప్పటికి చర్యలు తీసుకోకుంట ధర్మకర్తలను తొలగించాలని ఉద్యమం ప్రారంభిస్తామని ఖాజావలి తెలియజేశారు.

## మైనార్టీల సంక్షేమానికి 'కూటమి' కృషి: హసన్ బాషా

గుంటూరు తూర్పు, ఆగస్టు 13 (ప్రభాతవార్త) : కూటమి ప్రభుత్వం యొక్క సంపూర్ణ సహాయ సహకారాల వల్ల అనుకున్న విజయవాడ ఎంబార్కేషన్ను మరల ఆంధ్రప్రదేశ్‌కి అందించి మరియు హజ్ 2025లో విజయవాడ ఎంబార్కేషన్ను పాయింట్ ఎంచుకొని హజ్ యాత్రకు వెళ్ళి వచ్చిన 72మంది హజ్ యాత్రికులకు ప్రతి ఒక్కరికి లక్ష చొప్పున రూ.72లక్షలు నేరుగా హాజీల ఖాతాలోకి వేసి ముస్లిం పక్షపాతి ప్రభుత్వం అని కూటమి ప్రభుత్వం నిరూపించుకుందని హసన్‌బాషా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విధాల సంపూర్ణ మద్దతునిశిస్తున్న రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖా మాత్యులు జనాబ్ ఎన్.ఎండి. ఫారూక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు జనాబ్ ఎం.ఏ.షరీఫ్, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సి.హెచ్.శ్రీధర్‌లకు మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. స్వల్ప కాల వ్యవధిలో ఇంత పెద్ద సంఖ్యలో హజ్ యాత్రికులు దరఖాస్తులు సమర్పించడానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ కార్యనిర్వాహణాధికారి గౌస్ పీర్ మరియు హజ్ కమిటీ సభ్యులందరికీ, అనుక్షణం నిరంతరాయంగా హాజీలకు సేవలు అందిస్తున్న 21హజ్ సొసైటీ బృందం సభ్యులందరికీ నాయకులకు హజ్ కమిటీ ఉద్యోగులకు ప్రతి ఒక్కరికి పేరు పేర్లున ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీవారి భక్తులను మోసంచేస్తున్న నకిలీ వెబ్‌సైట్‌లు తొలగింపు

**తిరుమల,ఆగస్ట్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి భక్తులను దర్శనం, వసతి,లడ్డూల పేరుతో పలురకాలుగా మోసం చేసి అందినకాడికి వసూలుచేస్తున్న మోసగాళ్ళకు చెక్‌పెట్టేలా తిరుపతి జిల్లా పోలీసులు చర్యలు తీసుకున్నారు. భక్తుల నుండి అందుతున్న ఫిర్యాదులతో టిటిడి అధికారుల సూచనలతో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో తిరుమల పోలీసులు, తిరుపతి జిల్లా పోలీస్ ఐటి విభాగం నకిలీ వెబ్‌సైట్‌లను గూగుల్ సెర్చ్‌నుండి 30వరకు తోలగించారు.

## గ్రంథాలయాలకు కంప్యూటర్లు,టివిలు, స్మార్ట్ ఫోన్లు

**విజయవాడ,ఆగస్టు 13,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ, ఠాగూర్ గ్రంథాలయంలో బుధవారంఉదయం శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్,,శిక్షణ ఫౌండేషన్ (బెంగుళూరు) కృష్ణాజిల్లాలో ఎంపిక చేసిన శాఖా గ్రంథాలయాలకు స్మార్ట్ మొబైల్ ఫోన్లను, రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ ఏ కృష్ణమోహన్,ప్రాజెక్టు మేనేజర్ వి. స్వాతిదేవ్ అందజేసారు.ఈ సందర్భంగా డైరెక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ జిల్లాలో 70 శాఖా గ్రంథాలయాలను ఎంపిక చేశారన్నారు,ఈరోజు స్మార్ట్ మొబైల్ ఫోన్లను అందచెయ్యడం జరిగినది.యువతకు,, మహిళలకు,, నిరుద్యోగులకు,, విద్యార్థులకు,,ఈ డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ ద్వారా ఎంతో ఉపయోగం ఉందని తెలియజేశారు. ప్రాజెక్టు మేనేజర్ వి. స్వాతిదేవ్ మాట్లాడుతూ ఈ డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ చాలా అవసరమని,, ఎంపిక చేసిన గ్రంథాలయాలకు రెండు.కంప్యూటర్స్,,ఒక స్మార్ట్ టీవీ, ఒకస్మార్ట్ ఫోన్,,ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.శిక్షణ ఫౌండేషన్ టీం ప్రతినిధులు డి. సత్యనారాయణ్న. రాజారావు, బి. బుచ్చిబాబు, బి. కార్తీక్ మరియు కార్యదర్శి పాల్గొన్నారు.




## వర్షాలు, వరదలపై సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు నమ్మవద్దు

**- సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం**


**విజయవాడ,ఆగస్టు 13,ప్రభాతవార్తప్రతినిధి:** వర్షాలు,వరదలపై సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు నమ్మవద్దని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రజలకు విజ్ఞప్తి చేసారు.భారీ వర్షాల రీత్యా అన్ని సహాయక చర్యలు చేపట్టామని తెలిపారు.ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాల వారిని సురక్షిత ప్రదేశాలకు తరలిస్తామన్నారు.ఇందుకు అన్ని స్థాయిల అధికార యంత్రాంగం అందుబాటులో ఉందని తెలిపారు . ఒక వైపు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు. మరోవైపు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. అందులోభాగంగా బుధవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అల్పపీడన ప్రభావంతో రేపు.. అంటే గురువారం కోస్తా జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని.. ఈ క్రమంలోర జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలంటూ అధికారులకు సూచించారు. వర్ష ప్రభావ ప్రాంతాల్లోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక వేళ.. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగానికి కీలక సూచన చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలంటూ అధికారులకు సూచించారు. వర్ష ప్రభావ ప్రాంతాల్లోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక వేళ.. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగానికి కీలక సూచన చేశారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలన్నారు. అయితే ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్స్, నెలకూలిన వృక్షాలను వెంటనే తొలగించాలని వారికి సూచించారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3,19,133 క్యూసెక్కులుగా ఉందని వివరించారు. వరద ప్రవాహం కారణంగా.. మొదటి ప్రమాద హెచ్చరిక వరకు నీరు చేరే అవకాశం ఉందన్నారు.

నదీ పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక ప్రమాద ప్రాంతాల్లో తప్పని సరిగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడూ అప్రమత్తం చేయాలని సూచించారు. హోర్డింగ్స్, శిధిలావస్థలో ఉన్న భవనాలు, గోడలు, చెట్ల వద్ద ఉండరాదని ప్రజలకు మంత్రి అనిత సూచించారు.

మరోవైపు భారీ వర్షాలు, అల్ప పీడనం ఏర్పడిన వేళ.. సోషల్ మీడియాలోని వదంతులను నమ్మవద్దంటూ ప్రజలకు కీలక సూచన చేశారు. చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక కార్యదర్శి జి. జయలక్ష్మీ, డైరెక్టర్ ప్రఖర్ జైన్, కోస్తా జిల్లాల కలెక్టర్లతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆక్వాకల్చర్ రంగాన్ని ప్రపంచ స్థాయిలో నిలుపుతాం

**వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు**



**విజయవాడ, ఆగస్టు 13, ప్రభాతవార్త ప్రతినిధి** ఆక్వాకల్చర్ రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసి, ప్రపంచ స్థాయిలో నిలుపుతామని వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం మంత్రి అధ్యక్షతన జరిగింది. రాష్ట్రంలోని మత్స్య సంపద, ఉత్పత్తి నాణ్యత, ఎగుమతి అవకాశాలు, మరియు రైతుల ఆదాయాన్ని పెంచే విధానాలపై సమగ్రంగా అధికారులతో చర్చించారు. రాష్ట్రంలో అక్వాకల్చర్ అభివృద్ధికి సంబంధించి కీలక అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మత్స్యశాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ అనుకూల పద్ధతులు, శాస్త్రీయ విధానాల వినియోగం ద్వారా ఉత్పత్తి పెంపుతో పాటు, అంతర్జాతీయ మార్కెట్‌లో ఆంధ్రప్రదేశ్ స్థాయిని మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర మత్స్యకారులు, ఆక్వా రైతులు, పరిశ్రమకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పర్యావరణం మరియు ప్రజారోగ్యం రక్షణ ప్రథమ కర్తవ్యమని, రైతుల సంక్షేమం, ఎగుమతుల ప్రోత్సాహం, కొత్త ఉపాధి అవకాశాల దిశగా రాష్ట్రానికి మైలురాయిగా నిలుస్తాయని మంత్రి స్పష్టం చేశారు తమ ఆక్వా చెరువులను ఆన్లైన్లో సులభంగా నమోదు చేసుకోవచ్చని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ విధానం ద్వారా లైసెన్స్ పొందే ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని అన్నారు. ప్రభుత్వ ప్రయోజన పథకాలు పొందడానికి ప్రతి అక్వాకల్చర్ రైతు తమ చెరువులను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. సముద్ర ఆహార ఎగుమతుల నాణ్యతను, ట్రేసబిలిటీని మెరుగుపరచడంలో ఇది ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. డిపట్టా, అసైన్, సీజేఎఫ్ఎస్ భూములపై చేపల పెంపకం చేస్తున్న రైతులకు ఏపీ ఎస్ ఏ డి ఏ చట్టం ప్రకారం సాగు ధ్రువీకరణ పత్రం ఇవ్వబడుతుందని తెలిపారు. దీని ద్వారా వారు ప్రభుత్వ పథకాలు మరియు ఆర్థిక సహాయం పొందే అవకాశం కలుగుతుందని తెలియజేశారు. కొన్ని ప్రాంతాల్లో పౌల్ట్రీ వ్యర్థాలను చేపల ఆహారంగా వాడుతున్నట్లు గుర్తించామని మంత్రి అన్నారు. ఇది ప్రజారోగ్యానికి హానికరంతో పాటు నీటి కాలుష్యం కావడంతో ఈ ప్రక్రియను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. రైతులు వెంటనే ఈ విధానాన్ని నిలిపివేయాలని ఆదేశించారు. చెరువుల యజమానులు చికెన్ వ్యర్థాలను చేపల ఆహారంగా వేసినట్లు రుజువైతే వెంటనే వారి లైసెన్స్ లను రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.సముద్ర . జలాశయ ఫిష్ కల్చర్ విధానాలకు ఆమోదం..రాష్ట్రంలో మారికల్చర్ రిజర్వాయర్ కేజ్ కల్చర్ విధానాలకు కమిటీ ఆమోదం తెలిపింది. ప్రయోగాత్మకంగా సముద్ర తీరప్రాంతాలు మరియు జలాశయాల్లో చేపల పెంపకాన్ని ప్రోత్సహించి, మత్స్యకారులు మరియు మహిళా మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచడమే లక్ష్యం. అనువైన 4-5 ప్రాంతాలను ఎంపిక చేసిన తీరప్రాంతాల్లో సముద్ర నాచు సాగును ప్రోత్సహించడం ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. భవిష్యత్ లో మరింత విస్తరించేందుకు చర్యలు తీసకుంటారు. 2025 ఆగస్టు 27 నుండి భారతీయ రొయ్య ఎగుమతులపై అమెరికా విధిస్తున్న 50 టారిఫ్‌ల ప్రభావాన్ని తగ్గించేందుకు మంత్రి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఎంపీఇడిఏ సహకారంతో దక్షిణ కొరియా, యూరోప్, యూకే, మిడిల్ ఈస్ట్, రష్యా, ఆఫ్రికా వంటి కొత్త మార్కెట్లను అన్వేషించాలని సూచించారు. యూకేతో కుదిరిన ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ అవకాశాలను వినియోగించుకోవాలని అన్నారు.

## రోడ్ల విస్తరణ పనులు వేగవంతం: కమిషనర్ శ్రీనివాసులు

గుంటూరు తూర్పు, ఆగస్టు 13 (ప్రభాతవార్త) : శంకర్ విలాస్ వంతెన పనులు వలన ట్రాఫిక్ సమస్య రాకుండా చేపట్టిన ప్రత్యామ్నాయ రోడ్ల విస్తరణ పనులు వేగంగా చేపట్టాలని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం విస్తరణ పనులు జరుగుతున్న బ్రాడీపేట 1/18వ లైను, బృందావన్ గార్డెన్స్, మెయిన్‌రోడ్, పట్టాభిపురం రోడ్లలో ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి పర్యటించి చేపట్టాల్సిన పనులపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రోడ్ విస్తరణ పనులు వేగంగా చేపట్టడంతో పాటు, వెంటనే రోడ్ నిర్మాణ పనులు కూడా చేపట్టేలా పట్టణ ప్రణాళి, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. బ్రాడీపేట 1/18వ లైన్ రోడ్ విస్తరణ పూర్తి కావస్తున్నందున రోడ్, కల్వర్ట్ నిర్మాణంకు చర్యలు తీసుకోవాలని డిఈఈని ఆదేశించారు.

## సచివాలయాల్లో నెట్ కనెక్షన్ ఇప్పించండి

**---మంత్రి నారాయణకు విన్నవించిన తూర్పు ఎమ్మెల్యే నసీర్**

గుంటూరు తూర్పు, ఆగస్టు 13 (ప్రభాతవార్త) : ప్రజలు, ఉద్యోగుల సమస్యలు, అభివృద్ధి వంటి అంశాలపై పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణను తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీ కమిటీ ఛైర్మన్ మొహమ్మద్ నసీర్ బుధవారం వెలగపూడి సచివాయలంలో కలిశారు. గుంటూరు నగరంలో సమగ్ర అభివృద్ధి దిశగా పనులు చేపట్టామని, దీనికి మరింత సహకారం అందించాలని మంత్రిని కోరారు. జిల్లాలోని సచివాలయాల్లో ఇంటర్నెట్ సదుపాయం లేక ప్రజలు, ఉద్యోగస్తులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజలకు సర్వీసులు అందించేందుకు అడ్డంకిగా ఉందని వివరించారు. దీంతో పాటు కొన్ని సచివాలయాల్లో కంప్యూటర్లు, ప్రింటర్లు సైతం దెబ్బతిన్నాయని, వాటిని మరమ్మత్తులు చేయించాలని కోరారు. మున్సిపాలిటీలో టీపీఎస్, ఏఈ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ వంటి సూపర్ వైజర్ పోస్టుల ఖాళీగా ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. ఇప్పుడు అందిస్తోన్న సేవలతో పాటు ఈ పోస్టుల భర్తీ ద్వారా మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని వివరించారు. నగరంలో తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని, కొన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా సక్రమంగా లేదని తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్థలం కేటాయించాలని విన్నవించారు. సీఎం చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్న క్యాంటీన్ల ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని తెలిపారు. నగరంలో ఆటోనగర్‌లో ఎక్కువ మంది నిరుపేద కార్మికులు ఉంటారని, ఇక్కడ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సమస్యలను సావధానంగా ఆలకించిన మంత్రి నారాయణ త్వరలోనే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

## కొల్లిశారద హోల్‌సేల్ కూరగాయల్ మార్కెట్ దుకాణాల వేలం

గుంటూరు తూర్పు, ఆగస్టు 13 (ప్రభాతవార్త) : ఈనెల 18, 19, 20 తేదీల్లో నగరపాలక సంస్థ కొల్లిశారద హోల్ సేల్ కూరగాయల మార్కెట్ షాప్‌ల బహిరంగ వేలం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఉదయం 11గంటల నుండి నిర్వహిస్తామని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో రాష్ట్ర గవర్నర్ పర్యటన, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాల వలన వాయిదా పడిన నగరపాలక సంస్థ కొల్లి శారద హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ షాప్‌ల బహిరంగ వేలంను ఈనెల 18న నుండి 20వరకు నిర్దేశిత నిబంధన మేరకు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి కలిగిన వారు బహిరంగ వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు.

## రైల్వే మజ్దూర్ యూనియన్ స్టేషన్ బ్రాంచి కొత్త పాలక మండలి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 13,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ గుంతకల్లు స్టేషన్ బ్రాంచికు కొత్త పాలక మండలిని సభ్యులు ఎన్నుకున్నారు. ఇటీవల జరిగిన స్టేషన్ బ్రాంచి సర్వసభ్య సమావేశంలో కార్మికులు ఈ మేరకు రానున్న మూడేళ్ల కాలవ్యవధికి కొత్త పాలకమండలిని ఎన్నుకున్నారు. స్టేషన్ బ్రాంచి చైర్మన్‌గా జి రాజేష్, కార్యదర్శిగా జాఫర్ ఖాన్, కోశాధికారిగా జి మహబూబ్ బాషలతో పాటు నలుగురు వైస్ చైర్మన్‌లను, మరో ముగ్గురు సహాయ కార్యదర్శులను ఎన్నుకున్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank
Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 8331011695.
ఇ-మెయిల్ : armvij@canarabank.com

**స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది.28.08.2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలముగా తెలియచేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

**ఇ-వేలం తేది & సమయం : తేది.28.08.2025, మ॥12.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు** (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) **ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 28.08.2025, సా॥ 4.00 గం॥ల లోపు**

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/ NEFT ద్వారా తేది: 28.08.2025, సా॥ 4.00 గం.లలోగా పొందుపరచి జమ చేయాలి.

| ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్నీ ఖాతాలు ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడకు బదిలీ చేయడమైనవి) | ఆస్తి వివరములు | రిజర్వు ధర (రూ.లలో) | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
|---|---|---|---|
| ఏఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ. మెస్సర్స్ అఖిల అగ్రో ప్రొడక్ట్స్, పార్ట్‌నర్స్ : శ్రీమతి జంపాని జయలక్ష్మి మరియు శ్రీమతి జంపాని అనూష, మెస్సర్స్ జెవిఎల్‌డిఎమ్ గార్డెన్స్ (తనఖాదారు మరియు హామీదారు), శ్రీ జంపాని కృష్ణబాబు (తనఖాదారు మరియు హామీదారు) బకాయి మొత్తం : రూ.3859.80 లక్షలు + వడ్డీ + ఇతర ఖర్చులు | గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ, పులిచింతల పునరావాస కాలనీ ప్రక్కన, అయ్యప్ప ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్ వెనుక వైపు, గుంటూరు నుండి హైదరాబాద్ పోవు రోడ్డు, అయ్యప్ప స్వామి గుడి దగ్గర, డి.నెం.8/ఎ2బి & 9/1 వద్ద ప్లాట్ నెం.లు 1-54 (3,7-10, 27, 45, 46 నెం.లు మినహాయించి) లోని 11616 చ॥గజాలు విస్తీర్ణం గల నివాస స్థలం సేల్ డీడ్ నెం.2807/2013, తేది.29.05.2013 మరియు 5490/2013, తేది 19.11.2013 ప్రకారం మెస్సర్స్ జెవిఎల్‌డిఎమ్ గార్డెన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ జంపాని కృష్ణబాబు, తండ్రి : తాతయ్య (పార్ట్‌నర్స్ యొక్క భర్త మరియు తండ్రి) వారి పేరున కలదు. హద్దులు: డీడ్ ప్రకారం. | రూ. 377.00 లక్షలు | రూ. 37.70 లక్షలు |

**ఆస్తి తనిఖీ తేది & సమయం : తేది.21.08.2025, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ : 8331011695.

బ్యాంకుకు తెలిసిన / తెలియని బకాయిలు / ట్యాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతో పాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ.1,00,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసే లోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.

ఇ-వేలం విధానం, నియమ నిబంధనలు కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి : మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ : "https://baanknet.com/eauction-psb", హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848/8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది : 07-08-2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**

e-Proc.NIT No.1269/22/E/TO/2025-26, Dt.12-08-2025.
Selection of Architect / Consulting Firm for
"Preparation of DPR for construction of Modern abattoir, Vizianagaram"

| | |
|---|---|
| Download start date & time | Dt.14-08-2025 from 3.30 P.M. |
| Download end date & time | Dt.29-08-2025 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date & Time | Dt.29-08-2025 upto 4.00 P.M. |
| Bid opening date & time | Dt: 29-08-2025 after 4.30 P.M. |

Contact Nos.9849908295, 9849907020.
Further details can be seen at www.apeprocurement.gov.in.
COMMISSIONER



**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపి సిఆర్డీఏ)**
లెనిన్ సెంటర్, గవర్నరుపేట, విజయవాడ - 520002

**నోటీసు**

ఆన్‌లైన్ ప్రతిపాదన నెం.:FP/AP/REDIV/536825/2025 తేది:26/06/2025

విషయం: అమరావతి రాజధాని నగరంలోని E13 ట్రంక్ రోడ్డును NH 16 కు అనుసంధానించే రోడ్డు నిర్మాణం కోసం గుంటూరు డివిజన్‌లోని తాడేపల్లి RF లోని కంపార్ట్‌మెంట్ నెం. 132 లో 0.21 హెక్టార్ల పునఃమళ్లింపు ప్రతిపాదన. కమిషనర్, APCRDA, విజయవాడ.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలించిన అనంతరం ప్రాదేశిక అధికృత కమిటీ ఆమోదం ఆధారంగా పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, ప్రాదేశిక కార్యాలయం, చెన్నైకు అనుబంధంగా విజయవాడలోని ఉప కార్యాలయం వారి నుంచి ముందస్తు అనుమతి కోరుతూ.., 18-06-2025న మార్పులు చేసిన 1980 వన సంరక్షణ అధినియం సెక్షన్ 2(1) కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన FP/AP/REDIV/536825/2025 ను సూచించడమైనది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలించిన తర్వాత, అమరావతి రాజధాని నగరంలోని E13 ట్రంక్ రోడ్డును NH 16కి అనుసంధానించే రోడ్డు నిర్మాణం కోసం తాడేపల్లి రిజర్వ్ ఫారెస్ట్ (RF), గుంటూరు డివిజన్‌లోని కంపార్ట్‌మెంట్ నంబర్ 132లో 0.21 హెక్టార్ల పునఃమళ్లింపు ప్రతిపాదనకు వన సంరక్షణ ఏవం సంవర్ధన్ అధినియం, 1980 సెక్షన్ 2(1) కింద కేంద్ర ప్రభుత్వం ఫేజ్-I క్లియరెన్స్ ఈ క్రింది షరతులకు లోబడి, కమిషనర్, APCRDA, విజయవాడకు, సూత్రప్రాయంగా ఆమోదం మంజూరు చేయబడింది. ఈ అనుమతి క్రింది నిబంధనలకు లోబడి మంజూరు చేయబడింది:

| క్ర.సంఖ్య | షరతులు |
|---|---|
| 1. | సాధారణ షరతులు |
| 1.1 | మార్చబడిన అటవీ భూమి యొక్క చట్టపరమైన స్థితిలో ఎటువంటి మార్పు లేదు. |
| 1.2 | ప్రాజెక్టు కోసం ఉపయోగించిన మొత్తం అటవీ ప్రాంతం 0.21 హెక్టార్లకు మించకూడదు. |
| 1.3 | బదిలీ చేయబడిన అటవీ భూమి సరిహద్దును, ప్రాజెక్టు ఖర్చుతో గుర్తించాలి. అందులో నాలుగు అడుగుల ఎత్తులో సిమెంట్ కాంక్రీట్ స్తంభాలను ఏర్పాటు చేయాలి. ప్రతి పిల్లర్‌కు సీరియల్ నంబర్ ఉండాలి. ప్రతి పిల్లర్ ముందు, వెనుక బేరింగ్ మరియు స్తంభానికి స్తంభానికి మధ్య సరైన దూరం ఉండాలి. అటవీ భూమి యొక్క ఛాయాచిత్రాలు హద్దు నిర్ధారణను సమ్మతి నివేదికతో పాటు సమర్పించాలి. |
| 1.4 | పరిహార అటవీ పెంపకానికి మరియు నిర్వహణకు అయ్యే ఖర్చును యూజర్ ఏజెన్సీ ప్రస్తుత వేతన రేటు ప్రకారం రాష్ట్ర అటవీ శాఖకు బదిలీ చేస్తుంది. ఈ పథకంలో తదుపరి సంవత్సరాలకు షెడ్యూల్ చేయబడిన పనులకు అంచనా వేసిన వ్యయ పెరుగుదలకు తగిన నిబంధనలు ఉండవచ్చు. |
| 1.5 | గౌరవనీయులైన భారత సుప్రీంకోర్టు తేదీ 28.03.2008, 24.04.2008 మరియు 09.05.2008 తేదీలలో రిట్ పిటిషన్ (సివిల్) నం. 202/1995 మరియు ఈ మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రతిపాదన ప్రకారం, మళ్లించబడుతున్న అటవీ భూమి యొక్క నికర ప్రస్తుత విలువ (NPV) ను అటవీ శాఖకు బదలాయించవలెను. ఈ విషయంలో ఈ మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలు 05.02.2009 తేదీ 5-3/2007-FC ద్వారా ఇవ్వబడ్డాయి. |
| 1.6 | ప్రస్తుత రేటు ప్రకారం నికర ప్రస్తుత విలువ (NPV) చెల్లించే సమయంలో, గౌరవనీయులైన భారత సుప్రీంకోర్టు తుది నిర్ణయం ప్రకారం, వినియోగదారు ఏజెన్సీ నిర్ణయించబడితే, అదనపు NPV మొత్తాన్ని చెల్లించడానికి ఒక హామీని ఇవ్వాలి. |
| 1.7 | యూజర్ ఏజెన్సీ పర్యావరణ (రక్షణ) చట్టం, 1986 నిబంధనల ప్రకారం పర్యావరణ అనుమతి పొందాలి. |
| 1.8 | రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అటవీ భూమిలో ఎటువంటి కార్మికుల క్యాంపులు నిర్వహించకూడదు. |
| 1.9 | వినియోగదారు ఏజెన్సీ, సైట్‌లో పనిచేస్తున్న కార్మికులు మరియు సిబ్బందికి ఇంధనం, సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ ఇంధనం అందించాలి. తద్వారా సమీప అటవీ ప్రాంతాలకు ఎటువంటి హాని మరియు ఒత్తిడి రాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. |
| 1.10 | అటవీ భూమి ప్రతిపాదనలలో ఉద్దేశించిన ప్రాజెక్టులో నిర్దేశించినవి మినహా మరే ఇతర ఉద్దేశ్యాలకు ఉపయోగించకూడదు. |
| 1.11 | ప్రతిపాదించిన లేఅవుట్ ప్లాన్ కేంద్ర ప్రభుత్వం యొక్క ముందస్తు ఆమోదం లేకుండా మార్పు చేయకూడదు. |
| 1.12 | మార్పుటకు ప్రతిపాదించబడిన అటవీ భూమి కేంద్ర ప్రభుత్వం యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఏదేని ఇతర ఏజెన్సీ, శాఖ, లేదా వ్యక్తులకు ఎట్టి పరిస్థితులలోనూ బదలాయించకూడదు. |
| 1.13 | అటవీ భూమి పరిసర ప్రాంతాలలో వృక్ష, జంతుజాలమునకు ఎటువంటి నష్టం కలుగకూడదు. |
| 1.14 | వృక్షాలను నరికే పనిని తప్పనిసరి అయినప్పుడే మాత్రమే చేయాలి మరియు రాష్ట్ర అటవీ శాఖ యొక్క పర్యవేక్షణలో మాత్రమే ఆ పని చేయాలి. |
| 1.15 | అటవీ భూమిని మళ్లించాల్సి ఉంటే, షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర సాంప్రదాయేతర అటవీ నివాసుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం, 2006 ప్రకారం, MoEF జారీ చేసిన సంబంధిత మార్గదర్శకాలకు అనుగుణంగా హక్కుల పరిష్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాలి. |
| 1.16 | వినియోగదారు ఏజెన్సీ మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు వర్తించే విధంగా, ప్రస్తుతానికి అమలులో ఉన్న అన్ని చట్టాలు, నియమాలు, నిబంధనలు మరియు మార్గదర్శకాల నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి. |
| 1.17 | అడవులు మరియు వన్యప్రాణుల పరిరక్షణ, రక్షణ మరియు అభివృద్ధి దృష్ట్యా, ఈ మంత్రిత్వ శాఖ యొక్క సంబంధిత ప్రాంతీయ కార్యాలయం ఎప్పటికప్పుడు నిర్దేశించే ఏదైనా ఇతర షరతు వర్తిస్తుంది |
| 1.18 | ఏదైనా షరతులు పాటించుటలో ఉల్లంఘునకు వన(సంరక్షణ్ ఇవం సంవర్ధన్) అధినియం, 1980 చట్టం, నియమావళి మరియు సంబంధిత మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన విధంగా చర్యలు తీసుకోబడును. |
| 1.19 | ఈ ఆమోదం కింద మళ్లింపు వ్యవధి, వినియోగదారు ఏజెన్సీ లేదా ప్రాజెక్ట్ జీవితకాలం తరవున మంజూరు చేయబడే లీజు వ్యవధితో సహ-ముగింపు అవుతుంది, ఏది తక్కువైతే అది. |
| 2. | ప్రామాణిక షరతులు |
| 2.1 | N/A |
| 3. | నిర్దిష్టమైన షరతులు |
| 3.1 | వర్తించే పరిహార అటవీకరణకు సంబంధించిన ఛార్జీలు, ఏవైనా ఉంటే, యూజర్ ఏజెన్సీ నుండి వసూలు చేయబడతాయి. |
| 3.2 | ఈ ప్రతిపాదన కింద మళ్లించబడుతున్న అటవీ భూమి యొక్క నికర ప్రస్తుత విలువ (NPV), వర్తించే విధంగా, ఏదైనా ఉంటే, మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకం ప్రకారం 06/01/2022 తేదీ నం.5-3/2011-FC (వాల్యూం-I) ద్వారా యూజర్ ఏజెన్సీ ఆన్‌లైన్‌లో బదిలీ చేస్తుంది. అవసరమైన నిధులను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా సంబంధిత రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతం యొక్క CAMPA ఖాతాకు బదిలీ చేస్తారు. |
| 3.3 | మళ్లించబడే అటవీ ప్రాంతం మరియు CA ప్రాంతం యొక్క KML ఫైల్, వర్తిస్తే, e-గ్రీన్ వాచ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడుతుంది. |

పైన పేర్కొన్న నిబంధనలు అమలైనట్లుగా నివేదిక అందిన అనంతరం, ఈ ప్రతిపాదనను 1980 వనం సంరక్షణ ఎవం సంవర్ధన్ అధినియం యొక్క విభాగం 2 (1) ప్రకారం తుది అనుమతికి పరిశీలించబడుతుంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తుది ఆమోదం పొందే వరకు అటవీ భూమి బదిలీ అమలు చేయబడదు. అదనంగా, ఈ ప్రాథమిక అనుమతి ఈ లేఖ జారీ తేదీ నుండి 2 సంవత్సరాల పాటు మాత్రమే చెలుబాటుగా ఉంటుందని గమనించాలి, నిర్దేశించిన 2 సంవత్సరాల్లో పై నిబంధనలను పాటించకపోతే, ఈ ప్రాథమిక అనుమతి దానికదే రద్దయినదిగాపరిగణించబడుతుంది.

Sd/- కమిషనర్, ఏపి సిఆర్‌డిఏ, విజయవాడ.

వార్త

తోటి వారికి మీ వల్ల హెచ్చు ఉపకారమూ, సాధ్యమైనంత తక్కువ అపకారమూ జరిగేటట్లు చూసుకోవడమే సరైన ప్రవర్తన.

-హెచ్. లాంగ్‌ఫెలో

# ఈ వాచాలత దేనికోసం?


ఇరు దేశాల మధ్య లేదా ఇరు వర్గాల మధ్య సంబంధాలు బెడిసికొట్టినప్పుడు అటువారు ఇటు వారిపై, ఇటు వారు అటువారిపై వ్యాఖ్యలు చేసేటప్పుడు ఎంతో సంయమనం అవసరం. కానీ దాయాది దేశం ఎన్నోసార్లు భంగపడినా ఇండియాపై తన వాచాలత ప్రదర్శిస్తూనే ఉంది. మీదు మిక్కిలి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిఫ్ మునీర్ మాత్రం అనేకసార్లు తమ దేశ వైషమ్యాలను పదేపదే కుట్రపూరిత మాటలతో హెచ్చరికలతో భారత్ మీద తెగబడుతున్నాడు. ఒకపక్క రెండు దేశాల మధ్య 'కాల్పుల విరమణ ఒప్పందం' అమలులో ఉన్నా మునీర్ మాత్రం తన అక్కసునంతా వెళ్లగక్కుతున్నారు. తన ద్వేషపూరిత వ్యాఖ్యానాలతో భారత్‌కు హెచ్చరికలు పంపడంలో ద్వేషాన్ని రగల్చడంలో ఆయనకు ఆయనే సాటి. ఆ కారణంచేతనే ఆనాటి పుల్వామా దాడి జరిగింది. పహల్గామ్‌లో యాత్రికులపై ఉగ్రదాడి జరిగిందంటే మునీర్ వ్యాఖ్యల పర్యవసానమే. ఉగ్రదాడులకు ప్రేరేపించింది. ఇన్నాళ్లు తన స్వదేశంలో నుంచే భారత్ మీద అవాకులు చవాకులు పేలిన అసీంతాజాగా అమెరికా గడ్డ మీదనుంచి భారత్‌కు హెచ్చరికలు చేస్తున్నాడు. అమెరికా నుంచి ఆ దేశ మిత్రదేశమైన భారత్‌పై ప్రేలాపనలుఎవరి వత్తాసుతో చేసినవో అర్థంచేసుకోలేని పరిస్థితి లేదు. భారత్ ఈ విషయంలో ఎంతో అప్రమత్తమై ఉన్నా యుద్ధకాంక్షతో ఉన్న పాక్ వైపరీత్యాలను అడుగడుగునా గుర్తించి ఎదుర్కోవాల్సిందే. ఇప్పుడు భారత్ అదే ధోరణిలో ముందడుగు వేస్తోంది. అమెరికా భారత్‌తో ట్రేడ్ డీల్స్ కుదుర్చుకోవడానికి ఒత్తిడి చేసే క్రమంలో పాక్‌ను ప్రయోగిస్తోందనే అభిప్రాయం కలుగుతోంది. భారతదేశ విభజన క్రమంలో దాదాపు పదిలక్షల మంది ఊచకోతకు గురయ్యారు. ఆ తర్వాతైనా ఎవరికి వారు వారి దేశాలను అభివృద్ధి చేసుకోవడంలో నిమగ్నమవ్వాల్సి ఉండగా పాకిస్థాన్ భారత్‌పై కయ్యానికి కాలుదువ్వుతోంది. నిన్నమొన్నటి కాల్పుల విరమణతో బుద్ధి తెచ్చుకోవాల్సింది పోయి పాక్ మళ్లీ మునీర్‌ను ముందుకు తెస్తోంది.మరోపక్క బెనజీర్ భుట్టో తనయుడు బిలావల్‌భుట్టో కూడా భారత్‌పై రెచ్చిపోతున్నాడు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌తో సింధుజలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసింది. ఇప్పుడు సింధుజలాల గురించి పాక్ ఆర్మీ అధ్యక్షుడు ఆసిం మునీర్, బిలావల్ ఇద్దరూ కవ్వింపు మాటలు మాట్లాడుతున్నారు. సింధు నదిపై భారత్ ఆనకట్ట కడితే క్షిపణులతో పేల్చేస్తామని అమెరికాలోని ప్రవాస పాకిస్థానీయుల సభలో ఆసిమ్ మునీర్ అన్న మాటలివి. భారత్ అనేది తళతళమెరిసే మెర్సిడెస్, హైవేపై ఫెరారీలా పరుగెడ్తుంది. పాకిస్థాన్ ఇసుక రాళ్లతో నిండిన డకోటా ట్రక్కు. ఎవరు ఎవరిని ఢీకొంటే ఎంత నష్టమో అర్థం చేసుకోవడం మంచిదని మునీర్ హితోక్తి హెచ్చరికలు చేస్తున్నాడు. పాకిస్థాన్‌తో పెట్టుకుంటే భారత్‌కు నష్టమని పాక్ ఆర్మీచీఫ్ వ్యాఖ్య. మేం మునిగితే సగం ప్రపంచాన్ని తమతోనే తీసుకెళ్తామని అందుకు అణుప్రయోగంసిద్ధంగా ఉందని హెచ్చరికలు చేశాడు.పాక్ ఉనికికి ముప్పువాటిల్లు తోందంటే చూస్తూ ఊరుకోబోమని, సగం ప్రపంచాన్ని తమతో తీసుకెళ్తామని యుద్ధం తీసుకొస్తామన్న ఆరోపణలు చేశారు. మునీర్ చేసిన వ్యాఖ్యలన్నీ భారత్ లక్ష్యంగాచేసినవే. అమెరికాలో ఉండగా మరో దేశస్థుడెవరూ భారత్ మీద అణుబెదిరింపులు చేయరు,చేయలేరు. కానీ మునీర్ తనకు ట్రంప్ ఇస్తున్న ప్రాముఖ్యాన్ని బట్టి భారత్ మీద మరింత రెచ్చిపోయాడు.పాకిస్థాన్ వద్ద క్షిపణులకుకొదవేం లేదు. కాల్పుల విరమణ సందర్భంగా జరిగిన వ్యవహారంలో భారత్‌కు స్పష్టత లేనందున మునీర్ తన పాక్‌ను మోస్తూ యుద్ధకాంక్షను వ్యక్తం చేస్తున్నాడు. ఇదంతా విభజన తాలూకు ఆవేదన, ఇటీవల యుద్ధాల్లో తోకముడిచిన సందర్భంలో అక్కసు.తాజాగా యుద్ధ సమయంలోభారత్ తీసుకున్న కఠిన చర్యలు కారణంగా పాక్ రగిలిపోతోంది. దీనికితోడు పాక్‌కు అనవసర ప్రాధాన్యత కల్పించడంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చర్యలు కూడా అగ్నికి ఆజ్యం పోస్తున్నట్లుగా ఉంది. ఇకపోతే పాకిస్థాన్ మాజీ మంత్రి బిలావల్ భుట్టో సింధుజలాల ఒప్పందం ఇలాగే కొనసాగితే భారత్‌పై యుద్ధం తప్పమరో ప్రత్యామ్నాయం ఉండదని తేల్చి పారేశారు. కాల్పుల విరమణ జరిగి మూడు నెలలు అయిపోయింది. భారత్ కూడా సర్దుకుంటోందనే అంచనాతో పాక్ ప్రధాని కూడా యూటర్న్ తీసుకున్నట్లు మాట్లాడుతున్నారు.పరోక్షంగా కూడా ఆయనకు భారత్‌తో సంధి కలిసి రాదనే ఉద్దేశంతో ఉన్నారు. అయితే భారత ప్రధాని నరేంద్రమోడీ 'ఆపరేషన్ సిందూర్' కొనసాగుతూనే ఉందనిభారత్ సైన్యం అప్రమత్తంగానే ఉన్నందున ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోగలమన్న ఆలోచనతో ఉన్నారు. పాక్‌కు బుద్ధి చెప్పే ప్రయత్నంలో సింధు నదీ జలాల ఒప్పందం అమలును భారత్ ఆపేసింది. దాంతో పాక్‌లో నదీ జలాల కొరత ఏర్పడింది. పండే పంటలకు కూడా నీళ్లు అందని పరిస్థితి. ఈ నేపథ్యంలో బిలావల్ ప్రజల తరపున తానున్నానంటూ చెప్పుకునే ప్రయత్నంలో భారత్‌కు వార్నింగ్ ఇచ్చారు.పాక్‌లోని అన్ని ప్రావిన్స్‌ల ప్రజలు భారత్‌తో పోరాడేందుకు ముందుకు కదిలి భారత్‌ను ఓడిస్తారని, భారత్‌కు ఓటమి తప్పదన్న ధోరణిని వ్యక్తం చేశారు.సింధునదీ జలాల ఒప్పందం నిలుపుదలతో 250మిలియన్‌ల మంది పాకిస్థాన్ వాసులకుఆహార కొరతఏర్పడే ప్రమాదముందని ఆదేశ ఆర్థిక వేత్తల అంచనా. మళ్లీ అలాంటి పరిస్థితి ఏర్పడకుండా భారత్‌తో చెలిమికి ముందడుగు వేయాల్సిన పాకిస్థాన్ యుద్ధ జ్వాలలు రేకెత్తించే ప్రయత్నాల దిశగా కదులుతోంది. ఈ దశలో పాక్ దుశ్చేష్టలపైన, ట్రంప్ ఆగడాలపైన ఓ కన్నేసి ఉండాల్సిన సమయం ఆసన్నమైంది.

అభ్యుదయాన్ని సాధించాలి అంటే చరిత్రను పునరావృతం చేయడం కాదు. కొత్త చరిత్రను సృష్టించాలి.



మహాత్మా గాంధీ

మనం స్వీకరించే ఆనందం కన్నా మరొకరికి ఆనందం పంచడం వల్ల మనకు మరింత ఆనందం లభిస్తుంది.



షేక్స్పియర్


# ట్రంప్ టారిఫ్‌లు భారత్‌కు సమస్యే!

**ట్రంప్ రాజనీతిజ్ఞుడుగా కాకుండా రాజకీయ నాయకుడిగా ఈ రెండవ టర్మ్‌లో వ్యవహరిస్తుండటం అత్యంత దురదృష్టకరం. ప్రధాని మోడీని నిజమైన స్నేహితుడిగా అభివర్ణించి, ఆ దేశంలోని భారతీయుల సహకారాన్ని ఎన్నికలలో వాడుకోటానికి వేసిన ఎత్తుగడగా ఇప్పుడు అందరూ అంటున్నారు. అయినా ఏం లాభం! మన దేశ రాజకీయ నిపుణులు, వారి ఆలోచనలు కూడా పదును పెట్టి, వ్యూహ, ప్రతివ్యూహాలతో ఇలాంటి సమస్యలను పరిష్కరిస్తేనే భారత్ సాధించిన ఆర్థికాభివృద్ధి కుంటుపడకుండా ఉంటుంది. అమెరికా ఇప్పటికే యు.కె, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్, జపాన్, సౌత్‌కొరియా దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకున్నది. రష్యాతోపాటు అరబ్ దేశాలతో సామరస్య ఒప్పందాలు త్వరితగతిన ఏర్పరుచుకుంటేనే, చమురు సమస్యతోపాటు అమెరికన్ హెచ్చుటారిఫ్‌ల సమస్యను భారత్ అధిగమించగలదు. భారత్ ఈ విషయంలో వెనుకడుగు వేయదనే ప్రస్తుతం ఆశావాదంతో ఉండక తప్పదు.**



రావులపాటి సీతారాం రావు

అమెరికా 'టారిఫ్'ను ఆయుధంగా వాడి ఆర్థికంగా పోయిన ప్రాముఖ్యతను పునఃప్రతిష్ఠించుకోవాలని చూస్తున్నది. డొనాల్డ్ ట్రంప్ రాజకీయాల్లో ఉన్నా బిజినెస్ పరంగా ఆలోచించే నాయకుడు. అందుకనే దౌత్య వ్యవహారాల్లో ఏది ఆయన ప్రకటించినా రాజకీయ వాసన బదులు వాణిజ్య వాసనలు గుభాళిస్తుంటాయి. ఏ విధంగా ట్రంప్ తలపెట్టిన హెచ్చు టారిఫ్‌లు భారత్‌ను ప్రభావితం చేస్తాయని విశ్లేషించినప్పుడు ఆర్థిక నష్టాలు మెండుగానే ఉండే సూచనలు కనపడ్తున్నాయి. వాటిని అధిగమించడానికి భారత్ ప్రభుత్వం నడుం బిగించి కొన్ని చర్యలు తలపెట్టినట్లు ఉంది. ఆ హడావిడి ప్రభుత్వంలోని అధికారుల మాటలు, చేతల ద్వారా బహిర్గతమవుతున్నాయి. జులై 30 నాడు యు.ఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ఇండియా దేశ దిగుమతులపై 25 శాతం టారిఫ్‌తోపాటు పెనాల్టీలు వేస్తున్నట్లుగా ప్రకటించడం అందరికీ తెలిసిన విషయమే. ఈ ప్రకటనతో ముందు ముందు అమెరికాతో చేసుకోబోయే ద్వైపాక్షిక ఒడంబడికల ప్రభావం ఏరకమైన అనిశ్చిత వాతావరణం భారత్ ఆర్థిక స్థితిగతులపై ఉంటుందో అని ఆర్థిక నిపుణులు లెక్కలు వేస్తున్నారు. ప్రభుత్వమూ ఆ పనిలోనే మునిగి తేలుతున్నది. ఆక్వారంగంలో కూడా దిగుమతులపై దాదాపు 50 శాతం టారిఫ్ ఉంటుందని హెచ్చరించటం వల్ల తెలుగు రాష్ట్రాలు ప్రత్యేకంగా నిరాశకు లోనవుతున్నాయి. ఆ రంగంలో ఉన్నవారు ఎదుర్కోబోయే ఒడిదుడుకులలో తలపట్టుకొని, ప్రభుత్వాలు ఏవిధంగా తమకు సహాయపడగలవో అని సంబంధిత అధికారుల, పలుకుబడి ఉన్న ప్రభుత్వంలో ఉన్న నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. సమస్యకు పరిష్కారం ప్రధాన మంత్రి మోడీ చేతుల్లో ఉంది. అయితే ప్రపంచ దేశాల మధ్య నడిచే ఏ ఒప్పందం అయినా రాజకీయంగా ఎవరు ఏ ప్రకటనలు చేసినా,వాస్తవ పరిస్థితులు దేశాల మధ్య సంబంధాలు, హేతుబద్ధమైన నిర్ణయాలు తీసుకోవటంలో ప్రభావం చూపుతాయి. అందుకనే ఒక్కొక్కప్పుడు దేశ నాయకుల ప్రకటనలకు వాస్తవ ఒప్పందాలకు పొంతన కుదరదు. అనుకోనిరీతిలో బెదిరిస్తున్న దేశం స్థానంలో మరో దేశం రంగం మీద ప్రత్యక్షమయి, మేమున్నాం పర్వాలేదు అని భరోసా ఇవ్వటం కూడా కొత్తేమీ కాదు. అందుకనే కొంచెం దూరంగా ఉన్న రష్యా, భారత్ విషయంలో అమెరికా వ్యవహారం న్యాయబద్ధంగా లేదు. నేనున్నాను భారత్‌కు చేయూతనివ్వడానికి అనే సంకేతం ఇవ్వడం భారత్‌కు అనుకూలమైన పరిణామంగా భావించక తప్పదు. ప్రధాని మోడీకి నిర్ణయాలు తీసుకోవటంలో ఒక వెసులుబాటు కల్పించినట్లయింది. అమెరికా ఒక అడుగు వెనక్కు వేయడానికి అవకాశం దొరికినట్లయింది. దౌత్య సంబంధాలు ఎప్పుడూ ఒకే మాదిరి ఉండవు. కాలానుగుణంగా మార్పులు అనివార్యం. ట్రంప్ ప్రకటన, ఇండియా, రష్యాతో ఎనర్జీ మిలటరీ ఎక్విప్మెంట్



పరంగా పెట్టుకున్న సంబంధాల వల్ల ఈ టారిఫ్ విధానాలు మేము అవలంబించాల్సి వస్తున్నది అని చెప్పకనే చెప్పినట్లు అయింది. ఇంతకు మునుపు 'బ్రిక్స్ దేశాల మీద వేసిన పెనాల్టీలను దృష్టిలో పెట్టుకొని అంచనాలు వేస్తే భారత్ దాదాపు 35 శాతం టారిఫ్‌కు లోబడి ఉండాల్సి వస్తుంది. అమెరికాలో భారత్ నుంచి వస్తువులు దిగుమతులు చేసుకుంటున్నవారు ఈ టారిఫ్‌లు చెల్లించాల్సి వస్తుంది. అంటే ఇండియన్ ఇంపోర్టెడ్ గుడ్స్ ఎక్కువ ధరలు చెల్లించాల్సి వస్తుంది. భారత్‌కు ఈ పరిణామం రానున్న కాలంలో సమస్యగా మారుతుంది. దుస్తులు, విలువైన రాళ్లు, ఆటోపార్ట్స్, లెదర్ వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాల్లాంటివి దారుణంగా ఈ టారిఫ్ వల్ల నష్టపోతాయి. వియత్నాం, కాంబోడియా లాంటి దేశాలు, భారత్‌తో పోలిస్తే తక్కువ టారిఫ్ చెల్లింపుల వల్ల లాభపడ్తాయి. భారత్‌ను ఇరుకునపెట్టే ఈ ట్రేడ్ సమస్య నుంచి అనేక రకాల చర్యలు తీసుకుంటేనే అధిగమించగలదు. ట్రేడ్ డీల్స్‌లో ఒప్పందాలు దేశాల మధ్య కుదుర్చుకోవటానికి చాలా కాలం పడుతుంది! 2025 ఫిబ్రవరిలో నరేంద్రమోడీ, డొనాల్డ్ ట్రంప్ ఒక ప్రకటన చేశారు. వారు కుదుర్చుకోబోయే ట్రేడ్ ఒప్పందపు మొదటి భాగం కొద్ది రోజుల్లో పూర్తవుతుందని! ఇప్పటివరకు ఆ ఒప్పందం కుదిరిన సంగతి ఇరు దేశాలూ మాట్లాడటం లేదు. మీడియాలో వివరాలు కనపడటం లేదు. ఈ మధ్యనే భారత్ – బ్రిటన్‌ల మధ్య కుదిరిన కాంప్రహెన్సివ్ ఎకనామిక్, ట్రేడ్ ఒప్పందం దాదాపు మూడేళ్లచర్యల తర్వాతనే సాధ్యపడింది. ఇండియా ఈ హెచ్చు టారిఫ్‌లు చెల్లించాల్సిందేనా? ఏదో ఒక ఒప్పందంతో రెండు దేశాల మధ్య ఏర్పడిన ఈసమస్య తీరిపోతుందని, ట్రంప్ టారిఫ్‌లను వెనక్కి తీసుకుంటదని ఊహాగానాలు వినిపిస్తున్నా భారత్‌లోని అధికారులూ, ప్రభుత్వంలోని నాయకులూ మౌనంగా ఉండటమే ఈ సమస్యకు పరిష్కారం లేదని చెప్పకనే చెప్పినట్లు భావించక తప్పదు. ట్రంప్ మాత్రం టారిఫ్‌లు వెనక్కి తీసుకోవటం లేదని ఖండితంగా చెప్తున్నారు. అయితే 2025 సంవత్సరంలోని మొదటి భాగం ట్రేడ్ ఒప్పందం కుదిరినట్లేనని ఇరుదేశాలూ సంకేతాలు ఇస్తున్నా ఎంతవరకు సాధ్యం అవుతుందో చెప్పటం కష్టం. రష్యాను ట్రంప్ ఈ టారిఫ్ సమస్యతో ఇండియాకు ముడిపెట్టి అంతకు మునుపు రష్యా, అమెరికాల సానుకూల ఒప్పందాలను పక్కకు నెట్టేసి భారత్‌కు దౌత్య పరంగా ఇబ్బందిని కలిగించడానికి ప్రయత్నిస్తున్నది నూటికి నూరుపాళ్లు నిజం. ట్రంప్ రాజనీతిజ్ఞుడుగా కాకుండా రాజకీయ నాయకుడిగా ఈ రెండవ టర్మ్‌లో వ్యవహరిస్తుండటం అత్యంత దురదృష్టకరం. ప్రధాని మోడీని నిజమైన స్నేహితుడిగా అభివర్ణించి, ఆ దేశంలోని భారతీయుల సహకారాన్ని ఎన్నికలలో వాడుకోటానికి వేసిన ఎత్తుగడగా ఇప్పుడు అందరూ అంటున్నారు. అయినా ఏంలాభం! మన దేశ రాజకీయ నిపుణులు,వారి ఆలోచనలు కూడా పదును పెట్టి, వ్యూహ, ప్రతివ్యూహాలతో ఇలాంటి సమస్యలను పరిష్కరిస్తేనే భారత్ సాధించిన ఆర్థికాభివృద్ధి కుంటుపడకుండా ఉంటుంది. అమెరికా ఇప్పటికే యు.కె, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్, జపాన్, సౌత్‌కొరియా దేశాలతో ఒప్పం దాలు కుదుర్చుకున్నది. రష్యాతోపాటు అరబ్ దేశాలతో సామరస్య ఒప్పందాలు త్వరితగతిన ఏర్పరుచుకుంటేనే, చమురు సమస్యతోపాటు అమెరికన్ హెచ్చుటారిఫ్‌ల సమ స్యను భారత్ అధిగమించగలదు. భారత్ ఈ విషయంలో వెనుకడుగు వేయదనే ప్రస్తుతం ఆశావాదంతో ఉండక తప్పదు. •

# ప్రమాదం అంచున ప్రజాస్వామ్యం!

ఫిరోజ్ ఖాన్

ఫాసిజం అనేది ఒక్క రాత్రిలో రాదు. మెల్లమెల్లగా దేశంలోకి చొచ్చుకు వస్తుంది. వ్యవస్థలను క్రమంగా బలహీనపరుస్తుంది. ఆ తర్వాత ప్రజాస్వామ్యాన్ని పూర్తిగాసమాధి చేస్తుంది.జర్మనీలో నాజీ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చాలా మంది చరిత్రకారులు,రచయితలు చేసిన వ్యాఖ్యలివి. ప్రస్తుతం భారతదేశం అటువైపే ప్రయాణిస్తున్నదా? అనే తీవ్రమైన ఆందోళన ప్రజాస్వామ్యవాదులను కలచివేస్తున్నది. ఎన్నికల నిర్వహణలో ఎలక్షన్ కమిషన్ వ్యవహరిస్తున్న తీరును ఇటీవల రాహుల్ గాంధీ బయటపెట్టాక ఈ ఆందోళన మరింత పెరిగింది. ఇండియాలో కూడా అలాంటి సిద్ధాంతాలను అనుసరిస్తున్నారా అనే అనుమానం వ్యక్తమవుతున్నది.ఈ అనుమానం వాస్తవరూపం దాల్చే దారిలో అడుగులు పడక ముందే ప్రజలు, ముఖ్యంగా యువత మేల్కొనాల్సిన అవసరముంది. లేకుంటే ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడి, ప్రజల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. దేశంలో ప్రస్తుతం జరుగుతున్న కొన్ని పరిణామాలు ఆనాటి జర్మనీలో నాజీల పాలనా లక్షణాలను గుర్తుకు తెస్తున్నాయని విమర్శకులు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాజీ పాలనలో హిట్లర్ ఒక్కడినే దేశరక్షకుడిగా చిత్రీకరించారు.అప్పుడు జర్మనీలో జాతీయతను ఒక ఆయుధంగా మలిచి ప్రశ్నించే, విమర్శించే వారిని దేశద్రోహులుగా ముద్రవేసేవారు. ఇప్పుడు ఇండియాలోనూ భారత్ మాతాకీ జై వంటి నినాదాలను జాతీయతకు, తమ రాజకీయ ఎజెండాకు ఒక సాధనంగా మలుచుకుంటున్నారు. భారత్‌లో విపక్ష పార్టీల నేతలు, వారి కుటుంబ సభ్యులపై ఈడీ, సిబిఐ, ఐటీ వంటి ప్రభుత్వ సంస్థల ద్వారా వారిని బలహీనపర్చే కార్యక్రమం కొనసాగుతున్నది. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే నేతలు, మేధావులు, సామాజిక కార్యకర్తలపై దేశద్రోహం ముద్రవేసి అనేకసంవత్సరాలుగా జైళ్లలో ఉంచుతున్నారు. సీఏఏ, ఎన్ఆర్సీ వంటి చట్టాలు ఇందులో భాగమే అనే అభిప్రాయాలున్నాయి. గోరక్షకుల దాడులు, మతమార్పిడి ఆరోపణలతో దాడులు, మణిపూర్‌లో జాతి హింస వంటివి ఈ వివక్షను స్పష్టంగా సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాల్సిన ఎలక్షన్ కమిషన్‌పై వస్తున్న తీవ్రమైన ఆరోపణలు ఇందుకు నిదర్శనం. అయితే ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసేలాఈసీ సరైన జవాబు ఇవ్వకపోవడం ఈ అనుమానాలను మరింత బలోపేతం చేస్తున్నది. కొన్నేళ్లుగా వెలువడుతున్న తీర్పులను చూస్తే న్యాయవ్యవస్థపైనా ఒత్తిడి ఉన్నట్లు స్పష్టమవుతున్నది. అంతేకాకుండా గతంలో బిజెపి ప్రతినిధిగా పని చేసిన ఒక నాయకురాలిని బాంబే హై కోర్టు జడ్జిగా ప్రతిపాదించడం కూడా ఇందులో భాగమేననే చర్చ జరుగుతున్నది. ఎలాంటి నేరం చేయకున్నా దేశంలోని అనేకమంది కవులు, రచయితలు, ప్రొఫెసర్లు, న్యాయవాదులు జైళ్లలో మగ్గుతున్నారు. కానీ బహిరంగంగా మారణహోమానికి పిలుపునిచ్చే వారికి మాత్రం బెయిల్ దొరుకుతున్నది అని అరుంధతి రాయ్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. విమర్శనాత్మక ఆలోచనలను అణచివేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. విమర్శలు చేసినందుకు జేఎన్‌యూ వంటి వర్సిటీల్లో విద్యార్థులు, ప్రొఫెసర్లు దాడులకు గురైన సందర్భాలు ఉన్నాయి. ఇదీ జర్మనీలో నాజీల విధానాన్ని గుర్తుకు తెస్తున్నాయన్నారు. జోసెఫ్ గోబెల్స్ నాయకత్వంలోని ప్రచార మంత్రిత్వ శాఖ జర్మనీలో మీడియాను పూర్తిగా నియంత్రించింది. ఇప్పుడు భారతదేశంలో మీడియా స్వేచ్ఛ క్రమంగా క్షీణిస్తున్నదని రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ వంటి సంస్థలు గుర్తించాయి. 2025 వరల్డ్ ఫ్రీడమ్ ఇండెక్స్ ప్రకారం 180దేశాల్లో మీడియా స్వేచ్ఛలో ఇండియా 151వ స్థానంలో ఉన్నది. అంతేకాకుండా ప్రతిసంవత్సరం వివిధ కారణాలతో వందలాది మంది జర్నలిస్టులను అరెస్ట్‌చేస్తున్నారు. జర్నలిస్టుల హత్యలు సైతం జరుగుతున్నాయి. నాజీల పాలనలో మీడియా అంతా ప్రభుత్వ అనుకూల వార్తలను మాత్రమే ప్రసారం చేసేది. భారత్‌లోనూ ప్రస్తుతం మీడియా ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు చోటివ్వకుండా ప్రభుత్వ భజననే చేస్తున్నది. భారతదేశ ప్రధాన ప్రతిపక్షనేత లేవనెత్తిన సందేహాలను దేశవ్యాప్తంగా అనేక పత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియా కవర్ చేయకపోవడం, అప్రధాన వార్తగా ప్రచురించడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. ఇంటర్నెట్ షట్‌డౌన్‌లు, సోషల్ మీడియా కంటెంట్‌ను బ్లాక్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం దేశపాలకులు అనుసరిస్తున్న విధానాలు ప్రజల్లో ఒకరకమైన అనుమానం, భయాన్ని సృష్టిస్తున్నాయి. చరిత్ర చెప్పిన పాఠాలనుంచి ప్రజలు ఇప్పటికైనా నేర్చుకోవాలి. ప్రజాస్వామ్య పరిరక్షణకు ముందుకు కదలాలి.ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం ప్రతిపౌరుడీ బాధ్యత. •

# ప్రజావాక్కు



## నిజాయితీకి తూట్లు..

ఆంధ్రప్రదేశ్ ఇంటర్ విద్యావ్యవస్థలో రెగ్యులర్, ఎం.టి.ఎస్, పార్ట్ టైం, కాంట్రాక్ట్, గెస్ట్ అని ఐదు రకాల నియామకాలతో ప్రభుత్వం ద్వారా తరగతులు నడుస్తున్నాయి. అందరు చేసేది పని ఒకటే.కాని వేతనాల వ్యత్యాసం కొండకు కొమ్మకు ఉన్నంత ఉంటుంది. వీరిలోనే అన్ని రకాలఉన్నత విద్యావంతులున్నప్పటికీ గౌరవ మర్యాదల్లో కూడా చాలా వ్యత్యాసముంటుంది. ఏదో ఒక రూపంలో పని చేయించుకొని పబ్బంగడుపుకొనే ధోరణే తప్ప మానవతా దృక్పథంతో ఆలోచించేవారు లేరు.అంతే కాదు గెస్ట్ లెక్చరర్ల వంటికొన్ని నియామకాలు,అనుభవానికి, ఉన్నత విద్యలకు, అవకాశమివ్వాలని ఉన్నతాధికారుల గైడెన్స్ ఉన్నప్పటికీ,ప్రజాప్రతినిధులు సిఫారసు చేసినప్పటికీ లక్ష్య పెట్టక అక్కడి అధికారులు లంచాలు, బంధుప్రీతితో తన జాబులో పనిలా తమకనుకూలురను నియమించుకొని నిజాయితీకి తూట్లు పొడిచారు.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

## వైవిధ్యమే దేశ బలం

భారత దేశ వైవిధ్యం గురించి మనం పుస్తకాలలో భారత దేశ వైవిధ్యమే భారత దేశ బలం అని చదివాము. కానీ ఇప్పుడు ఆ వైవిధ్యత స్థానాన్ని ఆధిపత్య భావనలు ఆక్రమించాయి.అయితే ఆవైవిధ్యత కేవలం మనుషుల మధ్యనే కాదు జీవరాశుల మధ్య కూడా ఉంది. తెలంగాణలో కూడా దక్కని ఉర్దూ భాషా ఈ ప్రాంత సంస్కృతిలోను సాంప్రదాయంలోను కలిసి ఈ ప్రాంతానికి వైవిధ్యం అందింది. కానీ ఈ దేశ పాలకులు బీహార్‌లో చేస్తున్నదేమిటి సర్ పేరుతో దేశ పౌరులకు ఓటు లేకుండా చేస్తున్నారు.

- భారత అవినాష్, జనగామ

## బలి పశువులను చేస్తున్నారు

ఎలక్షన్ కమిషన్ పై రాహుల్ గాంధీ పేల్చిన బాంబు చిన్నదేమి కాదు. ఓట్లు చోరీ జరిగిందని నిరూపించడానికి ఆయన విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈనాటికి కూడా ఇంకా పాత పద్ధతిలోనే ఓటింగ్ జరుపుతున్నారు. రాజకీయపార్టీలు రాజకీయ నాయకులు వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ ప్రయోజనాల కోసం, ఉన్నత అధికారులను,ఉద్యోగులను బలి పశువులుగా చేస్తూ ఉంటారు.

- వీరగంట భాస్కర్ రావు,బొబ్బిలి

## మాతృభాషలో విద్యకు ప్రాధాన్యమివ్వాలి

భారత విద్యావ్యవస్థలో రోటు లెర్నింగ్ పద్ధతి ఇంకా ప్రబలంగా ఉంది. విద్యార్థులు పాఠ్యాంశాలను కంఠస్థం చేయడంలోనే పరిమితం అవ్వడంతో, వారి ఆలోచన శక్తి, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు పరిమితమవుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు సృజనాత్మకత, లేటరల్ థింకింగ్, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి అత్యవసరం. విద్య పరీక్షల మార్కులకు మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థుల మేధో వికాసానికి దోహదపడేలా ఉండాలి. ప్రపంచంలోని ఉత్తమ విద్యా విధానాలు వ్యక్తిత్వ వికాసం, స్వతంత్ర ఆలోచన, సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. భారత విద్యలో కూడా ఇలాంటి మార్పులు అవసరం. పుస్తకాలతో పాటు ప్రాక్టికల్ అనుభవం ఇవ్వడం ద్వారా నేర్చుకున్న విషయాలను జీవితంలో అన్వయించగలిగే సామర్థ్యంపెరుగుతుంది.మాతృభాషలో విద్యకుప్రాధాన్యమివ్వడం భావనాత్మక స్పష్టతకుదోహదం చేస్తుంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## అన్నిటికి అమెరికా పై ఆధారమేనా?

మన దేశంలో విద్య నుండి ఉద్యోగం వ్యాపారం అన్నీ రంగాలు అమెరికా పై ఆధారపడుతున్నాయి. మన దేశంలో చదివి విదేశంలో ఉద్యోగం. మన దేశంలో గ్రాడ్యుయేట్ అమెరికాలో ఉన్నత విద్య. అమెరికాలో వరుడితోనే వివాహం. ఇలా ప్రతిదీ అమెరికాపై ఆధార పడుతున్నాం. వ్యాపార ఎగుమతులు దిగుమతులకు కూడా ఆ దేశంపైనే విపరీతంగా ఆధార పడిన మనం ఇప్పుడు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అనే పరిస్థితిలోఉన్నాం.కావునా ఇకనైనా అమెరికా పై అతిగా ఆధార పడవద్దు. ప్రపంచంలో అనేక దేశాలున్నాయి అని గ్రహించాలి. అగ్రరాజ్యం అహంకారం తొలగించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## మూగ జీవులపై ప్రేమ

మూగ జీవులను రక్షించండి అంటూ గోలపెడుతున్న ఈ మానవతావాదులు, ఈ జంతు ప్రేమికులకు ఆ వీధి కుక్కల స్వైర్య విహారం వల్ల ఎంత మంది పసిపిల్లల ప్రాణాలకు హానికరం వస్తోందో, ఎంతమంది రేబిస్ వాత పడి బాధ పడుతున్నారో కనబడుట లేదా. ఇటువంటి సమయంలో సుప్రీం కోర్ట్ వారి వాత కొంతవరకూ ఎంతో సమంజసం. జంతు జాలంపై మక్కువ చూపేవారిని ఒక డాగ్స్ క్లబ్‌గా ఏర్పడి చక్కగా చూసుకోమంటే ఒక్కడు మళ్ళీ కనపడడు.

- గర్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆర్థిక క్రమశిక్షణతోనే కుటుంబాల్లో ఆనందాలు!

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

ధనం మూలం ఇదం జగత్ ప్రపంచంధనంతోనే నడుస్తుంది. డబ్బు ఎవరికీ చేదుకాదు. ధనమేరా అన్నిటికీ మూలం. ధనం విలువ తెలుసుకొనుట మానవ ధర్మం. డిజిటల్ యుగంలో ఆర్థిక వనరులే అన్నింటినీ శాసిస్తున్నాయి. నేటి మానవ బంధాలన్నీ వాణిజ్య బంధాలుగా మారాయి. డబ్బు సంపాదించడం ఒక ఎత్తు, సంపాదించిన డబ్బును వినియోగించడం మరోఎత్తు. ఎంత సంపాదించామన్నదాని కన్న ఎంత ఆదా చేస్తున్నామన్నది ముఖ్యమని మన జీవిత అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. ఆర్థిక క్రమశిక్షణ కొరవడిన కుటుంబాలు బజారున పడడం చూస్తున్నాం. ఆదాయాన్ని క్రమ ప్రణాళికతో ఖర్చుచేయడం వల్ల ఆ వ్యక్తితో పాటు కుటుంబం కూడా సుఖసంతోషాలతో, ధైర్యంగా జీవనయానం కొనసాగిస్తారు. అనాలోచితంగా, విచ్చలవిడిగా ఖర్చు చేసిన వారు ఎంత సంపాదించినా ప్రయోజనం శూన్యమే. నేటి ఆదాయం రేపటికి పునాది కావాలి. ఆర్థిక క్రమశిక్షణ చిన్నతనం నుంచే అలవాటు కావాలి. ఉన్నత విద్యావంతుల్లో కూడా ఆర్థిక నిరక్షరాస్యత కనిపిస్తున్నది. ఆర్థిక అవగాహన లేమితో కుటుంబాలు అశాంతి నెలవులుగా మారుతున్నాయి. నేటి పిల్లలు, యువతలో ఆర్థిక నిరక్షరాస్యత రాజ్యమేలుతున్నది. ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదని, ఆదాయంలో ఎంత పొదుపు చేశామన్నదే ప్రధానమని మరిచిన ఏఐ ప్రపంచంలో మనం ఉన్నాం. నేటి పిల్లల నుంచి కురువృద్ధుల వరకు అందరికీ ఆర్థిక అక్షరాస్యత కల్పించటానికి ప్రతి ఏటా 14 ఆగస్టున 'జాతీయ ఆర్థిక అవగాహన దినం' లేదా నేషనల్ ఫైనాన్సియల్ అవేర్నెస్ డే' పాటించడం జరుగుతోంది. మన విద్యా వ్యవస్థలో కూడా ఆర్థిక అక్షరాస్యతను బోధించడం లేదు. చిన్న పిల్లలకు పాకెట్ మనీ ఇచ్చినప్పుడు వారు గల్ల గురిగిలో వేసి దాచుకోవడం మనకు తెలుసు. అదే అలవాటు క్రమంగా ఆర్థిక క్రమశిక్షణకు పునాదిగా మారుతుంది. చిన్నతనంలోనే విచ్చలవిడిగా ఖర్చు చేయడం అలవాటు అయితే రేపటి వారి భవిత అంధకారంలోకి జారిపోవడం ఖాయమని తెలుసుకోవాలి. పిల్లాడి స్థాయిలో అలవాటు అయిన ఆర్థిక క్రమశిక్షణ రేపటి కుటుంబ శాంతికి పునాదిగా మారుతుంది. జాతీయ ఆర్థిక అవగాహన దినం వేదికగా వేతనం పొందడం, పొదుపు చేయడం, ఆర్థిక ప్రణాళికలు వేయడం, కనీస ఖర్చులు చేయడం, తప్పని పరిస్థితుల్లో అప్పు చేయడం, ఆస్తులను పెట్టుకోవడం లేదా కాపాడుకోవడం లాంటి అంశాలను అవగాహన కలిగించాలి. మన నెలసరి ఆదాయంలో కొంత కుటుంబ ఖర్చులకు, కొంత పిల్లల చదువులకు, కొంత అత్యవసర సామాజిక ఖర్చులకు వెచ్చించిన పిదప తప్పనిసరిగా కొంత డబ్బును పొదుపు లేదా ఆదా చేయడం అలవాటుగా మారాలి. నేడు పొదుపు చేసినధనం రేపటి ఊహించని అత్యవసర సమయాల్లో మనల్ని ఆదుకుంటుంది. పొదుపు చేసిన డబ్బును సరైన పద్ధతిలో పెట్టుబడి పెడుతూ, మన ఆస్తిని పెంచుకోవచ్చు. ఉద్యోగ నిర్వహణలో నైపుణ్యాలున్నట్లే, మన ఆదాయాన్ని సరైన పద్ధతిలో ఖర్చు చేసే ఆర్థిక నైపుణ్యాలను కూడా నేర్చుకోవాలి. చిరిగిన బట్టలు వేసుకోవడం, తెగిన చెప్పును తిరిగి తిరిగి



వాడడం, కనీస అవసరాలకు ఖర్చు చేయకపోవడం, తింటే ఖర్చు అవుతుందని కాలే కడుపుతో పడుకోవడం లాంటివని పిసినారి గుణాలుగా భావిస్తాం. విలాసాలను కూడా కనీస అవసరాలు అనుకుంటూ, గోరుతో పోయే దానిని గొడ్డలి దాకా తెచ్చుకున్నట్లు, తక్కువ ఖర్చుతో జరిగే పనికి అనేక రెట్లు అధికంగా ధనాన్ని నీటి వలె ఖర్చు చేయడం వల్ల భవిష్యత్తు చిక్కుల్లో పడుతుంది. రుణ విష వలయంలోకి నెట్టి వేస్తుంది. డబ్బు ఉన్నపుడు ఎగిరి పడడం, లేనప్పుడు కుంగి పోవడం ధీరత్వం కాదు. అప్పులు చేయడం, ఆర్థిక చిక్కులతో ఆత్మహత్య చేసుకోవడం వీరత్వం కాదు. ప్రాధాన్యాలను మరిచి విచక్షణారహితంగా ఖర్చు చేయవద్దు.కనీస అవసరాలకు, విలాసాలకు మధ్య వ్యత్యాసం తెలుసుకోవాలి. మన పిల్లలకు పాఠశాల స్థాయి నుంచి కంప్యూటర్ లిటరసీ నేర్పినట్లే, ఆ చిన్నారులకు ఫైనాన్సియల్ లిటరసీ కూడా నేర్పాలి. ఆకర్షణీయ వేతనం అందించిన విద్యకు సరి సమానంగా ఆదాయాన్ని ఖర్చు చేసే ఆర్థిక అక్షరాస్యత కూడా అవసరమని తెలుసుకోవాలి. చాప ఉన్నంత వరకే కాళ్లు చాపుకున్నట్లు, ఆదాయ పరిమితులను గమనించి ఖర్చులను కుదించుకోవాలి. అనారోగ్యాలు, ప్రమాదాలు చెప్పి రావు కాబట్టి రేపటి అత్యవసరాలను నేటి పొదుపు ఆదుకునే విధంగా ప్రణాళికలు వేసుకోవాలి. దీపం ఉన్నప్పుడే ఇళ్లు చక్క బెట్టుకున్నట్లు, డబ్బు ఉన్నప్పుడే ఆదా చేయడం నేర్చుకోవాలి. మన నెలసరి ఆదాయంలో కొంత మొత్తం పొదుపు చేయడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలుసుకోవాలి. ఆదా చేసిన వ్యక్తుల్లో ధైర్యం, మనో శాంతి, భయం తొలగడం, ప్రతికూల సమయాలను ఎదుర్కోగలగడమనే ధీమా, కుటుంబ సభ్యుల భద్రత, ఆనంద ఆరోగ్యకర వాతావరణం, పిల్లలకు ఆర్థిక క్రమశిక్షణ అలవడడం, ఆస్తులను పెంచడం, పిల్లలకు ఉన్నత చదువులను అందించగలగడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. ప్రేమ పేరుతో గాని లేదా ఫాల్స్ ప్రిస్టేజ్ కోసం అంటూ పిల్లలు లేదా యువత అడిగినంతనే అధిక మొత్తంలో డబ్బును అందించడం వల్ల ఆ చిన్నారులకు లేదా యువతకు విచ్చలవిడిగా ఖర్చు చేయడం దురలవాటుగా మారుతుంది. నేడు చేసిన పొదుపు రేపటికి భరోసాను అందిస్తుంది. కుటుంబ అవసరాలు, పిల్లల విద్యకు తగిన ఖర్చులకు వెనకాడకుండా కొంత సొమ్మును విధిగా పొదుపు చేయాలి. ఉద్యోగంలో చేరిన రోజే పదవి విరమణ తేదీ ఖరారు అవుతుంది కాబట్టి తొలినాళ్ల నుంచే పొదుపుమార్గం ఎంచుకోవాలి. ఆర్థిక క్రమశిక్షణతో వృత్తిలో ఎదుగుదల, సాఫీగా వైవాహిక జీవితం కొనసాగడం, సొంత ఇల్లు కల సాకారం కావడం, పిల్లలకు ఉన్నత విద్య అందించడం, ఊహించని ఖర్చులను తట్టుకోవడం, వాహనాలను కలిగి ఉండడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. తెలియక పోవడం తప్పుకాదు, తెలిసి పొదుపు చేయకపోవడం తప్పు అని గమనించాలి. ఆర్థిక క్రమశిక్షణ కొరవడిన కుటుంబాల్లో గొడవలు, అప్పుల బాధలు, అశాంతి, భవిష్యత్తు పట్ల అనిశ్చితి,మానసిక ఒత్తిడితో అనారోగ్యాలు, కుటుంబ పోషణలో ఇబ్బందులు, పిల్లల పెంపకంలో అవాంతరాలు లాంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురవుతాయి. నాడు నగదుతో మాత్రమే జరిగిన క్రయవిక్రయాలు నేటి యువత చేతుల్లో క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు, ఆన్‌లైన్ చెల్లింపులు, ఈ వాణిజ్యాలు లాంటి సౌకర్యాలు కొన్ని సందర్భాల్లో ప్రమాదకర పరిస్థితులకు దారి తీయడం చూస్తున్నాం. నేటి యువత ఆర్థిక అక్షరాస్యత ప్రాధాన్యాన్ని తెలుసుకొని, పొదుపుకు ప్రాధాన్యమిస్తూ, ఖర్చులకు పరిమితులను ఏర్పరచుకొని ముందుకు సాగితే వారి భవిష్యత్తు సాఫీగా, ఆనందంగా కొనసాగుతుంది.. •









# కుండపోత

గుంటూరు తూర్పు, ఆగస్టు 13 (ప్రభాతవార్త) : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గుంటూరు నగరంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపైకి వరద నీరు రావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో ఇళ్ళలోకి నీళ్ళు చేరాయి. లాం వద్ద కొండవీటి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో గుంటూరు తాడికొండ మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎడతెరిపి లేకుండా వాన కురవడంతో నగరం తడిసి ముద్దయింది. గుంటూరు నగరంలో పలు ప్రాంతాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. డొంకరోడ్డు, కంకరగుంట అండర్ పాస్ వద్ద వర్షం నీరు చేరి వాహనాల రాకపోలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. శంకర్ విలాస్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం వాహనాల మళ్ళింపులతో వాహనదారులు పల సమస్యలు ఎదుర్కొన్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గుంటూరులోని పలు కాలనీల్లోకి వర్షం నీరు చేరింది. స్థానికులు రాకపోలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. పట్టణంలోని ఆంధ్ర క్రైస్తవ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మార్గంలో డ్రైనేజీ మురుగు నీరు భారీగా రహదారిపైకి చేరింది. దీంతో ఆ మార్గంలో వెళ్ళే వారు ఇబ్బంది పడ్డారు. భారీగా కురిసిన వర్షాలకు కలెక్టర్ బంగాళా రోడ్డు, కలెక్టర్ ఆఫీస్‌రోడ్డు, చుట్టుగుంట, కంకరగుంట గేటు, 3వంతెనల దగ్గర, బొంగరాల బీడు, సంజీవ్‌నగర్, ఆనందపేట, సంగడిగుంట, మార్కెట్ సెంటర్, పాత గుంటూరు శ్రీవారు లోతట్టు ప్రాంతాల్లో ఇళ్ళలోకి షాపుల్లోకి వర్షపు నీరు చేరింది. చాలా ప్రాంతాల్లో షాపింగ్ కాంప్లెక్స్ అండర్ గ్రౌండ్‌లో నీరు చూడటంతో వందలాది వాహనాలు మునిగిపోయాయి. మిర్చి యార్డ్ ప్రాంతంలో ప్రధాన రహదారులు జలయమయం అవటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. లోతట్టు ప్రాంతమైన నల్లచెరువు ప్రాంతం మొత్తం ఇళ్ళలోకి వర్షపు నీరు చేరడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆర్టీసి బస్టాండ్‌లోకి వర్షపు నీరు భారీగా చేరడంతో ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. గుంటూరు జిల్లాలో రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా విజయవాడ గుంటూరు హైవేపై కాజా టోల్‌గేట్ వద్ద తీవ్ర అంతరాయం ఏర్పడింది. టోల్‌గేట్ ప్రాంతంలో భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. రోడ్డుపై మోకాళ్లలోతు నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. దీంతో కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

**భారీ వర్షాలతో ఉమ్మడి గుంటూరు జిల్లా కకావికలం-నీటమునిగిన రహదారులు**
**-ప్రజానీకం తీవ్ర ఇక్కట్లు -భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం**
**-చాలా ప్రాంతాల్లో షాపింగ్ కాంప్లెక్స్ అండర్ గ్రౌండ్‌లో నీర చూడటంతో మునిగిన వందలాది వాహనాలు**
**-శంకర్ విలాస్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం వాహనాల మళ్లింపుతో తీవ్ర సమస్యలు నదారులు**









## ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు: మేయర్

గుంటూరు తూర్పు, ఆగస్టు 13 (ప్రభాతవార్త) : అకాల వర్షాలకు ప్రజలకు ఏ విధమైన సమస్యలు రాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. బుధవారం



నగరపాలక సంస కౌన్సిల్ సమావేశ మందిరంలో నగర కమీషనర్ పులి శ్రీనివాసులుతో కలిస వివిధ డివిజన్ల కార్పోరేటర్లు, జిఎంసి విభాగాధిపతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో కురుస్తున్న భారీ వర్షాల వలన ప్రజలు ఇబ ్బందులు పడకుండా వార్డ్ల వారీగా అధికారులను సమన్వయం చేసుకోవాలని కార్పోరేటర్లకు తెలిపారు. ప్రధానంగా శివారు ప్రాంతాల్లో నీరు అధికంగా నిలిచే ప్రాంతాల్లో నీటిని తొలగించడం చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం శంకర్ విలాస్ వంతెన రాకపోకలు నిలిచినందున ప్రధాన ప్రత్యామ్నాయ మార్గమైన కంకర ఆర్యూబి దగ్గర నీరు నిలవకుండా అదనపు మోటార్లను, సిబ్బందికి కేటాయించాలన్నారు. హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాల్లో భాగంగా గురువారం జాతీయ జెండా ప్రదర్శన విజయ వంతంకు కార్పోరేటర్లు కూడా బాధ్యత తీసుకోవాలన్నారు. డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, అదనపు కమీషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమీషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాసరావు, టి.వెంకటకృష్ణయ్య, బి.శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, ఇన్‌చార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, మేనేజర్ బాలాజీబాష తదితరులు పాల్గొన్నారు.

## ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

గుంటూరు తూర్పు, ఆగస్టు 13 (ప్రభాతవార్త) : భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కావాలన్నా వెంటనే అందించండి, గడ్డిపాడు చెరువు నీరు ఇళ్ళలోకి చేరకుండా అగతవరప్పాడు కాలువలోకి వెంటనే మళ్ళించండి అంటూ అధికారులకు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ మొహమ్మద్ నసీర్ ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా తూర్పు నియోజకవర్గంలో నీట మునిగిన లోతట్టు ప్రాంతాలను ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. గడ్డిపాడు ప్రాంతాలో రోడ్లపై నీళ్ళు నిలిచి ఉండటంతో అక్కడ స్థానికులతో మాట్లాడారు. ఇళ్ళలోకి నీళ్ళు చేరాయా? నిత్యావసర సరుకులు వంటి అత్యవసరమైనవి ఉన్నాయా? వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే అధికారులను సంప్రదించాలని చెప్పారు. గడ్డిపాడు చెరువు కారణంగా ఎన్నో ఏళ్ళుగా స్థానిక ప్రజలు ఇబ ందులుపడుతున్నారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. చెరువు నీటిని అగతవరప్పాడు కాలువలోకి మళ్ళిస్తామని చెప్పారు. విద్యుత్ స్థంభాల విషయంలో అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. గత ఐదేళ్ళ కాలంలో తూర్పు నియోజకవర్గంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కనీసం రోడ్లు కూడా లేని దుస్థితి నెలకొందని చెప్పారు. వర్షాకాలంలో ఇంటిలో నుంచి బయటకు వచ్చే పరిస్థితి కూడా ఉండేది కాదని, నిత్యావసరాలకు సమస్యలు ఎదుర్కొనే వారిని విమర్శించారు. తాము ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపబోతున్నామని వెల్లడించారు. అనంతరం నగరంలోని బాలాజీ నగర్, ఇతర ప్రాంతాల్లోనూ ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు.



**-గడ్డిపాడు చెరువు నీటిని అగతవరప్పాడు కాలువకు మళ్ళించండి**
**-ప్రజలకు అందుబాటులో అధికారులు**
**---లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన తూర్పు ఎమ్మెల్యే నసీర్**

## వాగు ప్రవాహం కారణంగా రాకపోకలు నిషేధం



అమరావతి, ఆగస్టు 13 ప్రభాతవార్త : అమరావతి మండల ప్రజలకు పోలీస్‌శాఖ విజ్ఞప్తి చేశారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో పెద్ద మద్దూర్ – కొండవీటి వాగు ప్రవాహం ఎక్కువగా ఉండటం వలన రాకపోకలను నిషేధించడం జరిగిందన్నారు. అలాగే నరుకులపాడు దగ్గర గుంటూరు – అమరావతి మెయిన్ రోడ్డు పై నీటి ప్రవాహం ఉన్నందున రాకపోకలకు అంతరాయం కలుగుతుందన్నారు. కావున ప్రజలు అందరూ గమనించి బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## వైభవంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు

సత్తెనపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త : అంగరంగ వైభవంగా సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలను బుధవారం నిర్వహించారు. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయాల్లో, చర్చిలలో, ప్రార్ధనా మందిరాలలో ప్రత్యేక పూజలు, ప్రార్ధనలను నిర్వహించారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కాటూరి హాస్పటల్, కోటయ్య సైదయ్య హాస్పటల్ ఆధ్వర్యంలో పంచిపెట్టారు. రక్తదాన శిబిరం, వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించారు. పలు ప్రాంతాల్లో పేద మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంచారు. అలాగే అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కాకతీయ కళ్యాణ మండపంలో సుగాలి కాలనీవాసులు రక్తదానం చేశారు. కన్నా నాగరాజు ఆధ్వర్యంలో జ్యోతి ఫౌండేషన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది. అదే విధంగా పలువురు టిడిపి




మెగా మెడికల్ క్యాంప్‌ను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. పట్టణంలోని వెంకటేశ్వర గ్రాండ్ నందు భారీ కేక్‌ను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కట్ చేసి మిఠాయిలను



నాయకులు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను కలిసి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.





## 2028 నాటికి బసవతారకం నిర్మాణం పూర్తి చేస్తాం

తుళ్ళూరు, ఆగష్టు 13, ప్రభాతవార్త : 2028 నాటికి అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేస్తామని సినీ నటుడు, ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారు. తుళ్ళూరులో ఇండో అమెరికన్ బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం బాలకృష్ణ మీడియాతో మాట్లాడారు. ఫిబ్రవరి 14, 2019లో ఓసారి భూమిపూజ చేయడం జరిగిందని, గత ప్రభుత్వం అమరావతి ప్రాంతాన్ని నిర్లక్ష్యంగా వదిలివేయడంతో అభివృద్ధి చేయలేకపోయామన్నారు. కార్పొరేట్ వైద్యానికి ధీటుగా వైద్యం అందిస్తున్నామని, దేశంలోఅనేక రాష్ట్రాల నుంచి చికిత్స కోసం వస్తున్నారు. కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు నారాయణ, సత్యకుమార్, ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ఉండవల్లి శ్రీదేవి, ట్రస్టు బోర్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### తుళ్ళూరులో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించిన బాలకృష్ణ

తుళ్ళూరు, ఆగష్టు 13, ప్రభాతవార్త : ఎన్టీఆర్ జీవితం అందరికీ ఆదర్శమని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. తుళ్ళూరు మండల కేంద్రంలో అయ్యన్న చెరువు వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని నందమూరి బాలకృష్ణ ఆవిష్కరించారు. తొలుత నందమూరి బాలకృష్ణకు తుళ్ళూరు మండల తెలుగు యువత అధ్యక్షుడు మూల్పూరి నరేష్ ఆధ్వర్యంలో భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ ఎన్టీఆర్ జీవితచరిత్రను కొనియాడారు. కార్యక్రమంలో తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, తుళ్ళూరు మండల టిడిపి అధ్యక్షుడు ధనేకుల సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు, కాటా అప్పారావు, పువ్వాడ గణేష్, తదితరులు పాల్గొన్నారు.



టిడిపి కార్యాలయంలో ప్రజలనుంచి వినతలు స్వీకరించిన మంత్రి లోకేష్

## పల్నాడు జిల్లాలోని స్కూళ్లకు సెలవు

గుంటూరు, ప్రభాతవార్త ప్రతినిధి: ఆగస్టు 13 : పల్నాడు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని స్కూళ్లకు గురువారం సెలవు ఇవ్వాలని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు.

## కృష్ణానదిలో ఇద్దరు యువకుల గల్లంతు

తుళ్ళూరు, ఆగష్టు 13, ప్రభాతవార్త : కృష్ణానదిలో ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. వివరాల్లోకి వెళితే.. తుళ్లూరు మండల పరిధిలోని లింగాయపాలెం కృష్ణానది వద్ద ఇసుక పనుల నిమిత్తం ఉంచిన పడవను బయటకు తీసేందుకు చిలకలపూడి సతీష్, ప్రసంగి కామేశ్వరరావు, ప్రసంగి ఉపేంద్ర, నడికుదిటి వెంకటేశ్వర్లు ప్రయత్నించారు. చిలకలపూడి సతీస్ నది ఒడ్డున ఉండగా మిగిలిన ముగ్గురు నదిలో దిగడంతో వరద ఉధృతికి నదిలో కొట్టుకుపోయారు. కొంత దూరానికి నడికుదిటి వెంకటేశ్వర్లు ఒడ్డుకు చేరుకున్నాడు. మిగిలన ఇద్దరు యువకులు ప్రసంగి కామేశ్వరరావు (19), ప్రసంగి ఉపేంద్ర(20) ఆచూకి లభ్యం కాలేదు. వారికోసం పోలీసు సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.

## పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించండి

### --మంత్రి పొంగూరు నారాయణను కోరిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు క్రైమ్, ఆగష్టు 13, ప్రభాతవార్త : పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు తగిన నిధులు మంజూరుపై మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సమీక్షా సమావేశానికి ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, మహ్మద్ నజీర్, బూర్ల రామాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే గళ్ళా మాధవి పశ్చిమ నియోజకవర్గ ప్రజలను వేధిస్తున్న ముఖ్య సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. వీటిలో వీధి కుక్కల నియంత్ర, ఖాళీ స్థలాల శుభ్రపరిచే చర్యలు, కాల్వల శుభ్రత, మౌలిక వసతులు మెరుగుదల, డ్రైనేజ్ సమస్యలు ఉన్నాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం మా ప్రధాన లక్ష్యం, వీధి కుక్కల సమస్య, పారిశుద్ధ లోపాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని మంత్రిని కోరాను. ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే వరకు నేను నిరంతరం కృషి చేస్తాను అని తెలిపారు. మంత్రి పొంగూరు నారాయణ ఈ సమస్యలను సానుకూలంగా పరిగణించి, త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



## నివాసాల్లోకి చేరిన వరద నీరు... పర్యవేక్షించిన కలెక్టర్, ఎస్పీ



పెదకూరపాడు, ఆగస్టు 13 ప్రభాతవార్త : మండలంలోని పాటిబండ్ల గ్రామంలో గృహ నివాసాల్లోకి వరద నీరు వచ్చి పడింది. తహశీల్దార్ ధనలక్ష్మి బుధవారం పరసరి ప్రాంతాలను పరిశీలించారు. కంభంపాడు వాగు ఉధృతితో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అమరావతి మండలంలోని పెద్దమద్దూరు బ్రిడ్జి పూర్తిగా వరద నీటితో మునిగిపోయాయి. దొడ్లేరు గ్రామంలో వరద నీరు నివాసాల్లోకి చేరింది. జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావులు దొడ్లేరు గ్రామానికి చేరుకొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు అధికారులకు పలు సూచనలు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా వరద ప్రభావం అధికంగా ఉంది.

## కోతుల వాగులో గుర్తు తెలియని మృతదేహం



రాజుపాలెం, ఆగస్టు 13 ప్రభాతవార్త : రాజుపాలెం మండల పరిధిలోని కోతుల వాగులో గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు తెలియజేశారు. కాగా మృతునికి 40-45 సంవత్సరాలు వయస్సు ఉండవచ్చని పోలీసులు తెలిపారు. అయితే ఎక్కడి నుండి వచ్చాడు, ఎవరికి సంబంధించిన వ్యక్తి అనే విషయాలను ఆరా తీస్తున్నారు. సమాచారం తెలిసిన వారు 9440796168కు నెంబర్‌కు ఫోన్ చేయాలని పోలీస్ అధికారులు కోరారు.

## ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు

సత్తెనపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త : పట్టణంలోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు నీరు ఇళ్ళల్లోకి చేరింది. పట్టణంలోని క్రోసూరు రోడ్డు రైల్వేగేటు వద్ద భారీ వర్షానికి వృక్షం నేలకొరిగింది. అదే విధంగా తాలూకా సెంటర్‌లో ఉన్న న్యాయస్థాన భవనాలు చెరువులను తలపించాయి. రెండు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. మోకాళ్ళ లోతు నీటిలో కక్షిదారులు, న్యాయవాదులు ఇబ్బందులు పడ్డారు. నీరు పోయే పరిస్థితి కనిపించలేదు. 28వ వార్డు అచ్చంపేట రోడ్డు శివారు ఎదురుగా ఉన్న దోబీఘాట్‌లో ఇళ్ళల్లోకి నీరు చేరింది.

## నియోజకవర్గంలో వర్షాలపై అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం

నరసరావుపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త : నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పురపాలక సంఘ పరిధిలో లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు తొలిగించేందుకు ప్రత్యేక చర్యలు సత్వరమే తీసుకోవాలని కమిషనర్ జస్వంత్‌రావుకు వారు ఆదేశాలు ఇచ్చారు. పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ఎక్కడ అంటు వ్యాధులు ప్రభలే అవకాశం లేకుండా చూడలన్నారు. దేశంలో నరసరావుపేట మున్సిపాల్టిని నెంబర్‌వన్ స్థానంలో నిలిపేందుకు ప్రజల సహకారం తీసుకోవాలన్నారు. మురుగు డ్రైన్లులో వర్షపు నీరు చేరి రోడ్లపైకి చేరుతుందని ప్రజలకు తీవ్ర అసౌకర్యం కల్గుతుందని సమస్యను పరిష్కారించాలన్నారు. చంద్రబాబునాయుడు కాలనీ,గుంటూరు రోడ్డు, హరికృష్ణ నగర్,చీలకటి కాలనీ,సత్తెనపల్లి రోడ్డులలో ఎప్పుడికప్పుడు సిబ్బందితో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డ్రైనేజి వ్యవస్థ మెరుగుదలకు తీసుకోవల్సిన చర్యలు గురించి వారికి తెలిపారు. విద్యుత్ సమస్యలపై పురపాలక సంఘం వైపు నుండి తక్షణమే స్పందించే విధంగా ఆదేశాలు ఇవ్వాలనికమీషనర్‌ను కోరారు. అత్యవసర పరిస్థితులలో 1800-425-0101 వంటి టోల్ ఫ్రీ నెంబర్‌లకు ఫోన్ చేయాలని ప్రజలకు వివరాలుఅందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. సమావేశంలో అధికారులు, పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి రవి, కపలవాయి విజయకుమార్, కొట్టా కిరణ్, క్రాంతి తదితరులు ఉన్నారు.



## లింగంగుంట్ల అగ్రహారం భూములకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించండి : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త : లింగంగుంట్ల అగ్రహారం భూములకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని దేవాదాయ, ధర్మాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కలిసి విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా భూముల సమస్యతో ఆ గ్రామం ఇబ్బంది పడుతుందని తెలిపారు. రైతులు, నివాసితులు తమ ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం ఎన్నో ఏళ్ళుగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం గ్రామంలో 10,567 మంది నివసిస్తున్నారని తెలిపారు. అదే విధంగా మూడు వేల వరకు గృహాలు ఉన్నాయని పేర్కొన్నారు. దశాబ్దాలుగా మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు రిజిస్ట్రేషన్ల కోసం పోరాటం చేస్తూనే ఉన్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగుల పెద్దిరెడ్డి, కపలవాయి విజయ్‌కుమార్, గ్రామ పెద్దలు పొన్నపాటి ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**మున్సిపాల్టి అభివృద్ధికి సహకరించాలని సిడిఎంఏ డైరెక్టర్‌కు ఎమ్మెల్యే వినతి...**

నరసరావుపేట మున్సిపాల్టి అభివృద్ధికి సహకరించాలని సిడిఎంఏ డైరెక్టర్ మురళీకృష్ణను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. పురపాలక సంఘానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కమ్యూనిటీ హాల్స్, రోడ్ల విస్తరణ, పారిశుద్ధ్యం, నీటి సరఫరా తదితర ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే అరవింద్‌బాబు విజ్ఞప్తి చేశారు.

**ఎం.పి.లు, మంత్రులతో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు భేటీ...**

మాజీ రాజ్యసభసభ్యుడు టి.జి.వెంకటేష్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్యవైశ్య ప్రముఖులైన కపలవాయి విజయ్‌కుమార్, అత్తులూరి సుబ్బు తదితరులను వారికి పరిచయం చేశారు. అదే విధంగా ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలును కలిసి కేంద్రీయ విద్యాలయం, ఎన్టీఆర్ కళాశాల ఏర్పాటుకు కేంద్రం నుండి నిధులను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు.

## ప్రముఖ వైద్యుడు డాక్టర్ బాబురెడ్డి మృతి



రొంపిచర్ల, ఆగస్టు 13 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కె.పి.బాబురెడ్డి బుధవారం కన్నుమూశారు. ఆయన రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్ వైద్యునిగా దీర్ఘకాలం సేవలందించారు. పట్టణంలో కమల నర్సింగ్ హోమ్ పేరుతో వైద్యసేవలను అందించారు. తన చివరి కోరిక మేరకు అవయవాలను గుంటూరు మెడికల్ కళాశాలకు అందించేందుకు భౌతికకాయాన్ని కుటుంబసభ్యులు గుంటూరుకు తరలించారు. కళ్ళు సైతం మరొకరికి ఆయన దానం చేసి ఆదర్శంగా నిలిచారు. 1966లో పట్టణంలో ప్రాక్టీస్‌ను ప్రారంభించారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు డాక్టర్ నరసింహారెడ్డి ఉన్నారు. ఉత్తమ మెడికల్ ఆఫీసర్‌గా ఆయన అవార్డులను అందుకున్నారు. గుంటూరు మెడికల్ కళాశాలలో విద్యాభ్యాసం చేసిన డాక్టర్ బాబురెడ్డి ప్రస్తుతం ఎంబిబిఎస్ చదువుతున్న వైద్య విద్యార్ధులకు తన భౌతిక దేహం ఉపయోగపడాలని చివరి కోరికగా తెలియజేసి ఆదర్శంగా నిలిచారు. ఆయన మృతిపట్ల మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, పలువురు పట్టణ ప్రముఖ వైద్యులు సంతాపం తెలియజేశారు.


## ఎంవిరెడ్డి వైద్యశాల ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్ధులకు కంటి పరీక్షలు

నరసరావుపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త : పట్టణంలోని ఎంవిరెడ్డి కంటి వైద్యశాల డైరెక్టర్లు డాక్టర్ ఎం వివేకనందారెడ్డి, డాక్టర్ సృజనాలఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఎంఎఎం ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్ధులకు ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించారు. వివరాలను కళాశాల ఛైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్యలు తెలిపారు. మెగా ఐ క్యాంపును ఎంవిరెడ్డి వైద్యులు, సిబ్బంది సహకారంతో ఇండియన్ రెడ్‌క్రాస్ నిర్వహించటం జరిగిందన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి విద్యార్ధులకు కంటి ఆరోగ్య సమస్యలకు సంబంధించి పలు సూచనలను డాక్టర్ సృజనా చేసారు. కంటి జబ్బులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి మందులు పంపిణీ చేసారు. అదే విధంగా పండ్లు, ఆకుకూరల వలన కలిగే ప్రయోజనాలనుతెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్ రామారావు, ఫణిబాబు తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు రూ.15,69,628ల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నరసరావుపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త : నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి చెక్కులను స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు లబ్ధిదారులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మొత్తం 24మందికి రూ.15,69,628లను అందించామన్నారు. కార్యక్రమంలో షేక్ ఖాసిం పాల్గొన్నారు.



**రొంపిచర్లలో కోడెల, ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ...**

మండలంలోని అచ్యుయ్యపాలెం గ్రామంలో మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, మాజీ సిఎం ఎన్టీఆర్ విగ్రహాలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. వారితో పాటు ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, డాక్టర్ కోడెల శివరామ్‌లు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ కోడెల, ఎన్టీఆర్ ఇద్దరూ సమాజం కోసం, ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేశారని తెలిపారు. వారి స్పూర్తితో ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, రామాంజనేయులు, సురేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్‌కు పెరుగుతున్న వరద ఉధృతి

విజయపురిసౌత్, ఆగస్టు 13 ప్రభాతవార్త: ఎగువనున్న శ్రీశైలం జలాశయానికి 1,37,399 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్న క్రమంలో శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి



1,89,651 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. వరద ఉధృతి క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో సాగర్ జలాశయం మొత్తం 26 క్రస్టుగేట్లు ఎత్తారు. 8 గేట్లు 10 అడుగులు, 18 గేట్లు 5 అడుగులు ఎత్తి 2,69,445 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయ నీటిమట్టం 590 అడుగులకు గాను 589.90 అడుగుల వద్ద కొనసాగుతుంది.

## భారీ వర్షాల కారణంగా మాచర్లలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

మాచర్ల, ఆగస్టు 13 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు మాచర్ల పట్టణంలో, మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మాచర్ల తహశీల్దారు బి.కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు వీఆర్వోలు, వీఆర్ఏలు విధులు నిర్వహిస్తారన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే పోలీసు శాఖతో కలిసి సమన్వయంతో సమస్య పరిష్కారానికి సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఈ సందర్భంగా మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబుతో కలిసి జమ్మలమడక దారిలోని చంద్రవంక వాగు వంతెనపై నుంచి ఓవర్‌ఫ్లో కాకుండా అడ్డుగా ఉన్న చెట్లను, పొదలను, చెత్తాచెదారాన్ని జేసీబీ సాయంతో తొలగించారు. రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. మాచర్ల మండల పరిధిలో వర్షాలు పడి సమస్య తలెత్తితే తహశీల్దారు కార్యాలయానికి సమాచారం అందించాలన్నారు.



## నేడు మాచర్ల మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక

మాచర్ల, ఆగస్టు 13 ప్రభాతవార్త: మాచర్ల మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక గురువారం నిర్వహించనున్నట్లు కమిషనర్ వేణుబాబు తెలిపారు. 13వ తేదీన జరగాల్సి న ఈ ఎన్నికకు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు కౌన్సిల్ హాలుకు ఏ ఒక్క వార్డు కౌన్సిలర్ కూడా రాకపోవడంతో 14వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం జరుగుతుందన్నారు. ఈ ఎన్నిక జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ప్రిసైడింగ్ అధికారి, గురజాల రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: తహశీల్దారు



కారంపూడి, ఆగస్టు 13 ప్రభాతవార్త: కారంపూడి మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. తహశీల్దారు కార్యాలయంలో బుధవారం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే సమాచారాన్ని తెలియజేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పూరిగుడిసెలు, మట్టిమిద్దెల్లో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరికైనా ఇబ్బంది వస్తే తహశీల్దారు కార్యాలయంలో ప్రత్యేక గదులు కూడా ఏర్పాటు చేశామన్నారు. కారంపూడి మండలంలో ప్రజలు ఇబ్బంది వస్తే 7032213606 టోల్‌ఫ్రీ నంబరుకు కాల్ చేసి తెలియజేయాలన్నారు.

## ఐడిపిఎస్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త : ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఛైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్‌రావు, డైరెక్టర్ నాగోతు సబిత మాట్లాడారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలతో పాఠశాల సందడిగా మారింది. విద్యార్ధులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించినట్లు తెలిపారు. సాంప్రదాయ ఆటలు, పాటలు, నృత్యాలతో సందడిగా పాఠశాల మారిందన్నారు. విద్యార్ధులకు తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు తెలిపే విధంగా పాఠశాలలో పూలు, పండ్లతో అలంకరణ చేయడం జరిగిందన్నారు. సమాజం పట్ల విలువలు, సంస్కృతి విద్యార్ధులకు చిన్నతనం నుండే అలవాటు చేయాలన్నారు. ప్రిన్సిపాల్ రేఖపూలేకర్, అధ్యాపకులు, విద్యార్ధులు పాల్గొన్నారు.



## ర్యాగింగ్ నియంత్రణపై అవగాహన

నరసరావుపేట క్రైం, ఆగస్టు 13 ప్రభాతవార్త : ఎంఏఎం విద్యాసంస్థల ఆధ్వర్యంలో బుధవారం ర్యాగింగ్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అదనపు ఎస్పీ సంతోష్, డిఎస్పీ వెంకటరమణ, సి.ఐ. శరత్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్య పర్యవేక్షించారు. అదనపు ఎస్పీ సంతోష్ మాట్లాడుతూ ర్యాగింగ్ నేరమని తెలిపారు. మహిళల భద్రతకు పోలీస్‌శాఖ అందించే సేవలను వివరించారు. హెల్ప్‌లైన్ నెంబర్లపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్తు పదార్ధాల వినియోగం వలన శారీరక, మానసిక, ఆర్ధిక నష్టాలు జరుగుతాయన్నారు. ర్యాగింగ్‌కు దూరంగా మత్తు పదార్ధాలకు దూరంగా బాధ్యతయుత పౌరులుగా నిలుస్తామని విద్యార్ధులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవితేజ, రామారావు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.




## 2014-2019 పాత బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం: చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ,ఆగస్టు13,ప్రభాతవార్త: 2014-2019 మధ్య జరిగిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తెలిపారు. బుధవారం పట్టణంలోని చీఫ్‌విప్ కార్యాలయంలో ఎంఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, సిబ్బందితో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా జీ.వీ హాజరయ్యారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా పాలనలో బిల్లులు చెల్లించకపోవడంతో కుటుంబాలు ఆర్థికంగా తీవ్రంగా ఇబ్బందులు పడ్డాయని చెప్పారు. సమస్యను గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు వెంటనే స్పందించి పాత బిల్లులు చెల్లించేందుకు నిర్ణయించడం హర్షనీయమని అభినందించారు. నియోజకవర్గంలో 1054 పనులకు సంబంధించి 26కోట్ల 72లక్షలకు బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. బిల్లులు రావాల్సి న వారు ఆయా మండలాల పంచాయితీరాజ్ ఏఈ,ఎంఎన్ఆర్ఈజీఎస్ ఏపీవోలను సంప్రదించి వర్క్ ఐడి నెంబర్ పెండింగ్ బిల్లు లిస్టులు పరిశీలించుకొని లేనియెడల నమోదు చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ద్వారా పీడి సిద్ద లింగమూర్తి,ఏపీడి బూసిరెడ్డి, ఎంఎన్ఆర్ఈజీఎస్,పంచాయితీరాజ్ అధికారులు, సిబ్బంది,టెండర్‌దారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ కవర్ల వాడకం నిషేధంపై అవగాహన

నకరికల్లు, ఆగస్టు 13 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ హరిత గ్రీన్ ట్రిబ్యూనల్ సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు పట్టణంలో పూర్తిగా నిషేధమని (120 మైక్రాన్‌ల కంటే తక్కువ) కమిషనర్ ఎం.జశ్వంత్‌రావు అన్నారు. పర్యావరణహితమైన బయోప్లాస్టిక్ భూమిలో త్వరగా కలిసిపోయే సంచులను మాత్రమే వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక స్టాల్‌ను మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేశామన్నారు. గుడ్డ సంచులు, జూట్ బ్యాగులను ఉపయోగించాలన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు ధైర్యంగా ఉండండి : ఎమ్మెల్యే ప్రవీణ్



అమరావతి, ఆగస్టు 13 ప్రభాతవార్త : నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంత ప్రజలు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 24 గంటలుగా కురుస్తున్న భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. పార్టీ నాయకుల సహకారంతో ఎప్పటికప్పుడు సేవలను అందిస్తున్నామన్నారు. పునరావాస కేంద్రాలలో ఉన్నవారికి ఆహారం, మంచినీరు అందుబాటులో ఉంచామన్నారు. వరద నష్టాన్ని తగ్గించే విధంగా అధికారులు పని చేయాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోరారు.

## భారీ వర్షాలకు నేలకూలిన ఇంటి స్లాబ్

సత్తెనపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త : పట్టణంలోని ఎల్ఐసి బిల్డింగ్ బజారులో రెడ్డి పుల్కా





పాయింట్‌ను ఆనుకొని ఉన్న నివాస గృహం స్లాబ్ బుధవారం భారీ వర్షాలకు కుప్ప కూలింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణపాయం తప్పింది. ఇంటి యజమానితో పాటు కుటుంబసభ్యులు నరసరావుపేటకు వెళ్ళడంతో ప్రాణాలు దక్కాయి. ఇంటి ముందు మరో భవనం కూడా ఇదే పరిస్థితిలో ఉండటంతో స్థానికుల ఫిర్యాదు మేరకు రెవిన్యూశాఖ అధికారులు ఇంటిని పరిశీలించారు.

## వృద్ధాశ్రమంలో ఉచితంగా పుస్తకాల పంపిణీ



రాజుపాలెం, ఆగస్టు 13 ప్రభాతవార్త : తెలుగుయువత ఉపాధ్యక్షులు శనగపూల వెంకయ్య ఆర్థిక సహకారంతో మండల టిడిపి అధ్యక్షులు నరసింహారావు ఆధ్వర్యంలో కొండమోడులో ఉన్న వృద్ధుల, చిన్నారుల ఆశ్రమంలో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఎమ్మెల్యే కన్నా నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తోట అంబికదేవి, ఎం.రవిచంద్ర, చిన్నబోయిన రాఘవరావు, గరికపాటి శంకరరావు పాల్గొన్నారు.

## మాచర్ల మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా మల్లేశ్వరి మధుయాదవ్

మాచర్ల, ఆగస్టు 13 ప్రభాతవార్త: మాచర్ల మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా రాజబోయిన మల్లేశ్వరి మధుయాదవ్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఛైర్మన్ పూజా కార్యక్రమాలు నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మల్లేశ్వరి మధుయాదవ్ మాట్లాడుతూ మాచర్ల మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా తనకు అవకాశం కల్పించిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి, నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుకు, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిఏపారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, మార్కెట్ యార్డు అభివృద్ధికి, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన రాజబోయిన మల్లేశ్వరి మధుయాదవ్‌కు మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ షేక్ మదార్‌సాహెబ్, వైస్ ఛైర్మన్ ఎర్రాకుల సిద్ధమ్మ సిద్ధయ్య యాదవ్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, పార్టీన్త నాయకులు మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి, గుండాల శ్రీనివాసరావు, కజ్జం సైదయ్య, కంభంపాటి అనిల్‌కుమార్, బోయ గోపిరెడ్డి, కళ్లం రామాంజిరెడ్డి, సంచుల నాగేశ్వరరావు, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## డాక్టర్ రామ్మూర్తి కుటుంబసభ్యులకు రూ. 18.50 లక్షల చెక్కు అందజేత



పిడుగురాళ్ల, ఆగస్టు 13 ప్రభాతవార్తః స్వర్గీయ డాక్టర్ చల్లగుండ్ల శ్రీరామ్మూర్తి కుటుంబసభ్యులకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ప్రతినిధులు రూ. 18.50 లక్షల విలువైన చెక్కును అందించారు. బుధవారం శ్రీరామ్మూర్తి కుమారుడు శ్రీనివాస్‌కు ఆయన స్వగృహంలో ఐఎంఏ ప్రతినిధులు ఈ చెక్కును అందించారు. ఐఎంఏ నేషనల్ సోషల్ సెక్యూరిటీ స్కీం సభ్యత్వం, ఫ్యామిటీ బెనిఫిట్ స్కీం సభ్యత్వం, డాక్టర్ ఎస్ అప్పారావు ఫ్యామిటీ సెక్యూరిటీ స్కీం సభ్యత్వం కలిగి ఉన్నారు. ముందుగా శ్రీరామ్మూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ పిడుగురాళ్ల శాఖ అధ్యక్షుడు డాక్టర్ ధూళిపాళ్ల భరత్‌కుమార్, కార్యదర్శి డాక్టర్ బొర్రా రాంప్రసాద్, కోశాధికారి డాక్టర్ ఆలా సాంబశివరావు, డాక్టర్ ఎం మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తుకు దూరంగా ఉండాలి: సీఐ వెంకటరావు



పిడుగురాళ్ల, ఆగస్టు 13 ప్రభాతవార్తః విద్యార్థులు మత్తుకు దూరంగా ఉండాలని సీఐ వెంకటరావు అన్నారు. బుధవారం పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులచే మత్తు రహిత భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల వలన యువత పెడద్రోవ పడుతున్నారని, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మత్తు పదార్థాలు ఉపయోగించడం వలన కలిగే అనార్థాలను వివరించారు. మాదకద్రవ్యాలు మానాలంటే ముందుగా మార్పు మనతోనే ప్రారంభం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివనాగరాజు, ట్రైనింగ్ ఎస్ఐ పవన్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలువలను పరిశీలించిన తహసీల్దార్ మధుబాబు



పిడుగురాళ్ల, ఆగస్టు 13 ప్రభాతవార్తః మండల పరిధిలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాలువలు, వాగులు వరద నీటితో పొంగిపొర్లుతున్నాయి. ఈ మేరకు మండల పరిధిలోని కాలువలను బుధవారం తహసీల్దార్ ఎం మధుబాబు పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. పొంగిపొర్లుతున్న వాగులు, కాలువలు వద్ద రాకపోకలు నిషేదించాలన్నారు. వాగులు దాటే ప్రయత్నం ప్రజలను చేయనీయవద్దన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## గురజాలలో భారీ వర్షం

గురజాల, ఆగస్టు 13 ప్రభాతవార్తః గురజాల మండల పరిధిలో బుధవారం భారీ వర్షం కురిసింది. మండలంలోని చర్లగుడిపాడు గ్రామానికి సరిహద్దులోని వాగు పొంగి పొర్లింది.






దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే మాదుగుల గ్రామంలో వాగు పొంగడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గురజాల నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరపుర రైల్వే స్టేషన్ పక్కన నీరు రోడ్డు మీదకు రావడంతో గురజాలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.

## మాదక ద్రవ్యాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన సదస్సు

విజయపురిసౌత్, ఆగస్టు 13 ప్రభాతవార్త: విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం (డ్రగ్స్) మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై బుధవారం విజయపురిసౌత్‌లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాలలో మాచర్ల రూరల్ సీఐ నఫీజ్ బాషా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడుంబా, బెల్లం, గంజాయి, డ్రగ్స్ వినియోగించడం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## సాయినాధునికి సహస్రాభిషేకం



చిలకలూరిపేట,ఆగస్టు13,ప్రభాతవార్త: పట్టణంలోని నరసరావుపేట రోడ్‌లో ఉన్న సాయిబాబా దేవస్ధానం 7వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి, స్ధానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యఅతిధిగా హజరయ్యారు. ఆలయ అర్చకులు, ఆలయ ట్రస్ట్ చైర్మన్ చల్లా వెంకట హనుమంత్ విజయ్‌కుమార్‌లు ప్రత్తిపాటికి ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. అనంతరం సాయిబాబా వారికి విభూధి భస్మంతో సహస్రాభిషేక సేవను ప్రత్తిపాటిచే అర్చకులు చేయించారు. అనంతరం స్వామివారి తీర్ధప్రసాదాలు గైకొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటి, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, బిజెపి పార్టీ నాయకులు టి జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత తోట వెంకట సుబ్బయ్యకు 'ప్రత్తిపాటి' నివాళి

నాదెండ్ల,ఆగస్టు13,ప్రభాతవార్త: మండలంలోని సంకురాత్రిపాడు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మరియు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు తోట వెంకటసుబ్బయ్య వర్ధంతి కార్యక్రమం వారి కుటుంబసభ్యులు ఆయన నివాసంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, స్ధానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని వెంకటసుబ్బయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, టిడిపి నాదెండ్ల మండల అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొని వెంకటసుబ్బయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు.



## షేక్ ఖాజా ఖిజర్‌కు ఘననివాళి



చిలకలూరిపేట,ఆగస్టు13,ప్రభాతవార్త: పట్టణంలో 30వ వార్డునందు వాటర్‌ప్లాంట్ నిర్వహిస్తున్న షేక్ ఖాజాఖిజర్ మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, స్ధానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం 30 వ వార్డులోగల ఖిజర్ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు 30వ వార్డు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యదర్శి గట్టా హేమకుమార్‌కు సామాజిక సేవా పురస్కారం



చిలకలూరిపేటటౌన్,ఆగస్టు13,ప్రభాతవార్త: బిజెపి పల్నాడు జిల్లా కార్యదర్శి గట్టా హేమకుమార్‌ను కృష్ణా జిల్లా కలెక్టర్ దాసరి సోమేశ్వరం ఘనంగా సత్కరించారు. గట్టా హేమకుమార్ సమాజంలో అందిస్తున్న విస్రత సేవలను అభినందిస్తూ కృష్ణా జిల్లా కలెక్టర్ దాసరి సోమేశ్వరం బుధవారం హేమకుమార్‌ను సన్మానించి సామాజిక సేవా పురస్కారం అందచేశారు. ఈ సందర్భంగా హేమకుమార్ మాట్లాడుతూ బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. కాగా పురస్కారం అందుకున్న హేమకుమార్‌కు పలువురు బిజెపి నాయకులు, పురప్రముఖులు అభినందనలు తెలియచేశారు.

## స్వాతంత్ర్య వేడుకలకు ఎస్ఎస్ఎన్ విద్యార్థులు ఎంపిక

రొంపిచర్ల, ఆగస్టు 13 ప్రభాతవార్త : ఎస్ఎస్ఎన్ కళాశాలకు చెందిన ఎన్‌సిసి క్యాడెట్స్ తిరుమలశెట్టి రాహుల్, పి.సంజయ్, ఎం.లహరి లు అమరావతిలో జరిగే 79వ రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎంపికయ్యారు. వివరాలను బుధవారం కెప్టెన్ బిఎస్ఆర్‌కె రాజు తెలియజేశారు. విజయవాడ మున్సిపల్ స్టేడియంలో సిఎం నారా చంద్రబాబునాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించే ఈ కార్యక్రమంలో తమ విద్యార్థులు పాల్గొనడం కళాశాలకు గర్వకారణమని అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు తెలియజేశారు. ప్రిన్సిపాల్ సుధీర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాససాయి, అధ్యాపకులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.


## బీఎస్ఎన్ఎల్ మహిళా ఉద్యోగి దీక్ష విరమించమని డిఈ విజ్ఞప్తి:

తెనాలి టౌన్, ఆగస్టు 13, ప్రభాతవార్త: ప్రభుత్వ టెలికాం సంస్థ బిఎస్ఎన్ఎల్, తన సేవలను ప్రజలకు మరింత చేరవేసే క్రమంలో కస్టమర్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించి దానిని ప్రైవేటు సంస్థలకు అప్పగించటాన్ని నిరసిస్తూ, బిఎస్ఎన్ఎల్ లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగి రెవెన్యూ రెవిన్యూ ఇన్స్పెక్టర్ పద్మావతి గత రెండు రోజులుగా సంస్థ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేస్తున్న సందర్భంగా, టెలికం డిఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే ఉద్దేశంతో తెనాలి డివిజన్లో ఆరు ప్రాంతాల్లో బిఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ను ప్రారంభించడం జరిగింది దీని యొక్క విధివిధానాలను పై అధికారుల ఆదేశాల మేరకు చేయటం జరుగుతుంది కాబట్టి ప్రజలు మరియు బిఎస్ఎన్ఎల్ కస్టమర్ కి మీ ప్రాంతంలోనే సేవలు అందించడం జరుగుతుంది.దీనివలన ఎవరికైనా ఎటువంటి అపోలో ఉన్న ఎడల సంబంధిత డివిజనల్ ఇంజనీర్ కానీ బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ కార్యాలయం నందు గాని సంప్రదించవలసిన విజ్ఞప్తి చేస్తున్నామని,ఈ సందర్భంగా రెవిన్యూ ఉద్యోగి పద్మావతి తన యొక్క దీక్ష విరమించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని డిఈ తెలిపారు. తనకు ఏదన్న సమస్యలు ఉంటే పై అధికారులకి తెలియపరచాలి గాని,ఇలా కార్యాలయం ముందు నిరసన తెలుపుట సరికాదన్నారు.



## వర్షపు నీటిలో వర్సిటీ వసతిగృహాలు
## - అధికారులు స్పందించాలని విద్యార్థి సంఘం డిమాండ్


ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్ట్13, ప్రభాతవార్త: విశ్వవిద్యాలయ బాలుర వసతిగృహాల్లో విద్యార్థుల అవస్థలపై విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వర్సిటీ పరిసర ప్రాంతాల్లో వర్షపు నీరు బాలుర వసతిగృహాలకు చేరింది. దీంతో వసతిగృహాల ప్రాంగణమంతా నీటితో మునిగింది. వసతిగృహాల్లో ఉన్న విద్యార్థుల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. కొన్ని వసతిగృహాల్లో కరెంట్ తీగలు నీటిలో మునిగిఉండటంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురౌతున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ వర్సిటీ అధ్యక్షుడు పాల నాసరయ్య మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో డ్రైనేజి వ్యవస్థ అధ్వాన్నంగా ఉందని వాపోయారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాల సమయంలో వసతిగృహాలతో పాటు గ్రంథాలయం కూడా నీటి మునిగింది. దీనివల్ల పుస్తకాలు తడిసిపోయాయి. విద్యార్థుల మొబైల్‌ఫోన్‌లు, ద్విచక్ర వాహనాలు సైతం పాడైపోయాయని గుర్తుచేశారు. అప్పట్లో అధికారులు తాత్కాలికంగా మరమ్మత్తులు చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. అప్పుడే శాశ్వత పరిష్కారం చూపినట్లయితే ఈ ఏడాది విద్యార్థులకు అవస్థలు ఉండేవి కాదని పేర్కొన్నారు. స్వయాన రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ నియోజక వర్గంలో ఇటువంటి పరిస్థితి ఉంటే ఇతర ప్రాంతాల్లో ఇటువంటి సమస్యలు ఏమేరకు ఉన్నాయో అర్ధం చేసుకోవచ్చునని అన్నారు. వసతిగృహాల్లో, వర్సిటీలో డ్రైనేజ్ వ్యవస్థకు శాశ్వత పరిష్కారంచూపేలా నారా లోకేష్ స్పందించి విశ్వవిద్యాలయ అధికారులను ఆదేశించాలని కోరారు. భారీ ప్రమాదాలు సంభవించకముందే త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని విన్నవించారు.

**స్పందించిన అధికారులు:** బాలుర వసతిగృహాల్లోని గౌతమి వసతిగృహంలోకి వర్షపు నీరు చేరడంతో వర్సిటీ అధికారులు స్పందించారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆ వసతిగృహంలో ఉన్న విద్యార్థులనందరిని ఖాళీ చేయించి మరొక వసతిగృహంలోకి మార్చారు. గౌతమి వసతిగృహంలోకి ఎవరిని వెళ్ళనీయకుండా తాళాలు వేశారు.

## పోస్ట్ గ్రాడ్యుయేషన్ సిలబస్‌పై సమీక్ష

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్ట్13, ప్రభాతవార్త: వర్సిటీ పరిధిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ (పిజిబిఓఎస్), అండర్ గ్రాడ్యుయేషన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ (యూజిబిఓఎస్)ల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌లను ఉద్దేశించి ఇన్‌చార్జ్ వీసి ఆచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి సంబందించి సిలబస్ అమలుచేయడం, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఇపి-2020)కి అనుగుణంగా, రాష్ట్ర ఉన్నత విద్యామండలి సూచలను అనుసరించాలని సూచించారు. బిఓఎస్ సభ్యుల సంఖ్యను ఆధారంగా చేసుకుని రెగ్యులర్ అధ్యాపకులు లేని విభాగాల్లో ఫ్యాకల్టీల వారీగా ఇతర విభాగాల అధ్యాపకులను బిఓఎస్ సభ్యులుగా నియమించుకునే అవకాశాలను పరిశీలించే ఆలోచన చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ప్రిన్సిపాల్స్, డీన్‌లు, బిఓఎస్ చైర్మన్‌లు పాల్గొన్నారు.




**స్వాతంత్ర్య దినోత్సవ వేడకలకు ఏర్పాట్లు**

వర్సిటీలో ఈనెల 15వ తేదీన నిర్వహించనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పిపిఎస్.పాల్‌కుమార్ తెలిపారు. ఉదయం 9గం.లకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఓపెన్‌ఎయిర్ ఆడిటోరియంలో వేడుకలు నిర్వహిస్తామన్నారు. వేడుకలకు ముఖ్యఅతిధిగా ఇన్‌చార్జ్ వీసి గంగాధరరావు, గౌరవ అతిధులుగా ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంలు పాల్గొంటారని పాల్‌కుమార్ తెలిపారు. అధ్యాపకులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు హాజరుకావాలని కోరారు.

# కృష్ణా నది వరద విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కోంటాం

బాపట్ల,ఆగస్టు13,ప్రభాతవార్త: కృష్ణా నది వరద విపత్తును సమర్ధంగా ఎదుర్కొనడానికి సంసిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. పర్యావరణ విపత్తుల నిర్వహణపై హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, సిసిఎల్ఏ కమిషనర్ జయలక్ష్మీలు బుధవారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కృష్ణానదిలోకి వరద నీరు చేరుతుందని, ప్రకాశం బ్యారేజ్ నుంచి 3.09 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వస్తుందని, భారీ వర్షాలు హెచ్చరిక నేపథ్యంలో నది పరివాహక ప్రాంతాలు నీట మునిగే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాణ నష్టం జరగరాదని, పశు మరణాలు లేకుండా కలెక్టర్లు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రతి కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి హెచ్చరికలు చేయాలన్నారు. పునరావాస కేంద్రాలు గుర్తించి ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. భారీ వర్షాల సమాచారంతో సముద్రంలోకి మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశామని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. జిల్లాలో పరిస్థితిపై రాష్ట్ర హోం శాఖ మంత్రికి వివరించారు. అనంతరం జిల్లా అధికారులతో స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. సముద్రంలోకి మత్స్యకారులను వేటకు వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. వరద విపత్తును ఎదుర్కోవడానికి నెల రోజుల నుంచి సమావేశాలతో సూక్ష్మ ప్రణాళిక రూపొందించి, అన్ని చర్యలకు సిద్ధంగా ఉన్నామన్నారు. కృష్ణానది లంక గ్రామాల ప్రజలను యుద్ధ ప్రాతిపదికన బయటకు తరలించేందుకు ప్రణాళికతో సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. 21వ తేదీ నాటికి 7 లక్షల క్యూసెక్కులకు మించి వరద నీరు వస్తుందని రివర్ కన్సర్వేటర్ నుంచి అం ఈ వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక ప్రగతిలో భారతదేశం మూడో స్థానంలో నిలుస్తుంది

బాపట్ల,ఆగస్టు13,ప్రభాతవార్త: భారతదేశం 2070నాటికి సూపర్ పవర్ దేశంగా తయారవుతుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బుధవారం బాపట్ల కలెక్టరేట్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జిల్లా కలెక్టర్ వెంకటమురళి, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. భారతదేశం 2047 నాటికి అభివృద్ధి సాధించే దిశగా ప్రధానమంత్రి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. జిల్లాలో 15 లక్షల మంది జనాభా ఉన్నారని జాతి సమైక్యతకు చిహ్నంగా ప్రతి ఒక్కరు ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేయాలని ఆయన చెప్పారు. ఈనెల 15వ తేదీన జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరవుతారన్నారు. ఈనెల 15వ తేదీన పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగే 79వ స్వాతంత్ర్య దినోత్సవానికి ప్రజలందరూ హాజరు కావాలని ఆయన కోరారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఆగస్టు 15న 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా పండుగను ప్రతి ఒక్కరు జరుపు కోవాలని పిలుపునిచ్చారు. జిల్లా ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, డి.ఆర్ డి .ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, ఎక్సైజ్ శాఖ ఈ.ఎస్ వెంకటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.



## ఈపురు పాలెం స్లైట్ కట్ కాలువ మలుపుకు అనుమతి

బాపట్ల,ఆగస్టు13,ప్రభాతవార్త: ఈపురుపాలెం స్ట్రెట్ కట్ కాలువ మలుపుకు అనుమతిస్తూ, రెండు వర్గాల ఆమోదంతో పనులు చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మత్స్య శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు.స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ఈపురుపాలెం స్ట్రెట్ కట్ కాలువ మలుపు పరిష్కార దిశగా లైన్ డిపార్ట్మెంటుతో మరియు రైతు, మత్స్యశాఖ సంఘ సభ్యులతో బుధవారం జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, చీరాల శాసనసభ్యులు ఎం ఎం మాలకొండయ్య, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డ్యూటీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ రొంపేరు కాలువ నుండి వరద నీటిని సముద్రంలోని పంపేందుకు కుడి ఎడమ కాలువలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. కుడి కాలువ వేటపాలెం స్ట్రెట్ కట్టుగా, ఎడమ కాలువ ఈపురుపాలెం స్ట్రెట్ కట్టుగా పిలువబడుతుందన్నారు. ఈపురుపాలెం స్ట్రెట్ కట్టు కాలువ కొంతమేర వంపుకు కావలసిన 1.13 సెంట్లు భూమికి సంబంధించి చట్ట ప్రకారం భూమి కోల్పోతున్న రైతుకు డబ్బు చెల్లిస్తామని, డబ్బు చెల్లింపుకు జిల్లా కలెక్టర్ బాధ్యత తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం నుండి డబ్బు తెప్పించడానికి ఈరోజు నుండే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొంతమేర వంపు పనులు చేపట్టడానికి ఈ రోజున సమ్మతి తెలుపవలసిందిగా స్థలం కోల్పోయిన రైతుని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కోరగా, ఆ రైతు దానికి సమ్మతించినట్లు ఆయన తెలిపారు. ఈరోజు నుండి మత్స్యశాఖ పడవల రాకపోకలకు చర్యలు తీసుకోవాలని, స్థలం కొరకు ప్రతిపాదనలతో పాటు, మత్స్య శాఖ నుండి డబ్బులు రైతు ఖాతాలో జమ చేయుటకు చర్యలు తీసుకోవాలని, జట్టి నిర్మాణానికి శంకుస్థాపన చేసి జట్టి నిర్మాణం చేపట్టాలని, రిటైనింగ్ కు ప్రతిపాదనలు పంపాలని ఆయన మత్స్యశాఖ అధికారికి సూచనలు చేశారు.



ఈ సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, ఈపురుపాలెం స్ట్రెట్ కట్ కాలువ ద్వారా మత్స్యకారులు వారి జీవనోపాధిని కొనసాగించటానికి హక్కు ఉండే విధంగా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. చీరాల శాసనసభ్యులు ఎం ఎం మాలకొండయ్య మాట్లాడుతూ ప్రజల మధ్య వైవిధ్యాలు, సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత అందరపై ఉందని ఆయన అన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డ్యూటీ మాట్లాడుతూ, మత్స్యకారుల కోరిక మేరకు గతంలో వారిపై పెట్టిన కేసులను రద్దు చేశామని ఆయన తెలిపారు. ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, మత్స్యశాఖ డిడి గాలి దేవుడు, డ్రైనేజీ ఎస్సీ మురళీకృష్ణ, సర్వే శాఖ ఏడి కనకరాజు, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాఘవరెడ్డి, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, బాపట్ల ఎమ్మార్వో సలీమా, చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ, మత్స్య శాఖ కమిటీ సభ్యులు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంట పోలాలను పరిశీలించిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల,ఆగస్టు13,ప్రభాతవార్త: బాపట్ల నియోజకవర్గంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.పంట పోలాలన్ని నీట మునిగాయి.దీంతో రైతులు ఎంచేయాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది.ఈ మేరకు బాపట్ల మండలం కంకటపాలెం,జమ్ములపాలెం గ్రామాల్లో నీట మునిగిన పంట పోలాలను రైతులతో కలిసి బుధవారం పరిశీలించారు.బారీ వర్షాల వలన రైతుకు ఏమేరకు నష్టం వాటిల్లుతుంది.అనే విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేయదన్నారు. ప్రకృతి వైపరిత్యాల కారణంగా గత రెండు రోజులుగా రాష్ట్రం మొత్తం భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అనంతరం నీట మునిగిని పంట పోలాలను పరిశీలించారు. మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు,ప్రాథమిక వ్యవసాయం సహకార సొసైటీ చైర్మన్ నక్కల వీర రాఘవయ్య మరియు రైతులు నాయకులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పొన్నూరు, ఆగస్టు 13,ప్రభాతవార్త: ప్రస్తుతం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అంతా అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ కోరారు. ఇప్పటికే వరి పొలాలు నీట మునిగిపోయాయని, లో తట్టు ప్రాంతాలు జలమయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగినా తక్షణమే తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్ ఫోన్ నెం:9866802625కు తెలియజేయాలన్నారు. విఆర్వోలు కూడా వారికి సంబంధించిన గ్రామాల్లో ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు వర్షానికి సంబంధించిన సమాచారాన్ని అందించాలన్నారు. ఎలాంటి ఉపద్రవం సంభవించినా ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలన్నారు. పూరి గుడిసెలు, లో తట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతానికి తరలించాలన్నారు. ప్రజలు కంట్రోల్ రూమ్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.




## వర్ష బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



గుంటూరు విద్య,ఆగష్టు 13,ప్రభాతవార్త : గత రెండు రోజుల నుండి భారీ వర్షాలు గుంటూరు జిల్లాలో చోటు చేసుకోవడంతో కనీవిని ఎరుగని రీతిలో వర్షపాతం నమోదై జిల్లాలోని పలు శివారు ఎస్సీ,ఎస్టీ కాలనీలు నీట మునిగాయని తక్షణం ప్రభుత్వం ఆదుకోవాని స్వర్ణాంధ్ర ఎమ్మార్ ప్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ ప్రభుత్వాని ్న కోరారు.మరో రెండు రోజుల పాటు ఇదే వర్షపాతం నమోదయ్యే అవకాశాలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా రెకా ్కడితే కాని డొక్కాడని ఎస్ ్స,ఎస్టీ నివాసిత ప్రాంత కాలనీలలో పునరావాస కేంద్రాలను ఏరా ్పటు చేయాలని,లోతట్టు ప్రాంతాల నుండి వారిని తరలించి సురక్షిత ప్రాంతాల్లో పునరావాసం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ధర్మకర్తల మండలి ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ

పొన్నూరు, ఆగస్టు 13,ప్రభాతవార్త: పట్టణంలోని ఆలపాటి సుబ్బారాయుడు ధర్మసత్రానికి ధర్మకర్తల మండలి(ట్రస్ట్‌బోర్డు) నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కార్యనిర్వహణాధికారి ఎన్‌విఎన్ మల్లేశ్వరి తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తులను పూర్తిచేసి, అందుకు సంబంధించిన పత్రాలను జత చేసి గుంటూరు దేవాదాయశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి 20రోజుల్లోపు దరఖాస్తులను అందజేయాలన్నారు. ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనల మేరకు నియామకాలు జరుగుతాయన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## కాంగ్రెస్‌కు జవసత్వాలు తెద్దాం!!

పొన్నూరు, ఆగస్టు 13,ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం, జవసత్వాలు తెద్దామని తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మా మహేష్‌కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ మాజీ పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజులు అన్నారు. వీరు ఇరువురు మోపిదేవిలోని ప్రముఖ క్షేత్రమైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందె దిలీప్ వీరికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ జక్కా శ్రీనివాసరావును స్మరించుకున్నారు. జక్కా శ్రీనివాసరావు నిబద్ధత కలిగిన నాయకుడని, అలాంటి నాయకుడి మృతి కాంగ్రెస్ పార్టీ తీరని లోటని చెప్పారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు తెద్దామని, అందుకు అందరం కలిసి పనిచేద్దామని చెప్పారు. దేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అవసరమన్నారు. దేశంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో నడవాలంటే తప్పని సరిగా కాంగ్రెస్ వల్లే సాధ్యమన్నారు. ఈ విషయాన్ని దేశంలోని ప్రజానీకం కూడా గుర్తించారన్నారు. 2029ఎన్నికల్లో కా ంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేపట్టబోతుందని చెప్పారు. పార్టీ పటిష్టత గురించి అందె దిలీప్‌తో చర్చించారు.



## అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

పొన్నూరు, ఆగస్టు 13,ప్రభాతవార్త: ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.జ్యోతిబోసు ఆదేశించారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామంలోని రోడ్లను, కాలువలను, పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. చెత్త సేకరణకు సంబంధించి అమలవుతున్న విధి విధానాలను అడిగి తెలుసుకొన్నారు. తడి,పొడి, హానికర చెత్తలను విడివిడిగా గృహాల నుంచి సేకరించాలన్నారు. చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రాలను ఆయన పరిశీలించారు. త్రాగునీటిని పరిశీలించారు. రక్షిత మంచినీటిని మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించారు. సిఈవో వెంట ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, డిప్యూటీ ఎంపిడిఓ కెఎస్ మల్లికార్జునరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ నాగేశ్వరరావు, గ్రామ పంచాయితీ కార్యదర్శి సునీత, సర్పంచ్ అశోక్‌కుమార్, సచివాలయ సిబ్బంది స్వచ్ఛభారత్ ఎంసీవో శివనాగేశ్వరరావు తదితరులున్నారు.



## ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర

పొన్నూరు, ఆగస్టు 13,ప్రభాతవార్త: భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి పిలుపు మేరకు పట్టణంలో బిజెపి నాయకులు హర్ ఘర్ తిరంగా యాత్ర బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ యాత్ర మునిసిపల్ కార్యాలయం నుండి ప్రారంభమై తహశీల్దార్ కార్యాలయం, గాంధీబొమ్మ సెంటర్, కూరగాయల మార్కెట్ మీదుగా ఐలాండ్ సెంటర్, ఓవర్‌బ్రిడ్జి, చింతలపూడి రోడ్డు,ఎస్పీపీరోడ్డు మీదుగా ఆర్టీసి డిపో వరకు సాగింది. జాతీయ పతాకాలను ద్విచక్రవాహనాలకు తగిలించి ప్లకార్డులు ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలపాల శ్రీనివాసరావు, గోవాడ వెంకటకృష్ణారావు, ఎస్.ఆకాష్, గురుబాలు, తోట జనార్ధనరావు, ఎం.సాంబశివరావు, కె.సాంబశివరావు, భట్టిప్రోలు రామకృష్ణ, గణేష్, గుడివాడ పవన్, గండు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదంలో రూ.3లక్షల ఆస్థి నష్టం

పొన్నూరు, ఆగస్టు 13,ప్రభాతవార్త: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్ని ప్రమాదం సంభవించినట్లు అగ్నిమాపక శాఖాధికారి ప్రసాదరావు తెలిపారు. నేతాజీనగర్‌కు చెందిన భయ్యా మణి కిషోర్‌కు చెందిన గృహం అగ్ని ప్రమాదంలో పూర్తిగా కలిపోయింది. ఇంటిలోని గృహోపకరణాలు, మంచాలు, టేబుళ్ళు, పరుపులు, తదితరాలన్నీ బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.3లక్షల మేర ఆస్థి నష్టం జరిగినట్లు తెలుస్తుంది. అగ్నిప్రమాద విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అందుబాటులో లేకపోవడంతో బాధితులను ఫోన్ ద్వారా పరామర్శించారు. ప్రభుత్వం నుంచి ఏ మేరకు ఆదుకోవాలో ఆ మేరకు ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రమాద స్థలాన్ని టిడిపి నాయకులు పిన్నమనేని కోటేశ్వరరావు, కోట రవిశంకర్, లింగమల్లు మోహన్ తదితరులు సందర్శించి, బాధితులను పరామర్శించారు. అగ్నిమాపకశాఖాధికారులు సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది.




## అన్నదాత సుఖీభవ జాబితా సరిచూడండి
### -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

పొన్నూరు, ఆగస్టు 13,ప్రభాతవార్త: అర్హత ఉన్న రైతులందరికీ న్యాయం చేయాల్సిందేనని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ జాబితపై విఆర్వోలు, వ్యవసాయ అసిస్టెంట్లతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నదాత సుఖీభవ జాబితాలో భూమి లేని వారి పేర్లు కూడా ఉన్నట్లు, ఉన్నవారి పేర్లు లేనట్లు నమోదైయ్యాయన్నారు. వీఆర్వోలు, విఏఏలు సమన్వయంతో పనిచేసి అసలైన జాబితాను రూపొందించాలన్నారు. అదే విధంగా ఆధార్ నెంబర్లు కూడా ఒకరి నెంబర్లు మరొకరికి జాబితాలో నమోదైనట్లు ఉన్నాయన్నారు. ఈ జాబితా ప్రకారం ఇంటింటికి తిరిగి ఆధార్ నెంబర్లు, భూమి ఉన్నవారి రైతుల వివరాలను తప్పని సరిగా నమోదు చేసి నాణ్యమైన జాబితాను అందజేయాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే సహించబోమని హెచ్చరించారు. సమావేశంలో కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు మొగదాటి శ్రీనివాస్, రామారావు తదితరులున్నారు.



## ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో ఉత్సాహంగా "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ

గుంటూరు విద్య,ఆగష్టు 13,ప్రభాతవార్త : ప్రతి పౌరుడు తమ ఇంటిపై సగర్వంగా జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని,జాతీయ సమైక్యతను చాటాలని కళాశాల అధ్యక్షుడు డాక్టర ్ రాయపాటి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్,డాక్టర్ జగదీష్ కె.మద్దినేని సందేశం అందించారు.స్థానిక చౌడవరంలోని ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని జాతీయ జెండాలను చేతబట్టి దేశభక్తి నినాదాలు చేస్తూ తిరంగా ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్,సెక్రటరీ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ,ట్రెజరర్ కొండబోలు కృష్ణ ప్రసాద్ లు మాట్లాడుతూ భారతదేశ గొప్పతనాన్ని వర్ణించడానికి జాతీయ జెండా ఒకఅద్భుత సందేశాత్మక చిహ్నమని పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర,కళాశాల డైరెక్టర్ ఫైనాన్ ్స అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు,కళాశాల వివిధ శాఖల విభాగాధిపతులు,కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్స్,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ్స,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## 3600అడుగుల అతి పొడవైన జాతీయ పతాక ప్రదర్శన

గుంటూరు విద్య,ఆగష్టు 13,ప్రభాతవార్త : గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో భాగంగా వాసవి క్లబ్ గుంటూరు అధ్యక్షులు రాయవరపు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో భారతదేశ జాతీయసమైక్యతను దేశభక్ ్తని ప్రదరి ్శస్తూ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మన దేశ స్ఫూర్తిని చాటుకుంటూ స్వేచ్ఛకు,ఐక్యతకు చిహ్నమైనభారత జాతీయ పతాకాన్ని గౌరవించుకుంటూ 3600అడుగుల అతి పొడవైన జాతీయ పతాక ప్రదర్శన ర్యాలీ జరిగింది.మాస్టర్‌మైండ్స్ మోహన్ సహకారంతో 3000మంది విద్యార్థులతో,వందలాది మంది పౌరులతో ర్యాలీ జరిగింది.ఈ ర్యాలీ ఉదయం 8గంటలకు పలకలూరు రోడ్డులోని చిన్న పలకలూరు మాస్టర్ మైండ్స్ క్యాంపస్ వద్ద భారీ వేదికపై సభా కార్యక్రమం తదుపరి ర్యాలీ ప్రారంభమైంది. ఇరుకుల్ల రామకృష్ణ,వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఆకి రవికృష్ణ,ఇన్‌సె ్పక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఈగల్ టీమ్,ఎస్ సతీష్‌కుమార్,గుంటూరు జిల్లా ఎస్పీ జి.వి.ఎస్.ఎల్ కాంతారావు,చైర్మన్,క్రేన్ గ్రూప్‌ఆఫ్ కంపెనీస్,మట్టుపల్లి శివనాగ మోహన్,అడ్మినిస్ట్రేటివ్ అడ్వైయిజర్ మాస్టర్ మైండ్స్ గుంటూరు,పులికొండ శ్రీనివాసరావు,వి217ఏ జిల్లా గవర్నర్ తదితరులు ఈ త్రివర్ణ పతాక ర్యాలీలో పాల్గొని మన దేశం పట్ల అంకితభావాన్ని దేశభక్తిని చాటుతూ భారతదేశ గరి ్వంచదగ్గ పౌరులుగా నిలిచారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజలను కలుసుకున్న మంత్రి నారా లోకేష్

మంగళగిరి, ఆగస్టు 13, ప్రభాతవార్త : రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజలను కలుసుకున్నారు. నేటి సాయంత్రం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన మంత్రి నారా లోకేష్ ప్రజలను నేరుగా కలుసుకుని వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్జీల త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తానని భరోసా ఇచ్చారు. నారా లోకేష్ స్వయంగా కలుసుకుని సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడంతో ప్రజలు ఆనందంతో వెనుదిరిగారు.

## భారీ వర్షాలకు నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### నగర కమిషనర్ అలీం బాషా..



మంగళగిరి, ఆగస్టు 13, ప్రభాతవార్త :భారీ వర్షాల కారణంగా నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగర పాలక సంస్థ కమిషనర్ అలీం బాషా తెలిపారు. భారీ వర్షాల కారణంగా శిథిలావస్థలో ఉన్న గోడలు, పాత భవనాలు కూలిపోయే ప్రమాదం ఉందని, అదేవిధంగా కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉన్నందున నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షి త ప్రాంతాలకు తరలి వెళ్లాలని కోరారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదకరమైన భవనాలు, గోడలు, స్తంభాలు గుర్తించిన ఎడల సమీపంలోని సచివాలయంలో కానీ, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ నెంబర్లు 70939 12653, 08645295193 కు ఫోన్ చేసి ముందస్తు సమాచారం తెలిపిన యెడల తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని కమిషనర్ అలీం బాషా తెలిపారు.

## మంగళగిరి నియోజకవర్గంలో నారా బ్రాహ్మణి పర్యటన

.మంగళగిరి, ఆగస్టు 13, ప్రభాతవార్త: మంగళగిరి నియోజకవర్గంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. లక్ష్మీ ్మ శారీస్ అండ్ డ్రెస్ మెటీరియల్స్ షోరూమ్ ను దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి ్మతో కలిసి నారా బ్రాహ్మణి





లాంఛనంగా ప్రారంభించారు. నారా బ్రాహ్మణికి పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంగళవాయిద్యాల మధ్య లక్ష్మీ ్మ శారీస్ వారి చేనేత వస్త్ర దుకాణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. షోరూమ్ మొత్తం కలియతిరిగి పరిశీలించారు. జైన్ లకు సంబంధించిన వివరాలను, చేనేతలకు అందుతున్న మద్దతు గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. చేనేతకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు నారా లోకేష్ గట్టి పట్టుదలతో ఉన్నారని, మంగళగిరిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, గోల్డ్ హబ్, లక్ష్మీ ్మ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి, పార్క్ లు వంటి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఈ సందర్భంగా చెప్పారు. అనంతరం చేనేత చీరను కొనుగోలు చేశారు.

**కాజ గ్రామంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన శ్రీమతి నారా బ్రాహ్మణి..**

కాజ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని నారా బ్రాహ్మణి సందర్శించారు. అనంతరం కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో నారా బ్రాహ్మణి సమావేశమయ్యారు. శిక్షణ అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మిషన్ పై వారు కుట్టిన పరిశీలించి మెచ్చుకున్నారు. అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

**మంగళగిరి ఎస్ఎల్ఎన్ కాలనీలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి పార్క్ సందర్శన..**

మంగళగిరి పట్టణం ఎస్ఎల్ఎన్ కాలనీలో 0.35 ఎకరాల్లో రూ.1.06 కోట్లతో మంత్రి నారా లోకేష్ అభివృద్ధి చేసిన శ్రీ లక్ష్మీ ్మ నరసింహస్వామి పార్క్ ను నారా బ్రాహ్మణి సందర్శించారు. పార్క్ మొత్తం కలియతిరిగారు. స్థానిక మహిళలు, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పార్క్ ను చాలా బాగా అభివృద్ధి చేశారన్నారు. అనంతరం సరదాగా పార్క్ లో ఏర్పాటుచేసిన ఊయల ఊగారు.


**ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను పరిశీలించిన నారా బ్రాహ్మణి**

మంగళగిరి పట్టణం శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామి దేవస్థానం దిగువ సన్నిధి వద్ద దివిస్ లేబరేటరీస్ సంస్థ సహకారంతో ఏర్పాటుచేసిన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను నారా బ్రాహ్మణి పరిశీలించారు. అనంతరం శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామి వారి ఎగువ సన్నిధికి భక్తులు వెళ్లేందుకు ఉచితంగా ఏర్పాటుచేసిన ఎలక్ట్రిక్ బస్సును పరిశీలించారు. బస్సులోకి ఎక్కి భక్తులతో సంభాషించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.











**మంగళగిరిలో రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా ఖాజా టోల్‌గేట్‌ను చుట్టిముట్టిన వర్షపునీరు, ఎన్నారై వైద్యశాలకు వెళ్లే రహదారి పూర్తిగా జలమయమైన చిత్రం. మంగళగిరి లోతట్టు ప్రాంతమైన రత్నాల చెరువు ఏరియాలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మునిగిన నివాసాలు. (మంగళగిరి-ప్రభాతవార్త)**

## 'పొగాకు కొనుగోలును వేగవంతం చేయాలి'

పెదనందిపాడు, ఆగస్టు 13 , ప్రభాతవార్త: పెదనందిపాడులో నల్ల బర్లి పొగాకు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించి రైతుల వద్ద ఉన్న మొత్తం పొగాకును కొనుగోలు చేయాలని, లేనిచో ఆందోళనలు ఉధృతం చేస్తామని సి.పి. ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు డిమాండ్ చేశారు.బుధవారం పెదనందిపాడు తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన సి.పి.ఎం. పార్టీ మండల కమిటీ సమావేశంలో పాశం రామారావు మాట్లాడారు. సమావేశానికి సి.పి.ఎం. సీనియర్ నాయకులు జంపని రామారావు అధ్యక్షత వహించారు.సి.పి.ఎం .మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు .సి.పి.ఎం. నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు ,నల్లమోతు రాజేంద్ర ,మర్రి లక్ష్మి ్మ ,ఆన్నలదాసు ఆశీర్వాదం ,పఠాన్ సలీం, కాపు వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పెదనందిపాడు పిఎసిఎస్ అధ్యక్షునిగా బత్తిని వేణు



పెదనందిపాడు, ఆగస్టు 13 , ప్రభాతవార్త: పెదనందిపాడు మండలం లోని పెదనందిపాడు పిఎసిఎస్ చైర్ పర్సన్ గా బత్తిన వేణుగోపాలకృష్ణమూర్తి (బుజ్జి) డైరెక్టర్లుగా నల్లూరి వెంకటేశ్వర్లు, కాంద్రు సత్యవతి లు నియామకమైనట్లు ప్రభుత్వం నుండి ఉత్తర్వులుఅందాయి. సొసైటీ చైర్ పర్సన్ బత్తిని వేణు. డైరెక్టర్లుగా ఎంపికైన నల్లూరి వెంకటేశ్వర్లు. కాండు సత్యవతిలను. మండల పార్టీ నాయకులు. పెదనందిపాడు సొసైటీ సీఈఓ భాస్కరరావు మరియు సిబ్బంది కలిసి అభినందనలు తెలియజేశారు.

## పెదనందిపాడు మండలం టిడిపి పార్టీ అధ్యక్షునిగా రాంబాబు, గ్రామపార్టీ అధ్యక్షునిగా శివరామకృష్ణయ్య



పెదనందిపాడు, ఆగస్టు 13 , ప్రభాతవార్త: పెదనందిపాడు మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా పమిడివారిపాలెం కు చెందిన కోడూరి శ్రీ రఘు రామారావు (రాంబాబు) ఎంపికయ్యారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న టిడిపి మండల అధ్యక్ష పదవి ఎట్టకేలకు ఖరారైంది. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి రామాంజనేయులు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన రాంబాబును పలువురు నాయకులు అభినందించారు. పెదనందిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా రావి శివరామకృష్ణయ్య తిరిగి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను నూతన అధ్యక్షులు సన్మానించారు. కోడూరు రాంబాబు, రావి శివరామకృష్ణయ్య లను మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు జంపని హనుమంతరావు, ప్రత్తిపాడు నియోజకవర్గ నాయకులు దివ్వి నాగరాజు, మదమంచి శ్రీకాంత్, ఆళ్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల మధ్య నిలిచిపోయిన రాకపోకలు

యడ్లపాడు, అగస్టు 13, ప్రభాతవార్త : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండలంలో మంగళవారం రాత్రి నుండి ఎడతెరపని వర్షం పడుతుంది. దీనికారణంగా మండల





పరిధిలోని సొలస, కొత్త సొలస గ్రామాల మధ్య నున్న వాగు పొంగి ప్రవహించటం కారణంగా రెండు గ్రామాల రాక పోకలకు అంతరాయం కలిగింది. అదేవిధంగా మండలంలో పడిన వర్షం మరియు ఇతర ప్రాంతాలలో పడిన వర్షం కారణంగా ఉప్పువాగు ఉధృతంగా ప్రవహించుతుంది. బుధవారం ఉదయం వరకు మండలంలో 26మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యిందని అధికారులు తెలుపుతున్నారు. ఇంకా వర్షపాతం పెరిగితే లోతట్టు ప్రాంతాలలోని పంట పొలాలు నీట మునిగే ప్రమాదంకూడా లేకపోలేదని రైతులు తెలుపుతున్నారు.







**బుధవారం సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అభిమానులు, నాయకులు (సత్తెనపల్లి-ప్రభాతవార్త)**

## పట్టణంలో పలుఅభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మున్సిపల్ చైర్మన్ రాధిక



తెనాలి మునిసిపాలిటీ, ఆగస్టు 13, ప్రభాతవార్త: మున్సిపల్ చైర్మన్ తాడిబోయిన రాధిక పట్టణంలో పలు అధివృద్ధి పనులు ప్రారంభించారు.బుధవారం పురపాలక సంఘం పరిధి లోని 3వ వార్డు నందు ఇటి కాలనీ మెయిన్ రోడ్డు ఎన్టీఆర్ సెంటర్ నుండి నాగమణి కొట్టు వరకు ముప్పై లక్షలతో, నాలుగువందల యాభై మీటర్ల రోడ్డుకు ఇరువైపులా సీసీ డ్రైనేజీ పనుల శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్ పర్సన్, మరియు 26వ వార్డు నందు పదహారు లక్షల అంచనాతో వెటర్నటి హాస్పిటల్ దగ్గర గల ఆర్సీసీ కాల్వర్ట్ పనుల శంకుస్థాపన, అలాగే 20వ వార్డు ఉప్పు బజార్ నందు సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైనేజీ పనుల శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక,ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ శ్రీ.దేసు యుగంధర్ ,19వ వార్డు కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తులు మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ పెంద్యాల వెంకట్రావు, ఖుద్దుస్3వ వార్డు కౌన్సిలర్ ఆవుల కోటయ్య,16 వ వార్డు కౌన్సిలర్ షేక్ ఇస్మాయిల్,డీఇ శ్రీనివాసరావు అసిస్టెంట్ ఇంజనీర్ సూరిబాబు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.అంచనా 38లక్షలు

## తెనాలి ప్రాంతంలో భారీవర్షాలకు నీటమునిగిన పంటపొలాలు

తెనాలి, ఆగస్టు 13, ప్రభాతవార్త: గత రెండురోజులుగా కురుస్తున్న భారీవర్షాల కారణంగా ఐతానగర్ గోలిడొంక,తెలప్రోలు,నేలపాడు, ప్రాంతాల్లో వందలాది ఎకరాల్లో పంటనీట మునిగి రైతులు



దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.నీటమునిగిన పంటపొలాలను జిల్లా వ్యవసాయ అధికారి ఐ. నాగేశ్వరరావు పర్యటించి రైతులకు పలు సూచనలు చేశారు.ఎవరూ ఆందోళన చెందవద్దని,పొలాల నుండి వర్షపు నీటిని బయటకు పంపే ఏర్పాట్లు చేయాలని సూచించారు.మరోరెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని,రైతులు అప్రమత్తంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుధీర్ బాబు,పలువురు రైతులు పాల్గొన్నారు.నీట మునిగిన పంటపొలాలను పరిశీలించిన రైతుసంఘం నాయకులు మాట్లాడుతూ వందలాది ఎకరాల్లో పంటనీటమునిగి రైతులు ఇబ్బందులు పడుతున్నారని,రైతులకు నష్టపరిహారం,ఉచితంగా విత్తనాలు ఇవ్వాలని జిల్లా రైతుసంఘం ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## డ్రోన్ సహాయంతో పేకాడుతున్న వ్యక్తుల అరెస్ట్

తెనాలి, ఆగస్టు 13, ప్రభాతవార్త: రూరల్ మండలంనేలపాడు గ్రామం జగనన్న కాలనీ తూర్పు వైపున గల పొలాల్లో మంగళవారం మధ్యాహ్నం డ్రోన్ సహాయంతో ఫోటోలు వీడియోలు



తీసి,పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి నలభై వేలరూపాయలు సీజ్ చేశారు. నిందితులు తెనాలికి చెందిన వెంకటేష్,కొల్లిపర కు చెందిన భాస్కర్,చక్రాయపాలెం కు చెందిన ఢిల్లీ పోలేశ్వర రావు , బుర్రిపాలెం రోడ్డు బీసీ కాలనీకి ఉగ్గం ఫణి,అత్తోట గ్రామానికి చెందిన ఉమామహేశ్వరరావు, సతీష్ మరియు అర్జున్, కొల్లూరు కి చెందిన విటల్ మొత్తం ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు,తాలూకా పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

## విధ్యార్థులకు నులిపురుగుల మాత్రల పంపిణీ




తెనాలి టౌన్, ఆగస్టు 13, ప్రభాతవార్త: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, కొత్తపేటలోని పురపాలక సంఘ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు (ఆల్బెండజోల్) వేయడం జరిగినది. పురపాలక సంఘ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు ్ననదులు పేట యు పి హెచ్ సి వైద్యులు డాక్టర్ ప్రియాంక తదితరులు పాల్గొని విద్యార్థులకు నివారణ మందులు వేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ యేసు బాబు మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వం ఆల్బెంజల్ మందు బిళ్ళలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.హెల్త్ విజిటర్లు, పుష్పలత,విజయ కుమారి, ఆరోగ్యకార్యకర్తలు శిరోమణి, అక్కమ్మ చంద్రమ్మ,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోకి చేరిన వర్షపునీరు



తెనాలి టౌన్, ఆగస్టు 13, ప్రభాతవార్త: గత రెండురోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు పట్టణంలోని సుల్తానాబాద్ లోఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగాణంలోకి వర్షపునీరు భారీగా చేరింది. వర్షపునీటికి యార్డ్ ఆవరణ లోని ఖాళీప్రదేశం చెరువును తలపిస్తుంది.ఈ కాళీప్రదేశంలోనే గతంలో ఈవెంట్లు,ఎడ్ల బలప్రదర్శన జరిగాయి.చాలామంది వ్యాయామం,వాకింగ్ ఇక్కడే చేస్తుంటారు.దీనితో చాలామంది ఇబ్బంది పడ్డారు.

## అవయవదాన. దినోత్సవం సందర్భంగా అవగాహనా సదస్సు:




తెనాలి టౌన్, ఆగస్టు 13, ప్రభాతవార్త: అఖిలభారత శరీర అవయవ దాన దినోత్సవ సందర్భంగా, వివేక సెంట్రల్ స్కూల్ నందు రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం, అవగాహన సదస్సు ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమాన్ని రోటరీ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, విశిష్ట అతిథిగా వివేక విద్యాసంస్థల అధినేత రావిపాటి వీరనారాయణ, అఖిలభారత శరీర అవయవ దాతల సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కల కిరణ్ బాబు, కార్యదర్శి బొగ్గుల సాంబశివారెడ్డి, రోటరీ కార్యదర్శి గుమ్మడి వెంకట నారాయణ పాల్గొని అవగాహన కల్పించారు. అవయవ దానం చేయటానికి ముందు వచ్చి న క్లబ్ సభ్యులుఈదర వెంకట పూర్ణ చంద్ ని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు గుత్తా వెంకటరత్నం, కన్నెగంటి మురళీకృష్ణ చేతన్ రాజ్ కొఠారి, కె.ల్.జగదీశ్వరాంబ, మల్లాది అర్జున్, కొల్లి రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడి రైతుల సంక్షేమానికి సంగం డెయిరీ కృషి



నూజెండ్ల,ఆగస్టు13,ప్రభాతవార్త: పాడి రైతుల ఆర్థిక అభివృద్ధికి సంఘం డెయిరీ కృషి చేస్తుందని వినుకొండ సంఘం డెయిరీ డైరెక్టర్ గడపూడి ఆంజనేయులు అన్నారు. మండలంలోని ములకలూరు గ్రామంలో పాడి రైతులకు బోనస్ పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం డెయిరీ మేనేజర్ మక్కెన జానకి రామారావు పాల్గొని రూ.8లక్షలు బోనస్‌ను పాడి రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కంచర్ల వెంకటస్వామి,జిల్లామూడి వెంకట్రావు,సూపర్‌వైజర్ గంటా కిరణ్,వేతన కార్యదర్శులు కంచర్ల సుబ్బరామయ్య,కావూరి వెంకటరావు,పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15న మాంసాహార విక్రయాలు నిషేధం



వినుకొండ,ఆగస్టు13,ప్రభాతవార్త: ప్రభుత్వ ఉత్తర్వు మేరకు ఈ నెల 15 స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలో మాంసం విక్రయాలు నిషేధించడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున మాంసం వ్యాపారులు,చికెన్,మటన్,చేపల స్టాల్స్‌ను మూసివే యాల్సిందిగా పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం



నూజెండ్ల, ఆగస్టు 13, ప్రభాతవార్త: మండలంలోని పెద్దవరం గ్రామంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ చిన్న ఆంజనేయులు ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. దేశభక్తి గీతాలు ఆలపించారు. హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ప్రదరి ్శంచి దేశభక్తిని చాటడమే కార్యక్రమం యొక్క ప్రధానోద్ధేశ్యమన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రతి ఒక్కరు ఘనంగా నిర్వహించుకోవాలని చెప్పారు.

## వినుకొండ సీడీపీవోగా వాణి బాధ్యతల స్వీకారం



వినుకొండరూరల్,ఆగస్టు13,ప్రభాతవార్త: వినుకొండ సీడీపీవోగా నూతనంగా కె. వాణి బాధ్యతలు స్వీకరించారు. తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ ప్రాజెక్టు పరిధిలో గ్రేడ్‌వన్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న వాణి పదోన్నతిపై వినుకొండ ప్రాజెక్టు సీడీసీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి వాటి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## విద్యార్థులు చెడువ్యసనాలకు దూరంగా ఉండాలి: సీఐ శోభన్‌బాబు



వినుకొండ,ఆగస్టు13,ప్రభాతవార్త: విద్యార్థులు,యువత మత్తు పదార్థాలకు,మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పట్టణ సీఐ శోభన్‌బాబు అన్నారు. జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పట్టణంలోని జూనియర్ కాలేజి నందు విద్యార్థులకు యాంటీ డ్రగ్స్,యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థునుద్దేశించి సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి విద్యార్థి దశ ఎంతో కీలకమని చెడు స్నేహాలబారిన పడి సమయాన్ని దుర్వినియోగం చేసుకోకుండా అవగాహనతో మెలగాలని చెప్పి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొల్లిపర ఎంఇఓగా వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకారం

కొల్లిపర, ఆగస్టు 13 ,ప్రభాతవార్త : కొల్లిపర మండల ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించిన



ఐ.వెంకటేశ్వర్లను కొల్లిపర మండలం యుటిఎఫ్ శాఖను అభినందనలు తెలిపారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.మల్లేశ్వర రావు, వరప్రతాప్‌కుమార్, కాలేషావలి, సుగుణకుమారి, మరియదాసు, మృత్యుంజయరావు, సత్తార్, మోయినుల్లా తదితరులు ఉన్నారు.

## వరద ఉధృతిపై ఆర్డీఓ సమీక్ష


కొల్లూరు, ఆగస్టు 13 ,ప్రభాతవార్త : ప్రకాశం బ్యారేజికి వరద నేపథ్యంలో కొల్లూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి అన్నిశాఖల అధికారులతో బుధవారం సమీక్ష



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజికి వస్తున్న 3లక్షల క్యూసెక్కుల నీరు కృష్ణానదికి వదలడం జరిగిందని, ఇది గురువారానికి నాలుగు లక్షల క్యూసెక్కులు రావచ్చునని అందు వలన అన్నిశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. కొల్లూరు మండలంలోని కృష్ణానదికి ప్రక్కన ఉన్న ముంపుకు గురయ్యే లంక గ్రామాల గాజులంక, పెసర్లంక, ఆవులవారిపాలెం, పోతార్లంక ఇలాంటి గ్రామాలను గుర్తించి అధికారులు ఆ గ్రామాలకు వెళ్ళి ప్రజలకు సలహాలు, సూచనలు ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం ఇంక నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరద ఉధృతి 7లక్షల క్యూసెక్కులు రావచ్చునని అందు వలన అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. గత ఏడాది వరద అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకుని అవసరమైన చోట సిబ్బందిని మోహరించాలని ఆమె కోరారు. వరద ఉధృతి పెరిగితే రిలీఫ్ సెంటర్‌ను ముందుగానే గుర్తించాలని గ్రామాల్లోని వృద్ధులు, చిన్న పిల్లలు బాలింతలు వారి డేటాను ముందుగానే స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. కరకట్ట మరమ్మత్తులు మైనర్ రిపేర్ల గుర్తించి బాగు చేయాలని ఆమె కోరారు. వరద వస్తే మూడు నెలలకు సరిపోను రైస్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కె.నరసింహారావు, అన్నిశాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 1,025 ఎకరాల పంట నీటమునక

కొల్లూరు, ఆగస్టు 13 ,ప్రభాతవార్త : మండలంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు




కొల్లూరు మండలంలోని అనంతవరం, చినపులివర్రు, కొల్లూరు, క్రాప, రావికంపాడు, ఈపూరు గ్రామాలను కొల్లూరు మండలం మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్రబాబు వ్యవసాయ సిబ్బంది సందర్శించి అధికంగా కురిసిన వర్షాల వల్ల మునిగిన వరి పంటలను సందర్శించి షుమారు ఆయా గ్రామాల్లో 1025ఎకరాలు పంట మునిగిందని మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్రబాబు బుధవారం తెలియజేశారు.

## భారత సేవారత్న నేషనల్ అవార్డు, గౌరవ డాక్టరేట్ అవార్డుకు ఎంపికైన యన్నం సురేష్



కొల్లూరు, ఆగస్టు 13 ,ప్రభాతవార్త : భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన దళిత ఉద్యమకారుడు యన ్నం సురేష్ నేడు పలు అవార్డులను అందుకోనున్నారని యన్నం సురేష్ బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ కళాభారతిలో నీతి ఆయోగ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచే నిర్ధారించబడిన మనం ఫౌండేషన్ వారు 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్చరల్ ప్రోగ్రామ్స్ జి అవార్డు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. యన్నం సురేష్ వివిధ రంగాలలో చేసిన సేవలను గుర్తించి ఈ సంస్థ వారు ఆయనకు భారతసేవారత్న నేషనల్ అవార్డు 2025మరియు గౌరవ డాక్టరేట్ అవార్డు 2025 అందించనున్నారు. యన్నం సురేష్ గత రెండు దశాబ్దాలుగా ఎస్సి, ఎస్టీ, బిసి మైనార్టీల సమస్యలపై పోరాటాలు చేస్తూ మరియు వైపి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్థాయి నుండి మహాసభ వరకు ఉన్న పలు పదవులను నిర్వహించి పలువురి మన్ననలను చూరగొన్నారు. వైపి రావు చారిటబుల్ ట్రస్ట్ పెసర్లంక గ్రామంలో స్థాపించి నేషనల్ పదవులను అలంకరించి అన్నిట పలు అవార్డులను పొందియున్నారు.

## జగన్‌రెడ్డి లిక్కర్ స్కామ్ ...తీగ లాగితే తాడేపల్లి డొంక కదులుతోంది..
### --ఏపిఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్



గుంటూరు క్రైమ్,ఆగష్టు 13,ప్రభాతవార్త : గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణం దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కామ్ అని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ ఆరోపించారు.దేశంలో ప్రకంపనలు రేపిన ఢిల్లీ,చత్తీస్‌ఘడ్ లిక్కర్ స్కామ్ కంటే 10రెట్లు ఎక్కువ ఏపి మద్యం కుంభకోణం అని అన్నారు.మద్యం తయారీ కంపెనీలను తమ గుప్పెట్లో పెట్టుకొని కమీషన్లు ఇచ్చిన కంపెనీలకు మాత్రమే ఆర్డర్లు కట్టబెట్టి,కోట్ల రూపాయలు కొల్లగొట్టారన్నారు.మద్యం కంపెనీల నుంచి కమీషన్లు వసూలు చేయడానికి 7అంచెల వ్యవస్థను అమలు చేశారన్నారు.డిస్టిలరీల నుంచి నగదు రూపంలో ముడుపులు సేకరించి దాచేందుకు మద్యం మాఫియా డెన్‌లను ఏర్పాటు చేశారని ఎద్దేవ చేశారు.కల్తీమద్యం అమ్మి వేలమంది ప్రాణాలు హరించి,లక్షల మందిని అనారోగ్యంతో అస్పత్రిపాలు చేసిన వ్యక్తి జగన్‌రెడ్డి అని మండిపడ్డారు.మద్యం మాఫియా దాచిన మొత్తం సొమ్ము బయటపడితే అట్టపెట్టెలు సరిపోవు.ఈ మద్యం కుంభకోణంలో సూత్రదారులు,పాత్రదారుల ఆస్తులను జప్తు చేసి నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలన్నారు. సిట్‌దర్యాప్తు లోతుకు వెళ్లే కొద్ది సంచలన విషయాలు వెలుగులోనికి వస్తున్నాయన్నారు.

14-8Pg5 Gabbu_14-8Pg5.qxd 8/13/2025 11:27 PM Page 1



# ట్రంప్, మోడీ మధ్య త్వరలో చర్చలు!



## సెప్టెంబర్ 26న అమెరికాకు ప్రధాని మోడీ
## ఐరాస సర్వసభ్యసమావేశంలో ప్రసంగం
## అనంతరం సుంకాల వివాదంపై ట్రంప్‌తో భేటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** భారత్‌తో వాణిజ్యసుంకాలు అధికంగా విధించి వాణిజ్య యుద్ధానికి తెరతీసిన ట్రంప్ ఇపుడు భారత్‌తో సంప్రదింపులకు ఆసక్తిచూపిస్తున్నారు. 50శాతం సుంకాలు విధించి భారత్‌ను చిక్కుల్లోకి నెట్టాలని చూస్తున్న ట్రంప్ మరోవైపు పాకిస్థాన్‌తో దోస్తీకి తహతహలాడుతున్నారు. ఐఎంఎఫ్ రుణమంజూరులో ప్రాధాన్యత ఇవ్వడం, ఆసిమ్‌మునీర్‌కు రెండుసార్లు ఆతిథ్యం ఇచ్చి భారత్‌పై రెచ్చగొట్టే వ్యాఖ్యలను ప్రోత్సహించడం వంటి చర్యలకు పాల్పడుతున్న సంగతి ప్రపంచదేశాలకు తెలిసిందే. మరోపక్క భారత్‌తో చర్చలు సంప్రదింపులకు ఆసక్తిచూపిస్తున్న ట్రంప్‌ను దారిలోకి తెచ్చుకోవాలని భారత్‌సైతం పావులు కదుపుతోంది. కయ్యానికి కాలుదువ్వే వైఖరి లేదని, మిత్రదేశంతో చర్చలు సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలనే చూస్తోంది. ఆదిశగా వచ్చే సెప్టెంబరు 26న న్యూయార్క్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగించేందుకు మోడీ వెళ్తున్నారు. సమితికు చెందిన ఈ ప్రతిష్ఠాత్మక నవమావేశాల సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సహా పలు దేశాల ప్రభుత్వాధినేతలతో భారత ప్రధాని భేటీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రత్యేకించి ట్రంప్ మోడీ భేటీకి అధికారికంగా షెడ్యూల్‌ను ఫిక్స్ చేయించేందుకు భారత విదేశాంగ శాఖ కసరత్తు మొదలుపెట్టిందని సంబంధిత వర్గాలు అంటున్నాయి. డొనాల్డ్ ట్రంప్ కూడా మోదీతో భేటీకి ఆసక్తితోనే ఉన్నారని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ సమావేశం ద్వారా అమెరికాతో ఏర్పడిన పొరపొచ్చాలను తొలగించుకొని, రాజీకి వచ్చే దిశగా భారత్ ప్రయత్నాలు చేసే ఛాన్స్ ఉందని పరిశీలకులు అంటున్నారు. ఒకవేళ ఈ భేటీ సవ్యంగా జరిగితే, అక్టోబరులో క్వాడ్ సదస్సు కోసం భారత్‌కు రావాల్సిందిగా ట్రంప్‌ను ప్రధాని మోడీ ఆహ్వానించే అవకాశం ఉంది. క్వాడ్ కూటమిలో అమెరికా, భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, జపాన్‌లు సభ్యదేశాలుగా ఉన్నాయి. వాస్తవానికి జూన్ నెలలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌తో పాటు భారత ప్రధాని మోడీని వైట్‌హౌస్‌కు ట్రంప్ ఆహ్వానించారు. అయితే ఆ ఆహ్వానాన్ని భారత్ తిరస్కరించింది. మునీర్‌తో కలిసి ట్రంప్‌తో భేటీ అయ్యేందుకు నో చెప్పింది. నాటి నుంచే భారత్ అమెరికా మధ్య గ్యాప్ పెరుగుతూ వచ్చింది. చివరిసారిగా ఈ ఏడాది ఫిబ్రవరిలో వైట్ హౌస్ వేదికగా ట్రంప్‌తో నరేంద్రమోదీ సమావేశమయ్యారు. ఏడు నెలల గ్యాప్ తర్వాత సెప్టెంబరు చివరి వారంలో ఈ ఇద్దరూ మళ్లీ భేటీ కాబోతున్నారు. ట్రంప్ మోదీ భేటీకి సంబంధించిన అజెండాలో భారత్ అమెరికా మధ్య జరగాల్సిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఉండే అవకాశం ఉంది. భారత వ్యవసాయ రంగాన్ని, డైరీ రంగాన్ని అమెరికా కంపెనీల కోసం తెరిచేందుకు భారత్ విముఖంగా ఉంది. అయితే ఆ రంగాల్లోనూ తమ కంపెనీలకు ప్రవేశాన్ని కల్పించాల్సిందే అని అమెరికా వాదిస్తోంది. ఈ విభేదాల వల్లే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఇరుదేశాల నడుమ పలు విడతలుగా చర్చలు జరిగినా, ఏకాభిప్రాయం మాత్రం కుదరలేదు. దీంతో తొలుత భారతదేశానికి చెందిన వస్తు, ఉత్పత్తులపై అమెరికా 25 శాతం అదనపు దిగుమతి సుంకాన్ని విధించింది. ఆ తర్వాత కూడా ట్రేడ్ డీల్‌పై పురోగతి జరగకపోవడంతో ఈ సుంకాన్ని రెట్టింపు చేసి 50 శాతానికి చేర్చింది. ఇది ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానుంది. అంటే భారత్‌పై 50 శాతం సుంకం అమల్లోకి వచ్చిన దాదాపు నెల రోజుల తర్వాత ట్రంప్‌తో మోడీ భేటీ కాబోతున్నారు. ఈ సుంకాలను పూర్వ స్థితికి చేర్చాలని, వాణిజ్య ఒప్పందంపై చర్చలను ముందుకు తీసుకెళ్లాలని అమెరికాను భారత్ కోరే అవకాశం ఉంది. కేంద్ర బిందువుగా రష్యా ముడి చమురు ప్రస్తుతం భారత్‌పై అమెరికా ఆగ్రహం పెరిగేందుకు కారణమవుతున్న మరో ప్రధాన అంశం రష్యా ముడి చమురు. రష్యా నుంచి క్రూడ్ ఆయిల్‌ను కొనే అతిపెద్ద దేశంగా భారత్ ఉండటం అనేది అమెరికాను కలవరపరుస్తోంది. ముడి చమురును కొని భారత్ అందిస్తున్న నిధుల వల్లే ఉక్రెయిన్‌తో నేటికీ రష్యా యుద్ధాన్ని కొనసాగించగలుగుతోంది అనేది అగ్రరాజ్యం అభిప్రాయం. దీనిపై ట్రంప్‌కు మోడీక్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. చౌక ధరకు లభిస్తోందనే ఏకైక కారణంతోనే రష్యా నుంచి ముడి చమురును కొంటున్నామని భారత్ మొదటినుంచీ చెబుతోంది. భారతదేశ ఇంధన భద్రత కోసమే రష్యా ముడి చమురును కొంటున్నాం తప్ప, ఉక్రెయిన్ రష్యా యుద్ధంపై తమకు ఆసక్తి లేదని భారత్ అంటోంది. ఈ అంశాలను వివరించి భారత్‌పై ట్రంప్‌కు ఏర్పడిన దురుద్దేశాలను దూరం చేసేందుకు ప్రధానమంత్రి మోడీ ప్రయత్నించే అవకాశం ఉందని పరిశీలకులు అంటున్నారు.



# బీహార్ సర్‌లో 11 ధృవపత్రాల పరిశీలన మంచిదేకదా!

## పిటిషనర్లకు సుప్రీం బెంచ్ సూటి ప్రశ్నలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** బీహార్‌లో ఓటర్ల జాబితాను సవరించాలనే ఎన్నికల కమిషన్ (నిది) నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాలకంటే ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటర్లకు ప్రయోజనకరంగా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆధార్ మినహా అనేక ఇతర డాక్యుమెంట్లను పరిగణలోకి తీసుకోవడాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. గతంలో బీహార్‌లో నిర్వహించిన రివిజన్‌లో ఏడు ధ్రువీకరపత్రాలను అనుమతించారని, ప్రత్యేక సవరణలో 11 డాక్యుమెంట్లను ఈసీ అనుమతి ఇస్తుందని.. దీన్ని పరిశీలిస్తే ఓటర్లకు అనుకూలంగానే కనిపిస్తుందని ధర్మాసనం తెలిపింది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్నప్పటికీ అనేక పత్రాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా ధర్మాసనం గుర్తు చేసింది. అయితే, ఈ వాదనలతో పిటిషనర్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నా అందరికీ అందుబాటులో లేవని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాస్‌పోర్టులను ఉదహరించారు. బీహార్‌లో కేవలం ఒకటి నుంచి రెండుశాతం మంది వద్దే పాస్ పోర్టులు ఉన్నాయన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం 36లక్షల మందికి పాస్‌పోర్టులు ఉన్నాయని, ఇది మంచి సంఖ్యగానే కనిపిస్తోందని చెప్పింది. ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ తెలిపారు. ఇదిలా ఉండగా పౌరులను చేర్చడం, కానివారిని ఓటరు జాబితా నుంచి మినహాయించడం ఎన్నికల కమిషన్ అధికార పరిధిలోనిదని ధర్మాసనం పేర్కొంది. సర్‌లో ఆధార్, ఓటర్ కార్డును పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమన్న ఈసీ వాదనలను సమర్థించింది. పార్లమెంట్ లోపల, వెలుపల 'సర్' అంశంపై వివాదం పెరుగుతున్న నేపథ్యంలో ఈసీ చేపట్టిన ఈ కార్యక్రమంపై విశ్వాసం కోల్పోవడమే సమస్య అని అంతకు మించి ఏమీ లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.


# కౌన్‌బనేగా కరోడ్‌పతిలో ఆర్మీ అధికారులు!

## యూనిఫామ్‌తో రావడంపై నెట్టింట విమర్శల వెల్లువ

**న్యూఢిల్లీ,ఆగస్టు 13:** ప్రముఖ రియాలిటీ షో ఖికౌన్ బనేగా కరోడ్‌పతిఖీ (కేబీసీ)లో భారత సైనిక అధికారులు పాల్గొనడం వివాదానికి దారితీసింది. పహల్గామ్ దాడి అనంతరం భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన వివరాలు వెల్లడించిన కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఈ షోలో కనిపించడంతో సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేగింది. సాయుధ దళాలను వ్యక్తిగత ప్రచారం (పీఆర్), రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారంటూ నెటిజన్లు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 15న ప్రసారం కానున్న ఈ ప్రత్యేక ఎపిసోడ్‌కు సంబంధించిన టీజర్‌ను నిర్వాహకులు ఇటీవలే విడుదల చేశారు. ఇందులో హోస్ట్ అమితాబ్ బచ్చన్ సైనిక అధికారులకు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రోమోలో కల్నల్ ఖురేషి మాట్లాడుతూ పాకిస్థాన్ పదేపదే ఉగ్ర చర్యలకు పాల్పడుతోంది. దీనికి గట్టిగా బదులివ్వడం అవసరం, అందుకే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని వివరించారు. ఈ ఎపిసోడ్‌లో వీరితో పాటు, భారత నావికాదళంలో యుద్ధనౌకకు కమాండర్‌గా నియమితులైన తొలి మహిళా అధికారి కమాండర్ ప్రేరణా దేవ్‌స్థలే కూడా పాల్గొన్నారు. అయితే, అత్యంత కీలకమైన ఆపరేషన్‌లో పాల్గొన్న అధికారులు ఇలా యూనిఫాంలో ఒక ఎంటర్‌టైన్‌మెంట్ షోలో కనిపించడంపై నెటిజన్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఏ దేశంలోనైనా కీలకమైన సైనిక ఆపరేషన్ తర్వాత అధికారులు ఇలా టీవీ షోలలో పాల్గొనడం చూశామా అన్నారు.



# బ్రిటన్ జైళ్లనుంచి 26 వేలమంది ఖైదీల విడుదల



**లండన్, ఆగస్టు 13:** సుమారు 26 వేల మంది ఖైదీలను బ్రిటన్ సర్కారు విడుదలచేసింది. జైళ్లలో సరిపోను స్థలం లేకపోవడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ప్రధాని కీర్ స్టార్మర్ సాఫ్ట్‌జస్టిస్ కార్యక్రమాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆయన బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటికే బ్రిటన్ జైళ్లలో ఉన్న సుమారు 26 వేల మంది ఖైదీలు రిలీజైనట్లు తెలుస్తోంది. సుదీర్ఘ కాల శిక్షను అనుభవిస్తున్న ఖైదీలు కూడా ఫ్రీ అయినట్లు వెల్లడించారు. ఖైదీలతో జైళ్లు నిండిపోయాయని, జైళ్లను ఫ్రీగా మార్చాలన్న ఉద్దేశంతో సాఫ్ట్ జస్టిస్ ప్రోగ్రామ్‌ను మొదలుపెట్టినట్లు ప్రధాని స్టార్మర్ ఇటీవల తెలిపారు. ప్రభుత్వ డేటా ప్రకారం సెప్టెంబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు 14 ఏళ్లకుపైగా శిక్ష పడిన సుమారు 248 మంది జైళ్ల నుంచి రిలీజయ్యారు. విడుదలైన ఖైదీల్లో 2600 విదేశీయులు కూడా ఉన్నారు. స్టార్మర్ ప్రభుత్వ స్కీమ్ కింద ప్రతి నెల సగటున 3461 మందిని విడుదల చేస్తున్నారు. 40 శాతం శిక్షను అనుభవించిన ఖైదీలను ఎక్కువగా రిలీజ్ చేశారు. అయితే ఈ ఏడాది కాలం పూర్తి అయ్యేలోగా దాదాపు 45 వేల మంది ఖైదీలు జైళ్ల నుంచి విడుదల అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. రిలీజైన ఖైదీలు ప్రధాని స్టార్మర్‌కు థ్యాంక్స్ తెలిపారు. జీవితకాలం లేబర్‌పార్టీ ఓటర్లుగా మిగిలిపోతామన్నారు. కానీ కొందరు ఖైదీలు రిలీజైన వెంటనే మళ్లీ నేరాలకు పాల్పడినట్లు తెలుస్తోంది. జైళ్లలో రద్దీని తగ్గించేందుకే ఖైదీలను విడుదల చేస్తున్నట్లు న్యాయశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.



# బీహార్ బిజెపి నేతలకు రెండేసి ఓట్లు!

## ఆర్జేడి చీఫ్ తేజస్వియాదవ్ ధ్వజం

**పాట్నా,ఆగస్టు 13:** కేంద్ర ఎన్నికల సంఘంపై ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. బీహార్‌లోని బిజెపినేతలు, కార్యకర్తలకు ఒకే అసెంబ్లీ స్థానాల్లో రెండు చొప్పున ఓటరు ఐడీలను ఈసీ జారీ చేస్తోందని ఆయన ఆరోపించారు. విపక్ష నేతలు, కార్యకర్తల ఓట్లను మాత్రం తొలగిస్తోందన్నారు. తద్వారా రాష్ట్రంలోని ఓటరు జాబితాను తారుమారు చేసేందుకు బిజెపితో కలిసి ఈసీ పనిచేస్తోందని తేజస్వి ఆరోపించారు. బుధవారం పట్నాలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంతకుముందు బీహార్ డిప్యూటీ సీఎం విజయ్ సిన్హా గురించి తాము చెప్పామని, ఆ తర్వాతే అది నేరం, తప్పు అని అందరూ చెప్పడం మొదలుపెట్టారని గుర్తుచేశారు. ముజఫర్‌పుర్ మేయర్, ఆమె బంధువులకు రెండు ఓట్లున్నాయని బీహార్‌లోని ముజఫర్‌పుర్ మేయర్, బిజెపి నేత నిర్మలాదేవికి కూడా ఒకే అసెంబ్లీ స్థానంలో 2 ఓటరు ఐడీలు ఉన్నాయని తేజస్వి ఆరోపించారు. వాటిలోనూ సమాచారం భిన్నంగా ఉందన్నారు. నిర్మలాదేవికి చెందిన ఇద్దరు సమీప బంధువులకు కూడా 2 చొప్పున ఓటరు ఐడీలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ సందర్భంగా ఇతర రాష్ట్రాలకు చెందినవారి పేర్లను ఓటరు జాబితాల్లో చేర్చారని తేజస్వి ధ్వజమెత్తారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన తరుణంలో ఇలా జరగడం దారుణమన్నారు. గుజరాత్ ప్రజలు ఇప్పుడు బీహార్ ఓటర్లుగా మారుతున్నారని తేజస్వి చెప్పారు. గుజరాత్ వాస్తవ్యుడైన బీహార్ రాష్ట్ర బిజెపి ఇంఛార్జి భీఖుభాయ్ దల్సానియాకు కూడా పట్నాలో ఓటుహక్కు వచ్చిందన్నారు.

# యశ్వంత్‌వర్మ పై పార్టీల నోటీసును అనుమతించిన స్పీకర్ ఓం బిర్లా

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసించాలంటూ వివిధ పార్టీలు ఇచ్చిన నోటీసును లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. దీంతో ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లయింది. నిబంధనల ప్రకారం ఈ అభియోగాలపై విచారణకు త్రిసభ్య కమిటీని ఆయన నియమించారు. దీనిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, కర్ణాటక హైకోర్టు సీనియర్ న్యాయవాది బి.వి.ఆచార్య ఉన్నారు. 91 సంవత్సరాల ఆచార్య దాదాపు ఆరు దశాబ్దాలుగా న్యాయవాద వృత్తిలో ఉన్నారు. కమిటీ వీలైనంత త్వరలో నివేదిక సమర్పిస్తుందని, అది అందేవరకు న్యాయమూర్తి తొలగింపు ప్రతిపాదన పెండింగ్‌లో ఉంటుందని ఓం బిర్లా ప్రకటించారు. జస్టిస్ వర్మను పదవి నుంచి తొలగించాలని 146 మంది లోక్‌సభ సభ్యులు ప్రతిపాదన సమర్పించారని తెలిపారు. జస్టిస్ యశ్వంత్ వర్మ ఢిల్లీ హైకోర్టులో సేవలందిస్తున్నప్పుడు అధికారిక నివాసంలో మార్చి 14న పెద్ద ఎత్తున నోట్లకట్టలు లభ్యమయ్యాయి. దానిపై అంతర్గత త్రిసభ్య సంఘం విచారణ జరిపింది.

# సుప్రీం తీర్పును పునఃపరిశీలిస్తాం

## చీఫ్‌జస్టిస్ గవాయి



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ఢిల్లీలో తీవ్రమైన సమస్యగా మారిన వీధికుక్కల బెడదపై సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. వీటి వల్ల రేబిస్ మరణాలు పెరుగుతున్నాయని, 8 వారాల్లోపు వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని జస్టిస్ పార్థివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఈ తీర్పుపై పలువురు ప్రముఖులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తీర్పుపై పునరాలోచించాలని కోరతూ చీఫ్ జస్టిస్ కు లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు స్పందించింది. ఈ విషయంలో ప్రజల భద్రతకు, మూగజీవాల హక్కులకు మధ్య కచ్చితమైన సమతుల్యత సాధించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. వీధికుక్కల సమస్యకు భావోద్వేగాలతో కాకుండా హేతుబద్ధమైన పరిష్కారం కనుగొనాలని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. వీధికుక్కల దాడులు, వాటి నియంత్రణకు సంబంధించిన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ మాట్లాడుతూ, సమాజంలో వీధికుక్కలకు ఆహారం పెట్టే జంతు ప్రేమికులు ఉన్నారు, అదే సమయంలో వాటిని చూసి భయపడే సామాన్య ప్రజలూ ఉన్నారు. ఈ సమస్యకు పరిష్కారం కనుగొనేటప్పుడు ఇరువర్గాల వాదనలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. సమస్య తీవ్రతను తాము గుర్తిస్తున్నామని, దీనికి ఒక ఆచరణాత్మకమైన పరిష్కారం కనుగొనడమే లక్ష్యమని తెలిపారు. కొన్ని ప్రాంతాలలో వీధికుక్కలు ప్రజలపై, ముఖ్యంగా పిల్లలపై దాడులకు పాల్పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని ధర్మాసనం పేర్కొంది. అయితే, వాటిని విచక్షణారహితంగా చంపడం కూడా పరిష్కారం కాదని స్పష్టం చేసింది. జంతు జనన నియంత్రణ (ఏబీసీ) నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడంలో స్థానిక సంస్థల పాత్ర కీలకమని గుర్తుచేసింది. ఈ సమస్యను మానవజంతు సంఘర్షణగా చూడకుండా, ఇద్దరికీ ఆమోదయోగ్యమైన మార్గాన్ని అన్వేషించాలని సూచించింది. ఈ అంశంపై ఒక సమగ్రమైన పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు ప్రయత్నిస్తామని చెబుతూ, తదుపరి విచారణను వాయిదా వేసింది. ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా కోర్టు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుని సతీమణి అరెస్టు




**సియోల్, ఆగస్టు 13:** దక్షిణకొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ సతీమణి, మాజీ ఫస్ట్ లేడీ కిమ్ కియోన్ హీని అరెస్టు చేశారు. స్టాక్ మార్కెట్‌లో అవకతవకలు, మోసాలకు పాల్పడినట్లు ఆమెపై ఆరోపణలు ఉన్నాయి. మార్షల్ చట్టం అమలు చేసిన కేసులో ఇప్పటికే మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను జైల్లో వేసిన విషయం తెలిసిందే. సియోల్‌లో సుమారు నాలుగు గంటల పాటు మాజీ ఫస్ట్ లేడీ కిమ్‌ను విచారించారు. తాను ఏ తప్పు చేయలేదని ఆమె పేర్కొన్నారు. కానీ కోర్టు మాత్రం అరెస్టు వారెంట్ జారీ చేసింది. సాక్ష్యాధారాలను తారుమారు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో కోర్టు ఆ ఆదేశాలు ఇచ్చింది. గతంలో కూడా మాజీ దేశాధ్యక్షులను జైలుకీడ్చిన ఘటనలు ఉన్నాయి.

# నిన్న ఆసిఫ్‌మునీర్.. నేడు ప్రధాని షరీఫ్!

## సింధుజలాలపై నోరుపారేసుకుంటున్న పాక్ ప్రముఖులు

**ఇస్లామాబాద్, ఆగస్టు 13:** సింధు నదీ జలాల విషయంలో భారత్, పాకిస్థాన్ మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. తమ దేశానికి చెందిన ఒక్క నీటి చుక్కను కూడా శత్రువులు లాక్కోలేరని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా భారత్‌ను ఉద్దేశించి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మా నీటిని అడ్డుకుంటామని బెదిరిస్తే, ఒక్క చుక్కను కూడా మీరు తీసుకోలేరని గుర్తుంచుకోండి. అలాంటి ప్రయత్నం చేస్తే గట్టి గుణపాఠం చెబుతామని వ్యాఖ్యానించారు. పహల్గామ్‌లో 26 మంది పౌరుల మృతికి కారణమైన ఉగ్రదాడి జరిగిన మరుసటి రోజైన ఏప్రిల్ 23న, 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. నీటి ప్రవాహాన్ని అడ్డుకునే ఏ ప్రయత్నాన్నైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని పాకిస్థాన్ పలుమార్లు స్పష్టం చేసింది. కేవలం ప్రధాని మాత్రమే కాకుండా, పాక్ సైన్యాధిపతి జనరల్ అసిమ్ మునీర్ కూడా తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. అమెరికాలోని ఫ్లోరిడాలో ప్రవాస పాకిస్థానీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత్ డ్యామ్ కట్టే వరకు వేచి చూస్తాం, కట్టిన తర్వాత దాన్ని నాశనం చేస్తాం. సింధు నది భారతీయుల కుటుంబ ఆస్తి కాదని హెచ్చరించారు. పాక్ సైన్యాధిపతి వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. పాకిస్థాన్ పదేపదే అణు బెదిరింపులకు పాల్పడటం వారి నైజమని, ఉగ్రవాద గ్రూపులతో అక్కడి సైన్యం కుమ్మక్కైందనడానికి ఇదే నిదర్శనమని పేర్కొంది. ఇటువంటి బెదిరింపులకు భారత్ తలొగ్గదని, దేశ భద్రత కోసం అన్ని చర్యలూ తీసుకుంటుందని స్పష్టం చేసింది. స్నేహపూర్వక దేశమైన అమెరికా గడ్డపై నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం విచారకరమని కూడా తెలిపింది. ఇదే అంశంపై



పాక్ మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో చేసిన వ్యాఖ్యలకు బీజేపీ నేత, నటుడు మిథున్ చక్రవర్తి ఘాటుగా బదులిచ్చారు. శాంతిని ప్రేమించే పాక్ ప్రజలతో తమకు ఎలాంటి విరోధం లేదని, కానీ అక్కడి ప్రభుత్వ పెద్దలకే తమ హెచ్చరిక అని ఆయన స్పష్టం చేశారు.

# సంక్షిప్తంగా..

## భారత్, చైనా మధ్య నేరుగా విమాన సర్వీసులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** దాదాపు ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్ చైనా దేశాల మధ్య డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసెస్ పునఃప్రారంభం కాబోతున్నాయి. భారత్‌చైనా మధ్య నిలిచిపోయిన విమాన సర్వీసులను సెప్టెంబర్ నెలలో పునరుద్ధరించే అవకాశం ఉందని బ్లూమ్‌బర్గ్ నివేదిక వెల్లడించింది. ఎయిర్ ఇండియా, ఇండిగో తదితర విమానయాన సంస్థలు చైనాకు సర్వీసులను నడిపేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించినట్లు తెలిపింది. గల్వాన్ లోయలో 2020లో జరిగిన సైనిక ఘర్షణలతో భారత్‌చైనా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఆ సమయంలోనే రెండు దేశాల మధ్య డైరెక్టుగా నడిపే విమాన సర్వీసులను రద్దుచేశారు. అదేవిధంగా చైనాకు సంబంధించిన పలు యాప్‌లను భారత్ నిషేధించింది. చైనా పెట్టుబడులపై కూడా కేంద్ర ప్రభుత్వం సుముఖత చూపలేదు. చైనా దిగుమతులపై భారత్ కఠిన ఆంక్షలు విధించింది. అయితే ఇటీవలి కాలంలో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించే దిశగా చర్యలు కొనసాగించడంతో సానుకూల సంకేతాలు కనిపిస్తున్నాయి.

## ఐర్లాండ్‌లో మరో జాత్యంహంకార దాడి

డబ్లిన్, ఆగస్టు 13: డబ్లిన్‌లోని ఫెయిర్‌వ్యూ పార్క్‌లో ఆదివారం సాయంత్రం 5:30 గంటల సమయంలో ఒక భారతీయుడిపై ముగ్గురు టీనేజర్లు దాడి చేశారు. ఈ ఘటనలో బాధితుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడికి ఆసుపత్రిలో ఎనిమిది కుట్లు వేయాల్సి వచ్చింది. బాధితుడు తన అనుభవాన్ని వివరిస్తూ, నేను పార్క్ నుంచి ఇంటికి నడుస్తుండగా, ఒక టీనేజర్ ఎలక్ట్రిక్ స్కూటర్‌పై వచ్చి నా కడుపులో తన్నాడు. నేను దూరంగా వెళ్లడానికి ప్రయత్నించగా, మరో ఇద్దరు వచ్చి నన్ను కొట్టడం ప్రారంభించారు. నేను నేలపై పడిపోయిన తర్వాత కూడా వారు నాపై దాడి కొనసాగించారు. ఒక వ్యక్తి తన మెటల్ వాటర్ బాటిల్‌తో నా కంటి మీద కొట్టాడని తెలిపాడు. ఈ ఘటన సమయంలో అక్కడ ఉన్న కొంతమంది చూస్తూ ఉన్నారే తప్ప జోక్యం చేసుకోలేదని, అయితే ఇద్దరు టీనేజ్ యువకులు తనకు సహాయం చేసి పోలీసులకు సమాచారం అందించారని బాధితుడు చెప్పాడు. ప్రస్తుతం ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కామన్‌వెల్త్ క్రీడల నిర్వహణకు భారత్ బిడ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** 2030 కామన్వెల్త్ క్రీడల ఆతిథ్యం దిశగా భారత్ ఒక కీలక ముందడుగు వేసింది. ఈ మెగా క్రీడల నిర్వహణకు భారత్ దాఖలు చేయనున్న బిడ్‌కు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధికారికంగా ఆమోదముద్ర వేసింది. బుధవారం జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో (ఎస్‌జీఎం) ఈ మేరకు ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరాన్ని ప్రధాన వేదికగా ప్రతిపాదిస్తూ ఈ బిడ్‌ను సిద్ధం చేస్తున్నారు. ఈ పోటీ నుంచి కెనడా వైదొలగడంతో 2030 కామన్వెల్త్ క్రీడల ఆతిథ్య హక్కులను పొందేందుకు భారత్‌కు అవకాశాలు గణనీయంగా మెరుగుపడ్డాయి. ఇప్పటికే ప్రాథమిక ఆసక్తిని వ్యక్తం చేసిన భారత్, తుది బిడ్ పత్రాలను ఆగస్టు 31 లోపు సమర్పించాల్సి ఉంది. ఈ క్రీడల నిర్వహణకు అయ్యే పూర్తి ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని ఐఓఏ స్పష్టం చేసింది. ఈ సమావేశం అనంతరం ఐఓఏ జాయింట్ సెక్రటరీ కల్యాణ్ చౌబే మాట్లాడుతూ, జనరల్ హౌస్ ఈ ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించింది.

## ఎదురు కాల్పుల్లో భారత్ జవాను మృతి

**ఉరి, ఆగస్టు 13:** జమ్మూకశ్మీర్‌లోని ఉరి సెక్టార్ సమీపంలో ఇవాళ ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. నియంత్రణ రేఖవద్ద జరిగిన కాల్పుల్లో ఓ సైనికుడు మృతిచెందాడు. ఇండియా, పాక్ సైనిక దళాలు ఫైరింగ్‌కు దిగాయి. చొరబాటు యత్నాన్ని ఆపే సమయంలో ఈ ఘటన జరిగింది. ఆర్మీ వర్గాల ప్రకారం ఈనెల 12వ తేదీ రాత్రి కొందరు చొరబాటుకు ప్రయత్నించారు. అయితే రెగ్యులర్‌కు భిన్నంగా ఈ చొరబాటు సాగినట్లు చెబుతున్నారు. చొరబాటు దారులకు అండగా పాకిస్థాన్ ఆర్మీ ఫైరింగ్ జరిపినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ బోర్డర్ యాక్షన్ టీమ్‌లు ఈ ప్రయత్నానికి సహకరించినట్లు స్పష్టమవుతోంది. చొరబాటు జరిగే సమయంలో ఎదురుకాల్పులు జరిగాయి. ఆ సమయంలో గాయపడ్డ జవాను ప్రాణాలు కోల్పోయాడు.



14-08pg6exHMNWJQEP 10 Pg_14-08pg6exHMNWJQEP.qxd 8/14/2025 12:05 AM Page 1





## అక్టోబర్ 7న పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం

**విజయనగరం, ఆగస్టు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం ఖరారయ్యింది. అక్టోబరు 6న అమ్మవారి తొలేళ్ల ఉత్సవం, 7న సిరిమానోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శిరీష, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు ప్రకటించారు. అమ్మవారి దేవస్థానం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఉత్సవ వివరాలను వెల్లడించారు. పైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు సెప్టెంబరు 12న పందిరాటతో శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఆరోజున చదురగుడి వద్ద ఉదయం 9.30 గంటలకు, వనం గుడివద్ద 11 గంటలకు పందిరి రాట వేస్తామని చెప్పారు. అదే రోజున అమ్మవారి మండల దీక్ష, ఉదయం 8 గంటలకు చదురగుడి వద్ద ప్రారంభిస్తామన్నారు. అక్టోబరు 2న అర్ధమండల దీక్ష ప్రారంభమవుతుందన్నారు. 6వ తేదీ సోమవారం తొలేళ్ల ఉత్సవం, 7వ తేదీ మంగళవారం సిరిమానోత్సవం జరుగుతుందని తెలిపారు. పెద్ద చెరువులో 14న తెప్పోత్సవాన్ని, 19వ తేదీ ఆదివారం కలశజ్యోతి ఊరేగింపు వనం గుడివద్ద సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు.

21వ తేదీన ఉయ్యాల కంబాల ఉత్సవాన్ని నిర్వహిస్తామని, 22న చండీహోమం, పూర్ణాహుతితో పైడిమాంబ ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. అదేరోజు అమ్మవారి దీక్షదారులు దీక్ష విరమణ చేస్తారని చెప్పారు.

## రైళ్ల ఆపరేషన్ ఈగిల్ ద్వారా భారీగా గంజాయి,చాక్లెట్లు స్వాధీనం : డిజిపి హరీష్ కుమార్ గుప్తా

### - ఈగల్ జరిపిన ఆపరేషన్ లో 43 కేజీల గంజాయి, 436 గంజాయి చాకెట్లు స్వాధీనం

**విజయవాడ, ఆగస్ట్ 13, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా రైళ్ల ద్వారా గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ చేపట్టిన "ఆపరేషన్ ఈగల్" వరుస విజయాలు సాధిస్తుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. ఏజెన్సీ ఏరియాలో గంజాయిపై ఉక్కుపాదం మోపి, గంజాయి ఉనికే రాష్ట్రంలో లేకుండా చేసామన్నారు. గంజాయి స్మగ్లర్లు ప్రత్యామ్నాయ మార్గాల వైపు దృష్టి సారించామన్నారు., సరిహద్దు రాష్ట్రమైన ఒరిస్సా నుండి రైళ్ల ద్వారా రాష్ట్రం మీదుగా గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న నేపథ్యంలో, వారిని లక్ష్యంగా చేసుకుని ఈగల్ ఐజీపీ ఆకే రవికృష్ణ నేతృత్వంలో, జీఆర్పీ, ఆర్పీఎఫ్, సీఆర్పీఎఫ్ స్థానిక పోలీసుల సమన్వయంతో చేపట్టిన "ఆపరేషన్ ఈగల్" ద్వారా రాష్ట్రంలోని వివిధ రైల్వే స్టేషన్లలో గంజాయి.గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.53 రైళ్లలో ఈగల్ జరిపిన ఈ ఆపరేషన్ లో 43 కేజీల గంజాయి, 436 గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకోని 10 ఎన్డీపీఎస్ కేసులు నమోదు చేసి 10 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. కోరమండల్ ఎక్స్ ప్రెస్ (12841) విజయవాడలో 445 గ్రాముల (79 గంజాయి చాక్లెట్లు) స్వాధీనం, బీహార్ కు చెందిన ఒకరిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. రాయఘడ గుంటూరు ఎక్స్ ప్రెస్ (17244) విజయనగరం.4.3 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని కర్నూలుకు చెందిన ముగ్గురి అరెస్ట్ చేసామన్నారు. కోర్బా విశాఖపట్నం ఎక్స్ ప్రెస్ (18517) విజయనగరం.15.8 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని రాజస్థాన్, ఢిల్లీకి చెందిన ఇద్దరి అరెస్ట్ చేసామన్నారు.ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ ఎక్స్ ప్రెస్ (20853) తెనాలిలో 107 గంజాయి చాక్లెట్లు స్వాధీనం. కోరమండల్ ఎక్స్ ప్రెస్ (12841) విజయవాడలో 220 గ్రాములు (40 గంజాయి చాక్లెట్లు) స్వాధీనం చేసుకుని ఝార్ఖండ్ కు చెందిన వ్యక్తి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వివేక్ ఎక్స్ ప్రెస్ (22851) ఒంగోలులో 3.72 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. టాటానగర్ ఎర్ణాకులం ఎక్స్ ప్రెస్ (18189) గూడూరులో 12 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని తమిళనాడుకు చెందిన ఒకరి అరెస్ట్ చేసామన్నారు. కొత్తవలస రైల్వే స్టేషన్, ప్లాట్ ఫామ్ రెండులో 1.133 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్ట్ చేసారు. కొత్తవలస రైల్వే స్టేషన్, ప్లాట్ ఫామ్‌లో 26.289 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈ కేసులో నిందితుడు పరారీలో ఉన్నాడన్నారు.ప్రశాంతి ఎక్స్ ప్రెస్ (18463) అనంతపురంలో 1050 గ్రాముల (210 గంజాయి చాక్లెట్లు) స్వాధీనం చేసుకుని ఒడిశాకు చెందిన వ్యక్తి అరెస్ట్ చేసామన్నారు. ఆపరేషన్ ఈగల్ అమలు ద్వారా రైల్వే మార్గంలో మత్తు పదార్థాల రవాణా నెట్వర్క్ లపై పటిష్ట పర్యవేక్షణ, నిఘా ద్వారా గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడం జరిగిందన్నారు. రైళ్ల ద్వారా ఒడిశా నుండి ఇతర రాష్ట్రాలకు తరలి వెళుతున్న గంజాయిని అడ్డుకోవడంలో ఈ ఆపరేషన్ కీలకపాత్ర పోషించిందని డీజీపీ అన్నారు. ఒడిశా నుండి ఆంధ్రప్రదేశ్ మీదుగా బీహార్, ఢిల్లీ, తమిళనాడు, ఝార్ఖండ్ కు అక్రమంగా స్మగ్లింగ్ చేస్తున్న గంజాయి నెట్ వర్క్ మీద పెద్ద ఎత్తున విజయం సాధించడం జరిగిందని డీజీపీ తెలిపారు.

ఈ ఆపరేషన్ నిరంతరం కొనసాగుతుందని అన్నారు.

ఈ ఆపరేషన్ లో పాల్గొన్న పోలీసు సిబ్బంది. అధికారులను డీజీపీ ఈ సందర్భంగా అభినందించారు.




## ప్రభుత్వానికి వంత పాడుతున్న ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల పరిస్థితి ఏమిటి?

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజం

**అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో పనిచేసే కొందరు అధికారులు, ప్రజాప్రతిథులు అడ్డు అదుపు లేకుండా పనిచేస్తున్నారని, గత ప్రభుత్వంలో పనిచేసిన కొందరు ఐఎఎస్, ఐపీఎస్‌లపై ఇప్పుడు కేసులు పెట్టారని విషయాన్ని గుర్తు పెట్టుకోకుండా ఇప్పుడు కూటమీ ప్రభుత్వంలో కొందరు అధికారులు అదే రూట్లో వ్యవహరించడంలో అర్థం ఏమిటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వంలో పనిచేసే అధికారులు, కొందరు ప్రజాప్రతినిధులు చట్టానికి అతీతులుగా పనిచేస్తున్నారని వీరి మూలంగా రాష్ట్ర ప్రజలు భయాందోళనలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దౌర్జన్యాలు, ఆ క్రమలకు పాల్పడుతుంటే కూటమి ప్రభుత్వం ఎందుకు మోనంగా ఉందని ఆయన విమర్శించారు. బుధవారం అనంతపురంలో సిపిఐ జిల్లా 25వ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా మహాసభ ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 1952 నుండి అనంతపురం జిల్లాలో ఎమ్మెల్యేలుగా గెలిచిన ఎంతోమంది కమ్యూనిస్టులు, కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల మహనీయులు గెలుపొందారని వారంతా అభివృద్ధి, ప్రజా సంక్షేమ అభివృద్ధి బాటలు వేశారని అయితే కూటమి ప్రభుత్వంలో గెలిచిన అనంతపురం ఎమ్మెల్యే బరితెగించారని కబ్జాలు, రౌడీయిజం, ధగాకోరుకు పాల్పడే వాటికి పూనుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. నగరంలో పేదలు, మధ్యతరగతి ప్రజలు జీవించే హక్కు కూడా కోల్పోతున్నారని ఆందోళన చెందారు. స్థానిక ఎమ్మెల్యే అనుచరులమంటూ చెప్పుకుని, పబ్లిక్‌గా దందాలు చేస్తూ భూకబ్జాలు చేస్తూ భయాందోళనలు రేకెత్తిస్తున్నారని దీనికి పోలీస్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రశాంత వాతావరణం కల్పించాల్సిన ఐఎఎస్, ఐపీఎస్‌లు ఎక్కడున్నారని నిలదీశారు. సుపరిపాలన తొలి అడుగు అంటూ చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తుంటే తొలి ఏడాదిలోనే అనంతపురంలో కబ్జాలు దందాలు చేస్తుంటే ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అధికార పక్షానికి వంతుపాడి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన ఆరుగురు ఐపీఎస్‌లు కేసులు ఎదుర్కొంటున్నారని డిజి ర్యాంకు ఆరు మంది అధికారులు జైలుకెళ్లడం బాధగా లేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు కూడా అధికార పక్షానికి వంతు పాడుతున్న ఐఎఎస్, ఐపీఎస్‌లు జ్ఞానోదయం కలిగి చట్టానికి దగ్గరగా పనిచేయాలని సూచించారు.

చంద్రబాబు నాయుడు వైఖరిలో మార్పు రాకపోతే ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీ కనుమరుగవుతుందన్నారు.

## నిరతాన్న ప్రసాద వితరణకు విరాళం



దాతలకు అమ్మవారి చిత్రపటం ప్రదానం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 13, ప్రభాతవార్త** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో నిర్వహించే నిత్యాన్నదాన ప్రసాద వితరణకు కర్ణాటక రాష్ట్రం బెంగుళూరుకు చెందిన పిల్లా రవి దంపతులు రూ.2,00,000/లు విరాళమును ఆలయ అధికారులకు అందించారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాటు చేసి, దర్శనానంతరం వేదపండితులచే వేదాశీర్వచనం, స్వామి అమ్మవార్ల వస్త్ర ప్రసాదం, అమ్మవారి చిత్రపటం అందచేశారు.

## గిరిజన మహిళపై ఎస్సై రాజశేఖర్ లైంగిక వేధింపులు

### - కోరిక తీర్చమని రాత్రివేళల్లో వీడియో కాల్స్

**అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం పట్నం పోలీస్‌స్టేషన్ ఎస్ఐ రాజశేఖర్ వికృత చేష్టలు పోలీస్ శాఖలో విమర్శలకు దారితీసింది. ఒక మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడిన సంఘటనలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న విచారణకు ఆదేశించడంతోపాటు ఎస్సైని విధుల నుంచి తప్పించి వీఆర్ పంపడం చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన సంబంధించి వివరాల్లోకెళ్తే ... న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు గిరిజన మహిళ వెళ్తే ఆ గిరిజన మహిళను ఎస్సై రాజశేఖర్ వేధింపులకు గురిచేశాడు. నా కోరిక తీరిస్తే నీ జీవితం అందలం ఎక్కిస్తానని నీకు నీ భర్తకు ఇబ్బందులు తప్పవని ఎస్సై బెదిరించాడని ఆవేదన వ్యక్తం చేసింది. ముదిగుబ్బ మండల పరిధిలోని పట్నం పోలీస్ స్టేషన్ గరువు తాండ గ్రామానికి చెందిన ఒక గిరిజన మహిళ తన బంధువుల సమస్యపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా మీ సమస్య తీరుస్తాను మీ ఫోన్ నెంబరు ఇవ్వండి అంటూ నంబర్ తీసుకొని అప్పటి నుండి రోజు మహిళను లొంగ తీసుకునేందుకు మాట మాట కలుపుతూ వచ్చాడు. గత రెండు నెలలుగా ఆ మహిళను వేధిస్తూ వచ్చాడు. వేధింపులు ఎక్కువ కావడంతో తన భర్తకు విషయం తెలపడంతో అతను ఎస్ఐ రాజశేఖర్‌కు ఫోన్ చేసి ఇలాంటి అసభ్యకర మాటలను మాట్లాడవద్దు అంటూ నీ బుద్ధి మార్చుకోండి అంటూ హెచ్చరించడంతో అతనికి గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిపారు. అయితే అతను రక్షక భటుడు అనే పదాన్ని మర్చి రాత్రిపూట వీడియో కాల్స్ చేసి తను న్యూడ్ వీడియోలను

ఆ మహిళకు చూపించాడు ఆ మహిళ ఎస్సై రాజశేఖర్ చేసిన వీడియో కాల్‌ను రికార్డ్ చేశారు. ఎస్సై పై చర్యలు తీసుకోవాలంటూ ఆ గిరిజన మహిళ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న కలిసి ఫిర్యాదు చేశారు. బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన ఎస్సై రాజశేఖర్ ఇలాంటి ప్రవర్తన పోలీసు వ్యవస్థకే మచ్చ లాంటిది అన్నారు. పోలీస్‌స్టేషన్ ఒక దేవాలయం లాంటిది అంటూ ఉన్నతాధికారులు పదే పదే చెప్తూ ఉంటారు.

## లిక్కర్ స్కాం నిందితులకు మళ్లీ రిమాండ్ పొడిగింపు

### - హడావిడి చేసిన చెవిరెడ్డి భాస్కరరెడ్డి

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ స్కామ్ కేసులోని 12 మంది నిందితులకు ఏసీబీ కోర్టు మరోసారి రిమాండ్ పొడిగించింది. ఆగస్ట్ 26వ తేదీ వరకు వీరికి రిమాండ్ పొడిగిస్తున్నట్లు ఏసీబీ కోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. అనంతరం నిందితులను కోర్టు నుంచి పోలీసులు జైలుకు తరలించారు. ఆ క్రమంలో వారిని జీపు ఎక్కించే క్రమంలో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మరోసారి హడావుడి చేశారు. తానేమీ తప్పు చేయలేదని.. అన్యాయంగా తనను ఈ కేసులో ఇరికించారంటూ చెవిరెడ్డి ఆవేశంతో బిగ్గరగా అరిచారు. అక్రమంగా తమపై కేసులు పెట్టిన అధికారులు తప్పకుండా శిక్ష అనుభవిస్తారంటూ మండిపడ్డారు. తాను బ్రాహ్మణ పిల్లల కోసం వేద పాఠశాలను నడుపుతున్నానని పేర్కొన్నారు. అంతేకాకుండా మొదటి నుంచీ తాను మద్యానికి దూరమని స్పష్టం చేశారు. తాను మద్యం ముట్టను.. విక్రయించను.. విక్రయించలేదంటూ చెవిరెడ్డి బిగ్గరగా వ్యాఖ్యలు చేశారు.తమపై రాజకీయంగా కక్ష ఉంటే మరో కేసు పెట్టండంటూ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సవాల్ విసిరారు. తాను చిన్ననాటి నుంచి దూరం పెట్టిన మద్యం కేసును తనపై మోపడం అన్యాయమన్నారు. ఈ ప్రభుత్వ పెద్దలు తప్పు చేశారని విమర్శించారు. దానిని కప్పిపుచ్చుకునేందుకు ఇంకో తప్పు చేస్తున్నారని ఆరోపించారు. భగవంతుడు అన్నీ చూస్తూ ఉంటాడు.. తప్పకుండా తగిన శిక్ష అనుభవిస్తారంటూ కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి నిప్పులు చెరిగారు. సీటలిక్కర్ కేసులోని 12 మంది నిందితులను ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు హాజరుపరిచారు. ఈ క్రమంలో కోర్టులో రాజ్ కసిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సిట్ అధికారులపై విమర్శలతో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లో లిక్కర్ కేసులో భాగంగా సిట్ సీజ్ చేసిన రూ.11 కోట్లపై తనకు అనుమానాలు ఉన్నాయని రాజ్ కసిరెడ్డి కోర్టులో వాదించారు. అధికారులు రూ.11 కోట్ల విషయంలో.. ఆధారాలు ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. కాల్ డేటా రికార్డ్స్‌ను స్వచ్ఛంద సంస్థతో విచారణ జరిపితే.. అసలు విషయం బయటకు వస్తాయని కోర్టుకు విన్నవించుకున్నారు. సీబీఐ, సిట్ కలిసి ఆధారాలను ధ్వంసం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. గతంలో కూడా సిట్ అధికారులపై రాజ్ కసిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. తనకు బెయిల్ రాకుండా అడ్డుకునేందుకు సిట్ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.

## ప్రజాస్వామ్యంలో ప్రజలే లీడర్లు

### మంత్రి పయ్యావుల కేశవ్



**సచివాలయం,ఆగష్టు 13,ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే లీడర్లని వారు ఇచ్చే తీర్పును ఆమోదించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధ పడాలని రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ పులివెందుల్లో ప్రజాస్వామ్యంగా ఎన్నికలు జరిగాయని,అక్కడి ప్రజలు పండుగ చేసుకుంటున్నారని దీంతో ప్రజలకు భయం పోయి జగన్‌కు భయం మొదలైందన్నారు.పులివెందుల ప్రజలు 11మందికి ఇచ్చిన తీర్పును మీరు ఆమోదించలేదన్నారు.భవిష్యత్తులో వచ్చే తీర్పులను కూడామీరు ఆమోదించేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు.పులివెందుల్లో జడ్పెటీసీ ఉప ఎన్నికలు జరుగుతుంటే తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రకంపనాలు వస్తున్నాయి.మాజీ సీఎం జగన్మోహనరెడ్డి నిరాశతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడని ఎద్దేవ చేశారు. వైసీపీ క్యాడర్ పార్టీని వదిలిపోతున్నారని ప్రజలు ఛీ కొడుతున్నారని పేర్కొన్నారు.జగన్ లిక్కర్ స్కామ్ పరిణామాలతో గత మూడు మాసాల నుంచి ఆందోళన చెందుతున్నాడన్నారు.ఆయన పదవీకాలంలో మొదటి మూడేళ్ళలో మూడుసార్లు,చివరి సమయంలోరెండుసార్లు పాత్రికేయులు సమావేశాల నిర్వహించారని తెలిపారు.ఎస్ఈసి ని నిమ్మలగడ్డ రమేష్‌పై వ్యక్తిగత దూషణలు చేయడానికి ఒక ప్రెస్ మీట్ పెట్టాడన్నారు.కానీ ఆయన ఇప్పుడు ప్రతిరోజూ పాత్రికేయుల సమావేశాలు పెడుతూ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారు.ఆయన సీఎంగా ఉన్నప్పుడు 2020లో కడపలో 79శాతం జెడ్పిటీసీలు,76శాతం ఎంపిటీసీలు ఏకగ్రీవంగా జరిగాయంటే ఆయన పిరియడ్ లో ప్రజాస్వామ్యం ఏ విధంగా ఫరిఢవిల్లిందో ఇదే నిదర్శనమని పేర్కొన్నారు.జగన్ సిఎం గా ఉన్నప్పుడు దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సిబిఐ అవినాష్‌రెడ్డిని కనీసం టచ్ చేయలేక పోయింది.కానీ ఇప్పుడు ఒక కానిస్టేబుల్ వెళ్ళి మీరు ప్రివెంటివ్ అరెస్టులో ఉన్నారని తీసుకురావడం జరిగిందన్నారు.దటీజ్ ద పవర్ ఆఫ్ గవర్నమెంట్ ఇన్ దిస్ గవర్నమెంట్ అని తెలిపారు.మొదటి సారి మీరు ప్రజాస్వామ్యం,రాజ్యాంగం,చట్టాల గురించి మాట్లాడుతుంటే మాకుఎంతో సంతోషంగా ఉందని వాటిపై మరింత అవగాహన కల్పించేందుకు అసెంబీల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.మీరు,మీ ఎమ్మెల్యేలు హాజరు కావాలన్నారు.

## సింగూరు ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు ఎత్తివేత

### ఇన్ ఫ్లో 4,336 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 8,959 క్యూసెక్కులు

**పుల్‌కల్,అగస్టు 13ప్రభాతవార్త:** పుల్కల్ మండలంలోని ఎం. బాగారెడ్డి సింగూరు ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద నీటి ప్రవా హం వస్తున్నది. ఎగువ ప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్రలలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులోకి వరద తీవ్రత అం తకంతకు పెరుగతున్నది.బుధవారం సాయంత్రానికి ప్రాజెక్టులోకి 4.338 క్యూసెక్కుల నీరు వరద రూపంలో వచ్చి చేరుతున్నట్లు నీటి పారుదల శాఖ అధికా రులు తెలి పారు.ప్రాజెక్టు 11వ నంబరు క్రస్టు 1.5 మీటరు ఎత్తు ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఇం దులో క్రస్ట్ గేట్ ద్వారా 7,694 క్యూసెక్కులు, జెన్కో గేట్ ద్వారా 1.265 క్యూసెక్కులు మొత్తంగా 8.959 క్యూసెక్కుల నీరు దిగువకు వెళుతున్నట్లు ఆ శాఖ అధికారులు వెల్లడించారు. కాగా ప్రాజెక్టులో 29.917 టీఎంసీల నీటి సామర్థ్యానికి గాను, ప్రస్తుతం ప్రాజెక్టులో 22284 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదలవుతున్న దృష్ట్యా మత్స్యకారులు. గొర్రెల కాపరులు నది పరివాహక ప్రాంతానికి వెళ్ళ కూడదని పుల్కల్,చౌటకూర్ తహసీలార్లు కృష్ణ, అనుదీప్‌లు సూచించారు.

## కేంద్ర నిర్లక్ష్యంపై పోరాటం: వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** రాష్ట్రానికి అవసరమైన యూరియా ఎరువుల సరఫరాలో కేంద్రం నిర్లక్ష్యం చూపుతోందని, దీనిపై పోరాటం చేస్తామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రైతులతో, వ్యవసాయంతో కేంద్రం ఆటలాడుతోందని ఆరోపించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్రం తరఫున ఎన్ని లేఖలు రాసిన కూడా చేసింది ఏమీ లేదన్నారు. కేంద్రం రాష్ట్రం మీద సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని చెప్పారు. ఈ ఖరీఫ్‌లో రాష్ట్రానికి 9.80 లక్షల టన్నుల యూరియా కేటాయించినా, ఏప్రిల్ నుండి జూలై వరకు 32 శాతం కొరత ఏర్పడిందని తెలిపారు.

## మంత్రి శ్రీధర్‌బాబుకు అరుదైన గౌరవం

### ఇండియాస్ 100 మోస్ట్ ఇన్‌ఫ్ల్యూయెన్షియల్ పీపుల్ ఇన్ ఎఐ-2025 జాబితాలో చోటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు12:** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ తాజాగా ప్రకటించిన ఇండియాస్ 100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ - 2025 జాబితాలో ఆయనకు చోటు లభించింది. తమ సమర్థవంతమైన నాయకత్వం, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహమిస్తూ భారత్ ను ఏఐ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వ్యక్తులకు ఇందులో చోటు కల్పించారు. విధాన రూపకర్తల విభాగంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, పీయూష్ గోయల్, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఇండియా ఏఐ మిషన్ సలహాదారు ఆకృత్ వైష్, ఇండియా ఏఐ మిషన్ సీఈవో, ఎన్ఐసీ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, ఎన్ పీసీఐ సీఈవో దిలీప్ అస్బే, నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్, నాస్కామ్ మాజీ అధ్యక్షులు దేబజాని ఘోష్ తదితర ప్రముఖులను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఏఐ రంగంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ మారిందని, అందుకే ఆయనను ఈ జాబితాలో చేర్చినట్లు అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ నిర్వాహకులు ప్రకటించారు.

**సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సహంతోనే ఈ గుర్తింపు ; మంత్రి శ్రీధర్ బాబు :** ఇది నా ఒక్కడికి లభించిన గుర్తింపుకాదు. యావత్తు తెలంగాణ ప్రజలకు దక్కిన గౌర వం. సమ్మిళిత వృద్ధి, మెరుగైన జీవితాలను అందించాలనన్నరు.

## సారథ్యం పేరుతో రాష్ట్రంలో విస్తృతంగా పర్యటన

### ప్రజల్లో మంచి స్పందన : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

**నెల్లూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త-అగ్రికల్చర్ :** పార్టీ బలోపేతం కోసం సారథ్యం పేరుతో రాష్ట్రమంతటా పర్యటించి నిస్తేజంగా ఉన్న పార్టీని పరుగులు పెట్టించేందుకు కృషి చేస్తున్నామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్. మాధవ్ పేర్కొన్నారు. నెల్లూరులోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సారథ్యంలో భాగంగా బిజెపి పార్టీ నాయకత్వాన్ని బలోపేతం చేసుకుంటూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నానని పివిఎన్. మాధవ్ తెలిపారు. గత నెల 27వ తారీకున కడప నుంచి ప్రారంభమై అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ నెల్లూరు జిల్లాకు రావడం జరిగిందన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలతో పార్టీకి వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. తన పర్యటనలో ప్రముఖ వ్యక్తుల్ని కలవడం, ప్రధాన సమస్యలపై చర్చించి నిర్ణయం తీసుకోవడం, ఆయా ప్రాంతాల్లో ఉన్న మహానుభావుల గురించి పార్టీ కార్యకర్తలకు తెలియజేస్తూ, పార్టీ క్యాడర్ ప్రేరణ పొందేలా కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. ఎక్కడికెళ్లినా పార్టీ కార్యకర్తల్లో, నాయకత్వంలో మంచి స్పందన లభిస్తోందని అన్నారు. సెమీ కండక్టర్ పరిశ్రమకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం శుభపరిణామం అని, 460 కోట్ల రూపాయలతో ఈ పరిశ్రమ రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కాబోతుందని వివరించారు. రాష్ట్రానికి వివిధ అభివృద్ధి పథకాలకు కేంద్రం నుంచి పది లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రావడం మంచి శుభ పరిణామం అన్నారు. తిరుపతిలో ఎలక్ట్రానిక్ పరిశ్రమ, భోగాపురం, అమరావతిలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులు 1,84,000 కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ పరిశ్రమ, విశాఖలో ఆదానీ డేటా సెంటర్, మూలపేట పోర్టు, మచిలీపట్నం పోర్టు, తదితర అభివృద్ధి కార్యక్రమాలతో గుజరాత్ ను దాటి మన రాష్ట్రం అభివృద్ధిని సాధించబోతుందన్నారు. అంతే కాకుండా దుబాయ్ లో సక్సెస్ అయిన లూ లూ కంపెనీ ద్వారా మెగా మాల్స్, ఇంటర్నేషనల్ స్థాయి కన్వెన్షన్ సెంటర్లు వస్తాయని వివరించారు. కూటమి ప్రభుత్వంలో మీర్నుడి నామినేటెడ్ పదవుల్లో మీ పార్టీకి ఎందుకు అన్యాయం చేసుకుంటున్నారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, నామినేటెడ్ పదవుల్లో మా పార్టీనే జనసేన పార్టీ, టిడిపి పార్టీలో కూడా కొంత అసంతృప్తి ఉందని వాటన్నిటిని సరి చేసేందుకు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లాల శ్రీనివాసులతో సంప్రదింపులు జరిపామని వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ పదవి సురేష్ రెడ్డికి, తెలుగు సంస్కృతి భాషల పరిరక్షణ చైర్మన్గా ఆర్డీ విల్సన్ కు పదవులు రావడం మంచి పరిణామం అన్నారు. పార్టీలో కార్యకర్తలకు నాయకత్వ లక్షణాలు పెంపొందించి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే విధంగా కార్యకర్తల్లో చైతన్యం తీసుకొస్తున్నామని చెప్పారు. నెల్లూరు ఎయిర్పోర్ట్ విషయంలో కొంత జాప్యం జరుగుతుందని దీనిపై కూడా అధినాయకత్వంతో చర్చిస్తామని చెప్పారు. రాబోయే పరిశ్రమలతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు రాబోతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 128 దేవాలయాలపై దాడులు జరిగాయని చెప్పారు. కొండ బిట్రగుంట అంతర్వేదిలో గత ప్రభుత్వంలో రథాలు తగలబెట్టినా ఎలాంటి విచారణ చేపట్టకుండా చిన్నచిన్న కారణాలతో జరిగాయి అంటూ,కేసులు మూసి వేయడం జరిగిందన్నారు. వీటిని సహించబోమని హిందూ దేవాలయాల పైన దేవుళ్ళ పైన దాడులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, కర్నాటి ఆంజనేయ రెడ్డి, గుండ్లపల్లి భరత్ కుమార్, వంశీధర్ రెడ్డి, వాకాటి నారాయణరెడ్డి, దయాకర్ రెడ్డి, విజయలక్ష్మి, సురేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పికప్ వ్యాన్ ట్రక్కు ఢీ: 11 మంది మృతి

**దౌసా,(రాజస్థాన్), ఆగస్టు 13:** రాజస్థాన్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 11మంది స్పాట్లోనే మరణించారు. రాజస్థాన్ లోని దౌసాజిల్లాలో బుధవారం తెల్లవారు జామున ప్యాసింజర్ పికప్ వ్యాన్ ట్రక్కును ఢీకొట్టడంతో ఏడుగురు చిన్నారులు సహా 11మంది మరణించారు. మరో 9మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహా యక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వెంటనే ఆసు పత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు చెప్పారు. బాధితులంతా ఉత్తర ప్రదేశ్‌కి చెందిన వారుగా తెలుస్తోంది. వీరంతా ఖాతు శ్యామ్, సాలాసర్ బాలాజీ ఆలయాలకు సందర్శించి తిరిగి వస్తుండగా మనోహర్పూర్ హైవేపై తెల్లవారు జామున 4గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగిందని దౌసా పోలీసు సూపరింటెండెంట్ సాగర్ తెలిపారు. ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన పికప్ వ్యాన్‌లో 20మంది ప్రయాణిస్తున్నారని, హైవే సర్వీస్ లేన్‌లో ఆగి ఉన్న వ్యాన్ ఢీకొట్టిందని అధికారులు చెప్పారు. గాయపడిన ముగ్గురువ్యక్తులు స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారని, తొమ్మిదిమందిని తదుపరి వైద్యసంరక్షణ కోసంసూచించామన్నారు.

## వారంరోజుల్లో లొంగిపోవాలని రెజ్లర్ సుశీల్‌కు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ఒలింపిక్ పతక విజేత రెజ్లర్ సుశీల్‌కుమార్‌కు ఇచ్చిన బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దుచేసింది. వారం రోజుల్లో లొంగిపోవాలని ఆదేశించింది. గత మార్చి నాలుగోతేదీ ఢిల్లీ హైకోర్టుజారీచేసిన బెయిల్ ఉత్తర్వులను జస్టిస్ సంజయ్ కరోల్,జస్టిస్‌ప్రశాంత్‌కుమార్ మిశ్రాతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ రద్దుచేసింది. జూనియర్ జాతీయ రెజ్లింగ్ ఛాంపియన్‌సాగర్ ధన్కర్ హత్యకేసులో సుశీల్‌కుమార్‌పై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. తనకుమారుడి హత్యకేసులో నేరారోపణలు ఎదుర్కొంటున్న సుశీల్‌కుమార్‌కు ఇన్నిరోజులు బెయిల్ ఇవ్వడంపై సాగర్ తండ్రి అశోక్ ధన్కర్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసారు. కుమార్ తరపున ప్రముఖ న్యాయవాది మహేశ్ జెత్మలానీ, ధన్కర్ తరపున సిద్ధార్థ మృదుల్ వాదనలు వినిపించారు.

2021లో ఢిల్లీ ఛత్రసాల్ స్టేడియంలో ధన్కర్‌తోపాటు ఆతడి ఇద్దరుస స్నేహితులపైసుశీల్‌కుమార్ దాడి చేసినట్లు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో తీవ్ర గాయాలతో ధన్కర్ ప్రాణాలు విడిచినట్లు పోస్టుమార్టంలో తేలింది. అరెస్టునుంచి 18 రోజులపాటు సుశీల్‌కుమార్ తప్పించుకున్నాడు. చివరికి ముంద్కా ప్రాంతంలో ఒక అథ్లెట్‌నుంచి నగదు తీసుకుని పరారవుతుండగా పోలీసులు పట్టుకున్నారు.

14-8P g7exHMNWJQE 11 pg_14-8P g7exHMNWJQE.qxd 8/14/2025 12:07 AM Page 1



## డిజిపి కార్యాలయంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

**హైదరాబాద్,ఆగస్టు 13, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా కేంద్రం చేబట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా డిజిపి కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. పిఅండ్ ఎల్ ఐజి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు డిజిపి కార్యాలయ సిబ్బంది అందరు పాల్గొని డ్రగ్స్ నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఐజి రమేష్ మాట్లాడుతూ డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అందరు సమిష్టిగా పోరాడాలని, యువత పెడదారి పట్టకుండా చూడాలని కోరారు. ఈ క్రమంలో పోలీసులపై గురుతర బాధ్యత వుందని ఆయన అన్నారు. డ్రగ్స్ కట్టడికి అన్ని వర్గాల వారు విస్తృతంగా ప్రచారం చేయాలని, సమాజంలో అందరిని చైతన్యవంతులను చేయాలని ఆయన కోరారు. డ్రగ్స్ గురించి ఎవరి వద్ద ఎలాంటి సమాచారం వున్నా వెంటనే పోలీసులకు తెలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల ఏఐజి రమణ కుమార్, డిఎస్‌పి ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలు అండగా ఉండాలి

### టిపిసిసి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** భారీ వర్షాలతో రాష్ట్రంలో విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్న ప్రస్తుత అపత్కాలంలో ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలు అండగా ఉండాలని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. అధికార యంత్రాంగం సర్వశక్తులు ఒడ్డి పని చేస్తుందని వారికి స్థానిక పరిస్థితులపై మార్గదర్శకత్వం చేస్తూ సహక రించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో భారీ వర్షాలతో అనేక లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. ప్రజలు, ప్రధానంగా పిల్లలు, మహిళలు, వృద్ధులు వరదలతో చాలా కష్టపడుతున్నారని ఆవేదన చెందారు.వానబాదితులకు సహాయ సహకారాలు అందించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ఎప్పడిక్కడ ముందుకు వచ్చి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన హితవు చెప్పారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రజలను వరద బాధితులను ఆదుకోండి.ముంపునకు గురైన ప్రాంతాలలో పోలీసులు, మునిసిపల్ సిబ్బంది, రెవెన్యూ, హైడ్రా తదితర శాఖలు చేస్తున్న సేవలకు మీ వంతు బాధ్యతగా సహకారం అందించాలని ముంపు ప్రాంతాలలో ప్రజలకు ఏమైనా అవసరాలు ఉంటే మంచినీరు, పాలు, ఆహార పదార్థాలు అందించండని కోరారు.

## స్వేచ్ఛను అణగదొక్కేందుకు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కుట్రలు

### చంద్రబాబు, జగన్‌లు ఇద్దరూ బిజెపి బానిసలు: తూర్పు జగ్గారెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 13,ప్రభాతవార్త:** దేశ ప్రజల స్వేచ్ఛను అణగదొక్కే కుట్ర బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ చేస్తున్నాయని, అందులో భాగంగానే రాహుల్ గాంధీ కుటుంబం మీద బిజెపి కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే తూర్పుజగ్గారెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ మూడోసారి బిజెపి అధికారంలోకి రావడానికి దొంగఓటు కుట్రదోహద పడిందని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఉండకూడదని బిజెపి కుట్ర చేస్తోందని విమర్శించారు.ఎలక్షన్ కమిషన్ బిజెపి అడుగుజాడల్లో నడుస్తోందని,దొంగ ఓట్లను తయారుచేసే నైపుణ్యం కలిగినవి బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు అన్నారు. దొంగ ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చారని జయప్రకాశ్‌రెడ్డి అనుమానం వ్యక్తంచేశారు. చంద్రబాబు, జగన్‌లు ఇద్దరూ బిజెపి బానిసలు అంటూ ఆరోపించారు. ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలు కల్లుదుకాణం తరహాలో ఉంటాయని తెలంగాణలో అందరు దమ్మున్న నాయకులే అని అన్నారు.

కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చివరి ముఖ్యమంత్రిగా పనిచేశారని ఇప్పుడు బిజెపి స్క్రిప్ట్ చదవాలి కాబట్టి అదే చేశాడని అన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి బిజెపి లీడరా, ఎన్నికల కమిషనరా అర్థం కాలేదని,బిజెపి ప్రముఖ్ ఇచ్చిన చిట్టీ తీసుకుని చదివాడన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ హయాంలో కేంద్ర మంత్రిగా పని చేసినా పురందేశ్వరి ఎన్టీఆర్ కూతురైనా బిజెపి స్క్రిప్ట చదవాల్సిందే అని గుర్తు చేశారు.

## రాహుల్ ధర్నాలో జగన్ పాల్గొనాలి

### భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్ డిమాండ్

**హైదరాబాద్,ఆగస్టు 13,ప్రభాతవార్త:**తెలుగు ప్రజలను తప్పుదోవపట్టించేలా మాట్లాడటం మానుకొని విజయవాడలో జరగబోయే ధర్నాలో జగన్ కూడా రాహుల్‌గాంధీతో కలిసి పాల్గొనాలని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాహుల్, చంద్రబాబు మధ్య రేవంత్‌రెడ్డి హాట్‌లైన్‌లో ఉంచడం వల్లే ఆంధ్రప్రదేశ్ ఎన్నికలపై రాహుల్ మాట్లాడలేదంటూ జగన్ వ్యంగంగా మాట్లాడటం తగదని మీ రాష్ట్రంలో ఏమైనా తప్పులు జరిగితే,ఎన్నికల్లో ఓటమికి కారణాలపై ఇసి, మోడీ, అమిత్‌షాలను బ్లేమ్ చేయాలికానీ లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిని కాదని ఆయన హితవుచెప్పారు.ఇంటిగ్రిటీ గురించి మాట్లాడటం చాలా ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు. హర్యానా, మహారాష్ట్ర, బీహార్, కర్ణాటక రాష్ట్రాల్లో ఎన్నికల కమిషన్ తీసుకుంటున్న నిర్ణయాలు దౌర్భాగ్యంగా ఉంటున్నాయని రాహుల్ అంటున్నారుఅలాంటిది మీరు రాహుల్‌గాంధీ మద్ధతు ఇవ్వాల్సిపోయి విమర్శలు చేయడం సబబు కాదన్నారు.ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత వైఎస్ జగన్ ఆలోచన విధానం ఏంటో నాకు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే 18వ లోక్‌సభను కాపాడటానికే చంద్రబాబు ఎన్డీఏలో చేరారని లోక్‌సభలో ఎన్డీఏకూటమి బలం 275 దాటడానికి,మోడీసర్కారు అధికారంలో ఉండటానికి చంద్రబాబు కారకులని ఆయన తెలిపారు.

## కేంద్రీకృత అభివృద్ధి ఎంతో అవసరం

### సెస్ మాజీ ఛైర్మన్ సుదీప్తోం మండల్

**హైదరాబాద్,ఆగస్టు 13 ప్రభాతవార్త:** భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే ఉపాధి కేంద్రీ కృత అభివృద్ధి ఎంతో అవసరమని సెస్ మాజీ ఛైర్మన్ సుదీప్తోమండల్ అన్నారు. బుధవారం జరిగిన సెస్ మాజీ ఆర్ రాధాకృష్ణ స్మారకోపన్యాసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు అభివృద్ధిని స్థూల అభివృద్ధి సూచికగానే చూస్తున్నారు. కానీ గత దశాబ్దకాలం నుంచి స్థూల అభివృద్ధి సూచికలో పెరుగుదల ఉన్నా అభివృద్ధి సూచికలో మాత్రం పెరుగుదల కనపడం లేదన్నారు.ప్రపంచ ఆర్థికసూచిక (ఐఎంఎఫ్) వెల్లడించిన నివేదిక ప్రకారం భారతదేశస్థూల అభివృద్ధి 6.5శాతం పెరగడం ద్వారా చైనా దేశాన్ని అధిగమించడమే కాకుండా ప్రపంచంలో రెండో అతిపెద్దఆర్థిక వ్యవస్థగా రూపొందినట్లు చెప్పారు.దేశంలో ప్రధానమైన వ్యవసాయరంగం, ఉత్పత్తిరంగం ,తయారీ రంగంలో శ్రమతో కూడిన ఉపాధిని పెంచడానికి ఆయా రంగాలను ప్రోత్సహించేందుకు తగిన ఆర్థిక,సాంకేతిక సహకారాన్ని ప్రభుత్వాలు అందించాలని సూచించారు. విద్యారంగంలో సమూల మార్పును తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పర్యావరణ సుస్థిరతను కాపాడుకు నేందుకు వ్యసాయ రగంలో పలు కార్యక్రమాలను చేపట్టడంతోపాటు వాటికి సంబంధించిన ప్రభుత్వ విధానాలను రూపొందించాలన్నారు. కార్యక్రమంలో సెస్‌డైరక్టర్ ప్రొఫెసర్ రేవతి, సెస్ వ్యవస్థాపక సభ్యుడు మహేందర్‌రెడ్డి తదిరులు పాల్గొన్నారు.



తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య తదితరులు

## దేశ సమగ్రతకు యువత కృషి చేయాలి: కృష్ణయ్య

**హైదరాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** దేశ సమగ్రతకు యువత కృషి చేయాలని ఎంపీ, బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. వేముల రామకృష్ణ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎదగాల్సిన ఏ దేశమైన ఆదేశ యువత చేతిలో ఉంటుందని అన్నారు. 100 శాతం అక్షరాస్యత కలిగిన దేశంగా భారతదేశం అడుగులు వెయ్యాల్సిన అవసరం ఉందన్నారు. ఉన్నోడికి లేనోడికి ఒకే విద్య అందివ్వాలని, యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. ర్యాలీలో మేరా భారత్ మహాన్ వందేమాతరం నినాదాలతో తిరంగా జండా పట్టుకొని యువత వర్షం లెక్కచేయకుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జా కృష్ణ, కోలా జనార్ధన్, నంద గోపాల్, పృథ్వి గౌడ్, మణికంఠ, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగోలు ఆరోపణలు సరికాదు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** గత ప్రభుత్వంలో అడ్డగోలుగా తప్పులు చేసి నేడు మాపై తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదని టిఆర్‌ఎస్ నేత ప్రవీణ్ పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ మండిపడ్డాడ. జగిత్యాల కేంద్రంలో ఏర్పాటైన మెడికల్ కాలేజీ గెస్ట్ హౌస్‌లో బుధవారం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బిఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. జీవో 17 గురించి కూడా ప్రవీణ్‌కు సరైన అవగాహన లేదని విమర్శించారు. కోడిగుడ్ల కొనుగోలు వ్యవహారంలో 600 కోట్ల అవినీతి జరిగింది అనే ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ఈ సమావేశంలో జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , పొలాస నందయ్య జిల్లా పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు.

# హైడ్రా అన్నిరాష్ట్రాలకు అవసరం

### అంబర్‌పేట్‌లోని బతుకమ్మకుంటను సందర్శించిన ఢిల్లీ మున్సిపల్ బృందం



**హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** హైడ్రా వంటి సంస్థ ప్రతి రాష్ట్రంలో ఉండాలని ఢిల్లీ మున్సిపల్ అధికారుల బృందం అభిప్రాయపడింది. అప్పుడే చెరువులు, నాళాలు, కాలువలు ఆక్రమణకు గురికాకుండా ఉంటాయని పేర్కొంది. ఈమేరకు అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటను ఢిల్లీ మున్సిపల్ అధికారుల బృందం సందర్శించింది. చెరువు చుట్టూ తిరుగుతూ.. అభివృద్ధిని దశలవారీ తెలుసుకుంది. ఒకప్పుడు చెత్త, నిర్మాణ వ్యర్థాలతో నిండిన ప్రాంతం చెరువులా రూపాంతరం చెందడాన్ని చూసి ఆశ్చర్యపోయింది. ఈ చెరువు నిర్మాణం జాతీయ స్థాయిలో చర్చకు వచ్చిందని ఈ బృందానికి నేతృత్వం వహిస్తున్న ఢిల్లీ మున్సిపల్ హార్టికల్చర్ విభాగం అధిపతి డా. ఆశిష్ అన్నారు. ఢిల్లీలో కూడా చెరువులు చాలవరకు కబ్జాకు గురి అయ్యాయని హైడ్రా వంటి సంస్థతో వాటిని పునరుద్ధరించడం, పరిరక్షించడం సులభం అవుతుందని అన్నారు. ఈ చెరువు లేనప్పుడు వరద ప్రభావం ఎలా ఉంది... ఇప్పుడు ఎలా ఉంది అనే అంశంపై ఢిల్లీ బృందం ఆరతీసింది. చెరువు ఔట్‌లెట్లను కూడా ఈ బృందం పరిశీలించింది. హైడ్రా అధికారులు మోహనరావు, బాలగోపాల్, చెరువులను అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న విమోస్ టెక్నోక్రాట్ ఎండీ పి. యూనస్‌తో పాటు హెచ్ ఎండీఏ, ఆస్కీ అధికారులు కూడా ఢిల్లీ బృందంతో పాటు బతుకమ్మకుంటను సందర్శించిన వారిలో ఉన్నారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలి

### డిప్యూటీ సిఎం భట్టిని కోరిన ఎంపి ఆర్. కృష్ణయ్య



డిసిఎం భట్టివిక్రమార్కకు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** రాష్ట్రంలో 14 లక్షల మంది విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపి ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రైవేట్ యూనివర్సిటీ అడ్మిషన్లలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేయాలని, బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు పడరాని పాట్లు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నీలం వెంకటేష్, మణికంఠ, జిల్లపల్లి అంజి, భూపేష్, సి.రాజేందర్, పగిళ్ళ సతీష్, శివ, బలరాం, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్ అనిల్‌కు అశ్రునివాళి

### సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు

### కారేపల్లి క్రాస్ రోడ్డు నుండి సూర్య తండా వరకు భారీ బైక్ ర్యాలీ

### 8 నెలల బాబుని ఎత్తుకొని హృదయవిదారకంగా రోదించిన భార్య



**కారేపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:** దేశ సరిహద్దుల్లో 13 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ కాశ్మీర్ లోయలో జరిగిన ప్రమాదంలో వీరమరణం పొందిన ఖమ్మం జిల్లా సింగరేణి మండలం సూర్య తండా గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ బానోత్ అనిల్ కుమార్ కు అభిమానలోకం కన్నీటి వీడ్కోలు పలికింది. వీరుడా నీకు వందనం.. అమరుడా నీకు వందనం అంటూ నినదిస్తూ హోరెత్తించింది. అంతకుముందు ఆర్మీ అధికారులు అనిల్ భౌతిక కాయాన్ని ఆర్మీ వాహనంలో తీసుకురాగా, కారేపల్లి ఎక్స్ రోడ్ నుండి నుంచి స్వగ్రామం సూర్య తండా వరకు 10 కిలోమీటర్లు భారీ ర్యాలీ తీశారు. ఆర్మీ అధికారులు భౌతికకాయాన్ని మోసుకొచ్చి ఇంటి ముందు వేదికపై ఉంచగా, భార్య రేణుక తల్లి సాలు అన్న ప్రసాద్ కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. అనంతరం అశేష జనవాహిని మధ్య ఇంటి నుంచి అంతిమ యాత్రగా వెళ్లి, పొలం వద్ద సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

**ప్రముఖుల నివాళి:** జవాన్ అనిల్ భౌతిక కాయం వద్ద పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. వైరా శాసనస భ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ, మాజీ శాసనస భ్యులు లావుడియా రాములునాయక్ బానోత్ చంద్రావతి బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తదితరులు నివాళి అర్పించారు.

## రాజకీయ అక్కసుతోనే తెలంగాణకు అన్యాయం

### సెమీ కండక్టర్ ప్రాజెక్టు కేటాయింపులో కేంద్రం వివక్ష

### పునఃపరిశీలించి న్యాయం చేయాలని మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు12:** పారిశ్రామికాభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తున్న తెలంగాణకు రాజకీయ అక్కసుతోనే కేంద్రం అన్యాయం చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. సెమీకండక్టర్ ప్రాజెక్ట కేటాయింపులో వివక్ష చూపించి, రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందంటూ బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో మండిపడ్డారు. ప్రపంచ స్థాయి అధునాతన సిస్టమ్ అండ్ ప్యాకేజింగ్ ఫెసిలిటీ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. మహేశ్వరంలో 10 ఎకరాల భూమి కేటాయించాం. అన్ని రకాల సబ్సిడీలకు ఆమోదం తెలిపాం. రికార్డు సమయంలో అన్ని అనుమతులిచ్చాం. ఇండియా సెమీకండక్టర్ మిషన్ తుది ఆమోదం లభిస్తే పనులు మొదలు పెట్టేందుకు సదరు ఇన్వెస్టర్ సిద్ధంగా ఉన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు అని విమర్శించారు. అన్ని రకాలుగా అర్హతలున్నా తెలంగాణను విస్మరించి కనీస సంసిద్ధత లేని ఏపీకి ప్రాజెక్టను ఎలా కేటాయిస్తారని మంత్రి శ్రీధర్ బాబు కేంద్రాన్ని ప్రశ్నించారు. ఇలాంటి రాజకీయ ప్రేరేపిత నిర్ణయాలు దేశ పారిశ్రామి కాభివృద్ధికి మంచిది కాదు. అందుకే ఈ నిర్ణయాన్ని మరోసారి పునఃపరిశీలించాల్సిన అవసరముంది. వాస్తవ పరిస్థితులను పరిగణలోనికి తీసుకుని తెలంగాణకు మేలు చేసేలా కేంద్రం నిర్ణయం తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జోక్యం చేసుకుని తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి. న్యాయం జరిగేలా చొరవ చూపాలి. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన తెలంగాణ బీజేపీ ఎంపీలు చోద్యం చూస్తున్నారు. ఇప్పటికీ స్పందించకపోతే తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

## 19న ఓయు స్నాతకోత్సవంలో ఇస్రోఛైర్మన్ నారాయణన్‌కు డాక్టరేట్

**హైదరాబాద్,అగస్టు13,ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ను ప్రకటించింది. ఈ నెల 19న జరగనున్న ఓయూ 84వ స్నాతకోత్సవంలో ఓయూ కులపతి, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ హనోంరిస్ (డాక్టరేట్ ఆఫ్ సైన్స్) అందించనున్నట్లు ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం తెలిపారు.బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పాలక మండలి నిర్ణయాలను ప్రొఫెసర్ కుమార్ వివరించారు. ఇస్రో ఛైర్మన్‌కు గౌరవ డాక్టరేట్ ప్రకటించటం ఆనందంగా ఉందన్నారు.ముఖ్యఅతిథిగా ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్ 84వ ఓయూ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తారని,ప్రపంచానికి, దేశానికి ఆయా రంగాల్లో విశిష్టసేవలందించిన అత్యంత ప్రతిష్టాత్మక వ్యక్తులకు ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్లు అందించి సత్కరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్,

రవీంద్ర నాథ్ ఠాగూర్, పండిట్‌జవహార్‌లాల్ నెహ్రూ, సి.రాజగోపాలా చారి, బాబూ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, యాసర్ ఆరాఫత్, డాక్టర్ వై. నాయుడమ్మ, డాక్టర్ మన్మోహన్ సింగ్, శంతను నారాయణ్, జస్టిస్ ఎన్.వి రమణ సహా 49 మంది ప్రముఖులను గౌరవ డాక్టరేట్లతో ఓయూ సత్కరించుకుందన్నారు.

## తల్లిపాలవంటి మాతృభాష జాతి సంస్కృతికి ప్రతీక

### తెలంగాణ గవర్నరు, తెలుగు విశ్వవిద్యాలయం అధ్యక్షుడు జిష్ణుదేవ్‌వర్మ

### వైభవంగా మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలు

### సంస్కృతి పురస్కారాల ప్రదానోత్సవం



సత్యనారాయణ, మల్లికార్జున్‌లకు సంస్కృతి పురస్కారాలను ప్రదానం చేస్తున్న గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ, నిత్యానందరావు, బుద్ధప్రసాద్, రమణాచారి తదితర అతిథులు

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 13 ప్రభాతవార్త :** మాతృభాష తల్లిపాలంతటి ప్రాముఖ్యత గలదని, మాతృభాష పరస్పరం సంభాషణల కోసమేకాదు జాతి సాంస్కృతికి ప్రతీక అని తెలంగాణ రాష్ట్ర గవర్నరు, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం అధ్యక్షుడు జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. అందుకే జాతీయ నూతన విద్యావిధానంలో ప్రాథమికస్థాయి వరకు విద్యార్థులకు మాతృభాషలో బోధనకు ప్రాధాన్యం ఇచ్చిందంటూ ప్రతీఒక్కరూ విధిగా మాతృభాషలో వ్రాయడం, చదవడం అభ్యసించాలని, మాతృభాషలోనే మాట్లాడుకోవాలని, ప్రతీ ఇల్లు మాతృభాష పాఠశాల కావాలని సూచించారు. ప్రముఖ గాంధేయవాది, పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన సంఘసేవకుడు, మహోన్నత రాజకీయ నాయకుడు మండలి వెంకట కృష్ణారావు మాతృభాషకు చేసిన సేవలు అనితరసాధ్యమన్నారు. 1977లో ఏపి ఏర్పడిన భయంకర ఉప్పెన సమయంలో ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. తెలుగుజాతి ఐక్యతను, తెలుగుభాష-సాంస్కృతిక వికాసం, సంస్కృతి పరిరక్షణ, జాతీయ అంతర్జాతీయంగా చాటడానికి అంతర్జాతీయ తెలుగు కేంద్రాన్ని తెలుగు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా పెట్టడం, ప్రతీ సంవత్సరం ఆయన ఆశయానికి కృషిచేస్తున్న వారికి సంస్కృతి పురస్కారాలతో సత్కరించడం ముదావహం అన్నారు.

తండ్రి ఆశయాలకు కొనసాగిస్తూ అన్నివిధాలా పాటుపడుతున్న మండలి బుద్ధప్రసాద్‌ను ఎంతగానో అభినం దించారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిష్టాత్మక మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కారాల ప్రదానోత్సవం వైభవంగా జరిగింది. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నరు, విశ్వవిద్యాలయం అధ్యక్షుడు జిష్ణుదేవ్‌వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని గౌరవ అతిథులు తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి, ఏపి అవనిగడ్డ శాసనభ్యుడు, ఏపి శాసనసభ పూర్వ ఉపసభాపతి డా. మండలి బుద్ధప్రసాద్, విశ్వవి ద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమం తరావు తదితరులతో కలిసి అజో-విభొ-కందాళం ఫౌండేషన్, అమెరికా అధ్యక్షుడు అప్పాజోస్యుల సత్యనారాయణను ఘనంగా సత్కరించి 2024 సంవత్సరానికిగాన తెలుగు భాషాభివృద్ధి మండలి, సోలాపూర్ అధ్యక్షుడు కమటం మల్లికార్జున్‌ను ఘనంగా సత్కరించి 2025 సంవత్సరానికిగాను సంస్కృతి పురస్కారాలను ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపి తెలుగు భాష, సంస్కృతికి వారు చేస్తున్న కృషిని ప్రశం సించారు. ముందుగా సభకు విశ్వవిద్యాలయ విస్తరణ విభాగం రింగు రామమూర్తి స్వాగతం పలికారు. ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షోపన్యాసంలో గాంధేయ విలువలు, నైతిక నిష్ఠాగరిష్టతకు, ధర్మకర్తుత్వ సిద్ధాంతానికి, నిస్వార్ధసేవా పరాయణతకు నిలువెత్తు నిదర్శ నంగా నిలిచిన రాజకీయ నాయకుడు మండలి వెంకట కృష్ణారావు అని కొనియాడారు. పురస్కార స్వీకర్తలను అభినందించారు.

డా. కె.వి.రమణాచారి దేవుడిచ్చే ఆరు సుగుణాలు కలిగివున్న మండలి వెంకటకృష్ణారావు స్మరించుకొంటుండగా కుమారుడు బుద్ధప్రసాద్ వాటిని పుణికిపుచ్చుకుని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు.

## ప్రాజెక్టులవద్ద వద్ద 24గంటలు పహారా

### అప్రమత్తంగా ఉండండి.. అలసత్వం వద్దు: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,ఆగస్టు 13,ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారీ నుండి అతి భారీ వర్షాలు సంభవించే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖా హెచ్చరిస్తున్న నేపథ్యంలో నీటిపారుదల శాఖాధికారులు పోలీసులు రెవెన్యూ అధికారులతో సమన్వయంగా ఉంటూ రోజంతా ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరా శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం నీటిపారుదల శాఖాధికారులతో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, నాగార్జునసాగర్ ,జూరాల,కడెంతో సహా ప్రధాన ప్రాజెక్టుల పై సమీక్ష చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో నీటిపారుదల శాఖా ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,జాయింట్ సెక్రటరీ కే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్లతో, నీటి పారుదల ఉన్నతాధికారులతో నిరంతరం సమాచారం అందించాలని ఆదేశాలు జారీచేశారు.నీటి పారుదల శాఖలో లష్కర్ నుంచి నీటిపారుదల సెక్రటరీ, ఇఎన్‌సి వంటి ఉన్నతాధికారుల వరకు అందరూ విధి నిర్వహణలో ఉండాలి..ఎవ్వరూ సెలవులలో ఉండకూడదు, కాలువలు, చెరువులు, ప్రాజెక్టులు అన్నింటినీ ఎప్పటికప్పుడు పరిశీలన చేయండి. రాష్ట్రంలో ప్రాజెక్టులు, చెరువులు, కాలువల పరిస్థితి వాటి ఓ అండ్ ఎం విషయంలో తీసుకొన్న జాగ్రత్తలపై చర్చించి ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సవరించుకోవాలని తెలిపారు.

## ఆరు గ్యారెంటీలపై భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు13:** దాదాపు అన్ని గ్యారంటీలు అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన ప్రకటనపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. దమ్ముంటే ఇదే మాట తెలంగాణలోని ఏదైనా ఒక గ్రామానికి వెళ్లి ప్రజలకు చెప్పాలని సవాలు విసిరారు. ఆరు గ్యారంటీల అమలుపైన కాంగ్రెస్ మోసాన్ని, ప్రాపగండాను చూసి కాంగ్రెస్ నేతలను గ్రామాల నుంచి తన్ని తరుముతున్నారని కేటీఆర్ తెలిపారు. భట్టి విక్రమార్కకు, ఆయన క్యాబినెట్ మంత్రులకు దమ్ముంటే ఏదైనా ఒక గ్రామానికి వెళ్లి ఆరు గ్యారంటీలు అమలు చేశామని చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ గ్రామం నుంచి వీళ్ళని తరిమి వేయకుంటే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాలు విసరారు. గ్యారంటీ కార్డులు దాచుకోండి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండుసంవత్సరాలైనా ఒక్క గ్యారెంటీని సరిగ్గా అమలు చేయలేదని విమర్శించారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు వెంటనే వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి త్రాగునీరు, పాలు, ఆహారం, మందులు, బట్టలు వంటి కనీస అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు.

## ఎంఎంఆర్‌పికి నీటి విడుదలచేయండి

### ఉత్తమ్‌కు శాసనమండలి ఛైర్మన్ లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** ఎంఎంఆర్‌పి ప్రాజెక్ట్ 5వ యూనిట్ , పుట్టంగండి దగ్గర మోటార్ ని అమర్చి, 3.20 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ కోరారు. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాస్తూ ఐదవ యూనిట్ మోటార్ వల్ల నల్గొండ జిల్లాలోని 21 మండలాలకు నీరందుతుందని ఆయన లేఖలో పేర్కొన్నారు . కేవలం 148.30 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తే జిల్లాలోని రైతులకు లాభం చేకూరుతుందని గుత్తా సుఖేందర్ రెడ్డి లేఖ ద్వారా ఉత్తమ్ కుమార్ రెడ్డికి వివరించారు.

14-08pg10exHMNWJQE 12 gnt_14-08pg10exHMNWJQE.qxd 8/13/2025 11:35 PM Page 1



## వన్డే ర్యాంకింగ్స్‌లో
# రోహిత్ నం.2
### అగ్రస్థానంలో కొనసాగుతున్న గిల్



**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వన్డే భవిష్యత్ సందిగ్ధం కొనసాగుతుండగా, మరోవైపు ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో మాత్రం హిట్‌మ్యాన్ తన స్థానాన్ని మెరుగుపరచుకున్నాడు. గత ఐదు నెలలుగా 50 ఓవర్ల క్రికెట్‌కు రోహిత్ దూరంగా ఉన్నప్పటికీ బుధవారం విడుదల చేసిన ఐసిసి ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో దారుణంగా విఫలమైన పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ అజం 5 రేటింగ్ పాయింట్లు కోల్పోయి మూడో ర్యాంక్‌కు పడిపోయాడు. ఈ క్రమంలో రోహిత్ 756 రేటింగ్ పాయింట్లతో బాబర్ ర్యాంక్‌ను ఆక్రమించాడు. రోహిత్ చివరిగా ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత్ తరపున ఆడాడు. తన అద్భుతమైన నాయకత్వంతో భారత్‌కు ఏడో ఐసీసీ టైటిల్‌ను అందించాడు. ఈ మెగా టోర్నీలో రోహిత్ ఐదు మ్యాచ్‌లు ఆడి 180 పరుగులు చేశాడు. భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన జాబితాలో రోహిత్ నాలుగో స్థానంలో నిలిచాడు. బాబర్ ఖాతాలో ప్రస్తుతం 751 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. కాగా ఐసీసీ వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్ అగ్రస్థానంలో టీమిండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 784 రేటింగ్ పాయింట్లతో కొనసాగుతున్నాడు. ఇక టీమిండియా రన్ మిషన్ విరాట్ కోహ్లి నాల్గవ స్థానంలో నిలిచాడు.





## పురుషుల హాకీ నేషనల్స్.. తొలిరోజు ఆరు జట్లు విజయం
### తెలంగాణ జట్టు 1-1తో డ్రా

**న్యూఢిల్లీ:** జూనియర్ పురుషుల హాకీ నేషనల్స్ టోర్నమెంట్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన ఆరు జట్లు మొదటి రోజు విజయం సాధించాయి. పుదుచ్చేరి, తెలంగాణ హాకీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రా గా ముగిసింది. నాలుగు డివిజన్ సి. మూడు డివిజన్ బి లీగ్ మ్యాచ్‌లతో ప్రారంభమైన 15వ హాకీ ఇండియా జూనియర్ పురుషుల జాతీయ ఛాంపియన్‌షిప్-2025లో పంజాబ్, కేరళ హాకీ, ఛత్తీస్‌గఢ్ హాకీ, హాకీ రాజ్ డివిజన్ సి లో తమ తమ మ్యాచ్‌లను గెలుచుకోగా, హాకీ అరుణాచల్, హాకీ బెంగాల్ మరియు ఢిల్లీ డివిజన్ బి లో గెలిచాయి. కేరళ హాకీ తరఫున (57) అద్భుతమైన హ్యాట్రిక్‌లు సాధించారు. అభిషేక్ యాదవ్ (29, 45), షాలిక్ కెఎస్ (23), అభినంద్ పిఎస్ (30), ఆదిత్య కుమార్ (52) కూడా విజేత జట్టుకు గోల్స్ అందించారు. త్రిపుర హాకీ తరఫున కెప్టెన్ కలై కగేంద్ర (46) ఏకైక గోల్ చేశాడు. రెండవ మ్యాచ్‌లో పుదుచ్చేరి హాకీ, తెలంగాణ హాకీ జట్లు తమ పూల్ ఎ ఆటలో 1-1తో డ్రాగా ముగిసిన తర్వాత పాయింట్లను పంచుకున్నాయి. తెలంగాణ హాకీ తరపున మనోజ్ అగ్గు (10) మొదటి క్వార్టర్‌లో గోల్ చేయగా, రెండవ క్వార్టర్‌లో అన్బుపతి (28) ఈక్వలైజర్ సాధించి మ్యాచ్‌ను టైగా ముగించాడు. డివిజన్ సి లోని పూల్ బి లో, ఛత్తీస్‌గఢ్ హాకీ జట్టు గోవా హాకీపై 5-1 తేడాతో ఘన విజయం సాధించింది. కెప్టెన్ మోహిత్ నాయక్ (20, 60) తన జట్టు తరపున కీలకమైన 2 గోల్స్ సాధించగా, ఓం కుమార్ యాదవ్ (17), సుమిత్ మింజ్ (25), రితిక్ యాదవ్ (42) కూడా స్కోర్‌షీట్‌లో ఉన్నారు.

## స్టార్ ప్లేయర్లకు నో ఛాన్స్
### జైస్వాల్ నుండి రాహల్ వరకు ప్లేస్ నిల్
### ఆసియా కప్: చివరి దశకు టీమ్ఇండియా కసరత్తు

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్ సిరీస్ ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి ఆసియా కప్-2025పై నిలిచింది. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఈ మెగాటోర్నీ ప్రారంభం కానుంది. వచ్చే ఏడాది టీ20 ప్రపంచ కప్ జరగనుండడంతో ఈ మెగా టోర్నీని ఇదే ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. కాగా ఈ టోర్నీలో పాల్గొనే భారత జట్టు కసరత్తుకు సంబంధించి ఈ నెల 20 నాటికి పూర్తి కానుంది. టీమ్ఇండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ఇప్పటికే సాధన ప్రారంభించాడు. అతడి ఫిట్‌నెస్‌ను సెలక్టర్లు పరిశీలిస్తున్నారు. ఇక ఆసియా కప్ జట్టులో పెద్దగా మార్పులు ఉండబోవని సమాచారం. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యాలు కూడిన బ్యాటింగ్ లైనప్



దాదాపుగా ఖాయం చేశారు. అభిషేక్ శర్మ ప్రస్తుతం టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉండగా, సంజూ శాంసన్ గత పర్యటనల్లో అటు బ్యాటింగ్, ఇటు కీపింగ్‌లో అద్భుతంగా రాణించాడు. అలాగే టీమ్ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఐపీఎల్‌లోనూ అతడు రాణించాడు. ఈ క్రమంలో ఒక్కో స్థానానికి ఎక్కువ ప్రత్యామ్నాయాలు ఉండడంతో జట్టు ఎంపిక సెలక్టర్లకు పెద్ద తలనొప్పి అయింది. టాప్ ఆర్డర్‌లో చాలా మంది ఉండడంతో యువ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్‌లకు చోటు కష్టమనే చెప్పాలి. వన్డేల్లో ప్రధాన వికెట్ కీపర్‌గా ఉన్న కేఎల్ రాహుల్‌కు కూడా చోటు కష్టంగానే ఉంది. ప్రధాన వికెట్ కీపర్‌గా శాంసన్‌తో పాటు, ధ్రువ్ జురెల్, జితేశ్ శర్మలలో ఒకరికి రెండో కీపర్‌గా అవకాశం ఇస్తున్నారు. పేస్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్యాను కొనసాగిస్తున్నారు. ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లో నితీశ్ కుమార్ గాయపడటంతో, ఇంకా దీని నుంచి కోలుకోలేదు. దీంతో అతడిని పరిగణలోకి తీసుకోవడం లేదు. స్పిన్ ఆల్‌రౌండర్లుగా అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్‌లకు చోటు ఖాయమైంది. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్‌కు చోటు దక్కనుంది. పేస్ విభాగంలో బుమ్రాతో పాటు, అర్ష్‌దీప్ సింగ్, మూడో పేసర్ కావాలనుకుంటే ప్రసిద్ధ్ కృష్, హర్షిత్ రాణాలలో ఒకరికి చోటు కల్పిస్తున్నారు.



## సిన్సినాటి ఓపెన్‌లో...
# భాంబ్రీ జోడీ నిష్క్రమణ
### ఇప్పటికే బోపన్న ద్వయం ఓటమి

**న్యూఢిల్లీ:** సిన్సినాటి ఓపెన్-2025, పురుషుల డబుల్స్ మొదటి రౌండ్‌లోనే భారత్ డబుల్స్ స్టార్ యుకీ భాంబ్రీ నిష్క్రమించాడు. ఈ ఎటిపి మాస్టర్స్ టోర్నమెంట్‌లో న్యూజిలాండ్‌కు చెందిన మైఖేల్ వీనస్‌తో జతకట్టిన యుకీ మూడు సెట్ల ఓటమిని ఎదుర్కొన్నాడు. బుధవారం అమెరికాలోని ఒహియోలోని లిండ్నర్ ఫ్యామిలీ టెన్నిస్ సెంటర్‌లో జరిగిన సిన్సినాటి ఓపెన్ తొలి రౌండ్‌లో భాంబ్రీ-మైఖేల్ ద్వయం తొలి సెట్ గెలిచినప్పటికీ 6-3, 6-7, 4-10 తేడాతో పోర్చుగల్‌కు చెందిన ఫ్రాన్సిస్కో కాబ్రాల్-ఆస్ట్రియాకు చెందిన లూకాస్ మిడ్లర్‌ల ప్రత్యామ్నాయ జత చేతిలో 1 గంట 50 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో హోరా హోరీగా పోరాడి ఓడిపోయారు. ఈ ఉత్తర అమెరికా పర్యటనలో ఇండోకివీ జంటకు ఇది నాల్గవ మ్యాచ్‌లో మూడో ఓటమి. యుకీ-వీనస్ మ్యాచ్‌లో మంచి ఆరంభాన్ని సాధించారు, మొదటి సెట్‌ను 6-3 తేడాతో సునాయాసంగా గెలుచుకున్నారు. కానీ ఆ తర్వాత మ్యాచ్‌లో పట్టు కోల్పోయారు. రెండవ సెట్‌లో నాలుగు డబుల్ ఫాల్ట్‌లతో సహా బహుళ అన్‌ఫోర్స్డ్ ఎర్రర్‌లను చేశారు. ఈ పోరులో ఎదురొడ్డి ఏడు పాయింట్ల భారీ లోటుతో 2-9తో ఓడిపోయారు. రెండు మ్యాచ్ పాయింట్లను ఆదా చేసినప్పటికీ వారు నిర్ణయాత్మక ఆటను కోల్పోయారు. అంతకు ముందు, భారత అనుభవజ్ఞుడు రోహన్ బోపన్న, అతని అమెరికన్ భాగస్వామి ఈథన్ క్విన్ కూడా టోర్నమెంట్ నుండి నిష్క్రమించారు, ఎటిపి మాస్టర్స్ 1000 టోర్నమెంట్ యొక్క మొదటి రౌండ్లోనే భారతదేశం యొక్క ప్రచారాన్ని ముగించారు.

## మహిళల 50 ఓవర్ల మ్యాచ్‌లో భారత్ విక్టరీ
### 3 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఓటమి



న్యూఢిల్లీ: మహిళల తొలి 50 ఓవర్ల మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై భారత్ విజయం సాధించింది. ఇండియా మూడు టి 20లలో ఓడిపోయిన తర్వాత ఈ విజయం సాధించింది. బ్రిస్బేన్‌లోని ఇయాన్ హీలీ ఓవల్‌లో బుధవారం జరిగిన తొలి మ్యాచ్‌లో కెప్టెన్ రాధా యాదవ్ బంతిని 3-45తో అద్భుతంగా ఆడింది. యస్తిక భాటియా, షఫాలీ వర్మల 77 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం ఆస్ట్రేలియాను మూడు వికెట్ల తేడాతో ఓడించింది. మొదట బౌలింగ్ లోకి దిగిన ఇండియా మెరుగైన బౌలింగ్‌తో ఆస్ట్రేలియాను 47.5 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌట్ చేసింది. రాధాతో పాటు, మిన్ను మణి, టైటాస్ సాధు 2 వికెట్లు పడగొట్టారు. ఛేజింగ్‌లో యాస్టిక 70 బంతుల్లో 59 పరుగులు చేయగా, షఫాలి 31 బంతుల్లో 36 పరుగులు చేసింది. వారి 77 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం కేవలం 10.4 ఓవర్లలోనే ముగిసింది. రాఘవ్వీ బిస్ట్ 25 పరుగులతో అజేయంగా నిలిచింది. ఇంకా 8 ఓవర్లు మిగిలి ఉండగానే భారత్ విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా తొలి 10 ఓవర్లలోనే తహ్లియా విల్సన్, అలిస్సా హీలీ వెనుదిరిగారు. 12వ ఓవర్లో తహ్లియా మెక్‌గ్రాత్ వెనుదిరిగినప్పుడు వారి సమస్యలు మరింత పెరిగాయి. రాచెల్ ట్రెనామన్, అనికా లియరాయిడ్ 4 వికెట్‌కు 63 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత ఆమె 51 పరుగుల వద్ద ధారా గుజ్జర్ చేతిలో రనౌట్ అయింది. తదుపరి అనికా 90 బంతుల్లో 8 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 92 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. ఛేజింగ్‌లో షఫాలి వేగంగా స్కోరింగ్ చేస్తూ 36 పరుగులు చేసింది. యాస్టిక, కిమ్ గార్త్ చేతిలో బౌలింగ్ వేయడానికి ముందు తన ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు కొట్టింది.

# వాణిజ్యం


## సెన్సెక్స్ నిఫ్టీలకు ఆసియా సూచీల మద్దతు
### లాభాల్లో ముగిసిన ఈక్విటీ మార్కెట్లు

**ముంబయి, ఆగస్టు 13:** భారత్‌స్టాక్ మార్కెట్ సూచీలు మూడోరోజు లాభాల్లో ముగిసాయి. ఆసియా మార్కెట్ల సానుకూల ధోరణులు, ఆటోమెటల్; ఫార్మా షేర్లలో కొనుగోళ్ల వంటి వాటితోసూచీలు రాణించాయి. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా అంచనాలకు తగినట్లు రావడంతో సెప్టెంబరులో ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లలోకోత ఉంటుందన్న అంచనాలతో ఆసియా మార్కెట్లతోపాటు మన మార్కెట్



సూచీలురాణించాయి. దేశీయంగాను రిటైల్‌ద్రవ్యోల్బణం 8 ఏళ్ల కనిష్టానికి చేరడం పాజిటివ్‌సెంటిమెంట్‌కు కారణం అయిందని అంచనా. ఈక్రమంలో నిఫ్టీ మళ్లీ 24,600 స్థాయికి చేరింది. ఆసియా మార్కెట్ల ధోరణులతో సెన్సెక్స్ ఉదయం 80, 492.17 పాయింట్లవదనద లాభాల్లో ప్రారంభం అయింది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 80,683.74 పాయింట్లవద్ద గరిష్టాన్ని తాకినసూచీ చివరికి 304.32 పాయింట్ల లాభంతో 80,539.91వద్ద ముగిసింది. నిఫ్టీ 131. 95 పాయింట్ల లాభంతో 24,619.35వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భెల్, ఎటెర్నెల్, కోటక్ మహీంద్ర బ్యాంకు, టాటామోటార్స్, మహీంద్ర అండ్ మహీంద్ర షేర్లు లాభాల్లోముగిసాయి. ఆదానిపోర్టులు, ఐటిసి అల్ట్రాటెక్‌సిమెంట్ టైటాన్ యాక్సిస్‌బ్యాంకు షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయవిపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌దర 65.68 డాలర్లవద్ద కొనసాగుతుండగా బంగారం ఔన్స్ ఒక్కింటికి 3364.10 డాలర్లవద్దట్రేడ్ అవుతోంది.

## పంద్రాగస్టునుంచి ఎస్‌బిఐ ఐఎంపిఎస్
# సేవల రుసుం పెంపు!



**ముంబయి, ఆగస్టు 13:** భారతీయ స్టేట్ బ్యాంకు తన తక్షణ చెల్లింపుల సేవలు ఐఎంపిఎస్ లావాదేవీల ఛార్జిలను సవరించనున్నట్లుప్రకటించింది. ఈనెల 15వ తేదీనుంచి రిటైల్‌కస్టమర్లకు ఐఎంపిఎస్‌సేవల్లో సవరణలు ఉంటాయని వెల్లడించింది. ఎక్కువ మొత్తం బదలీలకు ఈ కొత్త ఛార్జిలు వర్తిస్తాయి. అయితే కొన్ని లావాదేవీ లశ్లాబ్‌లు మాత్రం ఎలాంటి మార్పులుండవు. ఎక్కువ వవిలువలున్న ఐఎంపిఎస్ లావాదేవీలు 25 వేలకు మించి ఉంటే నామినల్ ఛార్జిలుమాత్రమే వేస్తున్నారు,. ఇపుడు ఇవన్నీ కూడా మారతాయి. ఇపుడు 25వేలవరకూ మాత్రమే నిల్‌ఛార్జిలుంటాయి. ఆన్‌లైన్ కస్టమర్లకు మాత్రం ఉచితంగానే ఉంటుంది. నిర్వహణ వ్యయాలను తగ్గించేందుకే ఈచర్యలుచేపట్టినట్లు చెపుతోంది. దేశవ్యాప్తంగా కస్టమర్లు తమ నిధులు బదలాయించుకునేసౌకర్యం ఎన్‌పిసిఐ కల్పించింది. లావాదేవీలపరిమితి ఐదు లక్షలుగా విధించింది. 25వేలకుపైబడిన లావాదేవీలనుంచి ఛార్జిలు మొదలవుతాయి. లక్ష వరకూ కూడా ఛారజ్జి రెండురూపాయలు ప్లస్ జిఎస్‌టి ఉంటుంది. ఒక లక్షనుంచి రెండు లక్షలవరకూ రూ.6 ప్లస్ జిఎస్‌టి, 2 లక్షలనుంచి ఐదు లక్షలరూపాయలవరకూ రూ.10 ప్లస్ జిఎస్టీ వంటివి వర్తిస్తాయని ఎస్‌బిఐ ప్రకటించింది. బ్రాంచ్ లావాదేవీలపరంగా ఎస్‌బిఐ ప్రస్తుతం ఉనన రూ.2 ప్లస్ జిఎస్టీని రూ.20 ప్లస్ జిఎస్టీకి సవరించింది. ప్రస్తుతం రిటైల్ కస్టమర్లకే పరిమితం అయిన ఈ ఛారజ్జిలు వచ్చే సెప్టెంబరు 8 నుంచి కార్పొరేట్‌కస్టమర్లకు కూడా వర్తింపచేస్తున్నట్లు తెలిపింది. గోల్డ్, డైమండ్, ప్లాటినమ్, రోడియమ్ ఖాతాలు, ప్రభుత్వశాఖలు, ఇతర ఏజెన్సీల ఖాతాలకు ఐఎంపిఎస్ ఛార్జిలనుంచి మినహాయింపు ఉంది.



## యుఎస్ ఖజానాకు
# 150 బిలియన్ డాలర్లు!

**వాషింగ్టన్, ఆగస్టు13:** అమెరికా అధ్యక్షుడుగా డొనాల్డ్‌ట్రంప్ వచ్చీరావడంతోనే ప్రవేశపెట్టిన ట్యారిఫ్‌లతో అమెరికాకోశాగారం కళకళలాడింది. గడచిన పదేళ్లలో ఇంత భారీ ఎత్తున నిధులు సమకూరిన దాఖలాలులేవని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. గతనెల 29వ తేదీనాటికి 150 బిలియన్ డాలర్లు సుంకాల వసూళ్లు ఉన్నట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. ఒక్క జులైలోనే 28 బిలియన్ డాలర్లు సుంకాలరూపంలో వసూలు అయ్యాయి.ఏప్రిల్‌నుంచి ప్రారంభించిన భారీ సుంకాలతో అమెరికా ఖజానా కళకళలాడింది. అన్ని దిగుమతులపైనా కనీసం పదిశాతం సుంకం విదించారు. అదనపుసుంకాలపేరిట అమెరికా అధ్యక్షుడు 100శాతం సుంకాలు విదించిన దేశాలు కూడా ఉన్నాయి. దీనితో అమెరికా వాణిజ్యలోటు గణనీయంగా తగ్గిందని అంచనా. మొదటి నాలుగునెలల్లో సుమారు 100 బిలియన్ డాలర్లు సమకూరాయి. గత ఏడాది ఇదేకాలంలో సమకూరిన మొత్తం కంటే మూడురెట్లు అధికంగా ట్యారిఫ్‌లరూపంలో వసూళ్లు ఉన్నట్లు తేలింది. ఈ ట్యారిఫ్‌లతో అమెరికా ఖజానాకు సాలీనా 300 బిలియన్ డాలర్లవరకూ సమకూరుతాయని వాణిజ్య మంత్రి హోవార్డ్ లుత్నిక్ ప్రకటించారు. నెలవారీగా కూడా సగటున 50 బిలియన్ డాలర్లు వస్తాయని ఆయన చెప్పారు. దిగుమతులపరంగా ఇరుగుపొరుగు దేశాలనుంచి వస్తుంటే విదేశీ ఉత్పత్తులపై యుఎస్ కస్టమ్స్ బోర్డర్ ప్రొటెక్షన్ వ్యవస్థ ఓడరేవుల్లోనే వసూలుచేసి ట్రెజరీ విభాగం సాధారణ ఫండ్‌కు పంపిస్తుంది. ఇక కాంగ్రెస్ ప్రతినిధుల సభ ఈ మొత్తం ఎలా వ్యయంచేయాలన్నది నిర్ణయిస్తుంది. అయితే ఈ ట్యారిఫ్‌ల కారణంగా అమెరికాలోధరలు భారీగా పెరుగుతున్నాయి. ట్రంప్ పెంచిన సుంకాల భారాన్ని దిగుమతి దారులు, అమెరికా కంపెనీలు చివరకు వినియోగదారులపైనే వేస్తుండటంతో కొనుగోళ్ల భారం అయ్యాయి.

ట్యారిఫ్ రాబడుల వల్ల ఫెడరల్‌ప్రభుత్వ ఆర్థికలోటు 1.3 లక్షలకోట్ల డాలర్లను గణనీయంగా తగ్గించుకోవచ్చని అంచనా. ఈ ట్యారిఫ్‌లలోఅమెరికన్లకు రిబేట్ ఉంది. అయితే వీటిని ప్రతినిదులసభ ఆమోదించాలి. ట్రంప్ అమలుకనఉ తెచ్చిన వన్‌బిగ్ బ్యూటిఫుల్ బిల్‌ద్వారా వచ్చే దశాబ్దాకాలంలో 3.4లక్షలకోట్లు రుణఖాతాకు తోడవుతాయని నిపుణుల అంచనా. అయితే ట్యారిఫ్‌లవల్ల ఎగుమతిదేశాలు కూడా సుంకాలు విధిస్తాయని గతంలోచైనా ఉత్పత్తులపై 370 బిలియన్ డాలర్లమేర సుంకాలువేస్తే అమెరికా వ్యవసాయ ఎగుమతులపై 27 బిలియన్ డాలర్లమేర చైనా సుంకాలువేసింది. ట్రంప్ విధించిన ట్యారిఫ్ రాబడులు అమెరికా రుణభారాన్ని పూర్తిగా భర్తీచేయలేవు. మొత్తం దేశ రుణభారం 36 లక్షలకోట్ల డాలర్లుగా ఉంది. ఆర్థికవేత్తలు ఇప్పటికే హెచ్చరికలుచేస్తున్నారు.

## గూగుల్‌క్రోమ్ కొనుగోలుకు పర్‌ప్లెక్సిటీ స్టార్టప్ రెడీ!
### 34.5 బిలియన్ డాలర్లకు ఆఫర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** కృత్రిమ మేథ స్టార్టప్ కంపెనీ పర్‌ప్లెక్సిటీ ప్రపంచంలోనే ప్రజాదరణ కలిగిన ఓపెన్‌సోర్స్ వెబ్‌బ్రౌజర్ గూగుల్‌క్రోమ్‌ను కొనేందుకు ఆసక్తిచూపింది. అరవింద్ శ్రీనివాస్ నేతృత్వంలోని ఈ కంపెనీ గూగుల్‌కి మొత్తం 34.5 బిలియన్ డాలర్లు ఆఫర్‌చేసింది. ఈమొత్తం ఆ కంపెనీ విలువ లకంటే ఎక్కువగా ఉంది. బ్రౌజర్ పరంగా గూగుల్ క్రోమ్ గుత్తాధిపత్యంలో ఉంది. దాన్ని అమ్మేయాలని అమెరికా ప్రభుత్వంనుంచి ఒత్తిడికూడా పెరుగుతోంది. ఈక్రమంలోనే పర్‌ప్లెక్సిటీ భారీ ఆఫర్ ప్రకటించింది. డీల్‌కోసం సంస్థ బయటి ఇన్వెస్టర్ల సాయం తీసుకుంటున్నది. బహుళ పెట్టుబడిదారులు పూర్తిగా ఫైనాన్స్ చేయడానికి అంగీకరించినట్లు కంపెనీసిబిఒ దిమిత్రి షెవెలెంకో చెప్పారు. కంపెనీ జూలైలోనే 100 మిలియన్ డాలర్లు సేకరించింది. ఆ ఫండింగ్‌రౌండ్‌లో కంపెనీ మొత్తం విలువ సుమారు రూ.1.57 లక్షలకోట్లుగా లెక్కించారు. ఆలెక్కనచూస్తే కంపెనీ విలువ కంటేగూగుల్‌క్రోమ్‌కు ఆఫర్‌చేసిన మొత్తం రెట్టింపు అని భావించాలి. క్రోమ్‌కోర్ ఇంజిన్ అయిన క్రోమియంనును ఓపెన్‌సోర్స్‌గా కొనసాగిస్తాయని, ఏటా సుమారు 3 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడతాయని హామీ ఇచ్చింది. ఈ డీల్ విజయవంతమైతే పర్‌ప్లక్సిటీని వినియోగదారుల డిఫాల్ట్ సెర్చ్ ఇంజిన్‌గా మార్చబోమనిగూగుల్‌క్రోమ్‌నే ఉంచుతామని వెల్లడించింది. అయితే క్రోమ్ విక్రయాలపై క్లారిటీలేదు. క్రోమ్‌బ్రౌజర్‌పరంగా గూగుల్ గుత్తాధిపత్యం కోసంయత్నించిందన్న ఆరోపణలునిజమేనని కొలంబియా జిల్లాకోర్టు తేల్చింది. శాంసంగ్, యాపిల్‌సహా బడా కంపెనీలతోగూగుల్ ఒప్పందాలుచేసుకుందని తర్వాత గూగుల్ సెర్చ్ డిఫాల్ట్‌గా ఉండేటట్లు వారికి చెల్లింపులుచేసిందని ఆరోపిస్తు యుఎస్.జస్టిస్ డిపార్టుమెంట్‌తోపాటు కొన్ని రాష్ట్రాలు కోర్టుకెక్కాయి. కాగా పర్‌ప్లెక్సిటీ కృత్రిమ మేథ ఆధారంగాపనిచేసే సర్చింజన్, చాట్‌జిపిటి తరహా యాప్ ఇది కామెట్‌పేరుతోబ్రౌజర్ సేవలు కూడా అందిస్తోంది. 2026 నాటికి ఈ బ్రౌజర్‌పదికోట్ల నుంచి వందలకోట్ల యూజర్లను చేరుకోవాలని కంపెనీ టార్గెట్ పెట్టుకుంది. ఇందుకోసం స్మార్ట్‌ఫోన్ తయారీదారులతో చర్చలుజరుపుతోంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14